


అనుదినం జనపక్షం
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక

1 హన్మకొండ,వరంగల్, జయశంకర్, ములుగు, జనగామ, మహబూబాబాద్

బుధవారం 26 ఏప్రిల్ 2023



టాస్క్‌ఫోర్స్ ఇన్స్‌పెక్టర్‌గా జనార్ధన్‌రెడ్డి



నవతెలంగాణ-వరంగల్ ప్రాంతీయ ప్రతినిధి

వరంగల్ పోలిసు కమిషనరేట్ టాస్క్‌ఫోర్స్ ఇన్స్‌పెక్టర్‌గా జనార్ధన్‌రెడ్డి నియమితులయ్యారు. మంగళవారం ఉత్తర్వులు అందుకున్న ఇన్స్‌పెక్టర్ జనార్ధన్‌రెడ్డి వరంగల్ సీపీ ఎవి రంగనాథ్‌ను మర్యాదపూర్వకంగా కలిసి మొక్కను అందించారు.

ఇన్స్‌పెక్టర్ నరేందర్ బదిలీ



నవతెలంగాణ-వరంగల్ ప్రాంతీయ ప్రతినిధి

హసన్‌పర్తి ఇన్స్‌పెక్టర్ నరేందర్ భూ వివాదం కేసులో ఒక వ్యక్తిని బెదిరించిన కేసులో విచారణ చేసి నిర్ధారణ కావడంతో నరేందర్‌ను వెకెన్సీ రిజర్వ్‌కు అటాచ్ చేస్తూ మంగళవారం వరంగల్ పోలీసు కమిషనర్ ఎవి. రంగనాథ్ ఉత్తర్వులు జారీ చేశారు.



ఎన్సీఎల్టీ తీర్పును నిరసస్తూ నిరాహార దీక్ష

నవతెలంగాణ-మంగపేట

ఎన్సీఎల్టీ కోర్టు తీర్పులో రిసొల్యూషన్ ప్రొఫెషన్ కు 69 కోట్లు కార్మికులకు 6 కోట్లు ఇ వ్వాలంటూ ఇచ్చిన తీర్పును నిర సిస్తూ ఏపీఆర్ ఆదర్శ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో బిల్ట్ కార్మికులు మంగళవారం కంపెనీ ప్రధాన గేటు ముందు ఒక రోజు నిరాహార దీక్ష చేశారు. ఈ సందర్భంగా కార్మిక నాయకులు, కార్మికులు మాట్లాడుతూ కంపె నీలోని కార్మికులు తమ సమస్యలు పరిష్కరించాలని రావల్సిసిన బకాయిలు చెల్లిం చాలంటూ ఎన్సీఎల్టీ కోర్టుకు వెళ్లినట్లు తెలిపారు. ఇటీవల వెలువడిని ఎన్సీఎల్టీ తీర్పులో రీసొల్యూషన్ ప్రొఫెషన్ కు 69 కోట్లు, కార్మికులకు కేవలం 6 కోట్లు చెల్లించాలని ఇచ్చిన తీర్పును పునః సమీక్షించాలని డిమాండ్ చేశారు. బిల్ట్ కార్మి కులకు పెండింగ్ 46 నెలల పీఎఫ్ బకాయిలు, 52 నెలల వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేశారు. బిల్ట్ కాలనీలోని కార్మికుల నివాసాలకు విద్యుత్ సరఫరా పురు ద్ధరించాలని డిమాండ్ చేశారు. పిఎఫ్ కార్మికులకు ఫుల్ సెటిల్మెంట్ చేసి, రాష్ట్ర ప్రభుత్వం ఇస్తానన్న 327 కోట్లు కార్మికులకిచ్చి ఆదుకోవాలన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఇప్పటికైనా బిల్ట్ కార్మికులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. రాజకీయ పార్టీల నాయకులు కూడా బిల్ట్ కార్మికులను కార్మిక కుటుంబాలను ఓటు బ్యాంకుగా చూడకుండా సమస్య పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఎస్కే కుర్బాన్ అలీ, మునిగాల వెంకటేశ్వర్లు, రామిడి సురేష్, బొనగాని యాదగిరి, గులగట్టు విజయరావు, కె.వెంకటాచారి, లింగంపల్లి శ్రీనివాసరావు, టీవీ.చౌదరి, బొక్క బాబారీరావు, కాసుల అశోక్, రాగం రవికుమార్, కుమార్ పాల్గొన్నారు.



మలేరియా పట్ల అవగాహన కలిగి ఉండాలి

- జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి శ్రీరామ్

నవతెలంగాణ-భూపాలపల్లి

మలేరియా పట్ల ప్రజలు అవగాహన కలిగి ఉండాలని వైద్యుల సలహాలు సూచనలు పాటించాలని జిల్లా వైద్య ఆరో గ్యశాఖ అధికారి శ్రీరామ్ అన్నా రు. మంగళవారం ప్రపంచ మలేరియా దినోత్సవం పురస్కరించుకొని జిల్లా కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఏర్పాటుచేసిన అవగాహన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. మలేరియా ఆడ అనాఫిలిస్ దోమ కాటు వలన వస్తుందని అన్నారు. చలితో కూడిన జ్వరం, కీళ్ల నొప్పులు, తలనొప్పి వాంతులు, నీరసం రక్తహీనత, తదితరవి మలేరియా లక్షణాలు అన్నారు. దోమలు కుట్టకుండా ప్రజలందరూ జాగ్రత్తగా ఉండాలని సూచించారు. పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని, నీరు నిల్వయున్నచోట కిరోసిన్ చల్లాలని, ఇంటిలో దోమతెరలు వాడాలని అన్నారు. ఇంట్లో గోళాలు, డ్రమ్ములు మూతలు ఉండేలా చూసుకోవాలని అన్నారు. మలేరియా వచ్చిన వ్యక్తి రక్త పరీక్షలు చేయించుకొని డాక్టర్ సలహా మేరకు తగు మందులు వాడాలని సూచించారు. ఆశాలు ప్రతి శుక్రవారం డ్రైడే నిర్వహి స్తున్నారని వారికి సహకరించాలన్నారు. అనంతరం ఆరోగ్య మహిళా కార్యక్రమం పరిశీలించారు. డిప్యూటీ డిఎంహెచ్ఓ కుమురయ్య, ఎంసిహెచ్ పిఓ శ్రీదేవి, ప్రోగ్రామ్ ఆఫీసర్ ఉమాదేవి, వైద్యాధికారులు రోహిణి, శ్రీదేవి, సిహెచ్ఓలు విద్యాసాగర్, రాజయ్య, ఏఎన్ఎంలు, ఆశా వర్కర్లు వైద్య సిబ్బంది పాల్గొన్నారు.



పల్లె ప్రకృతవనంను రఘువరన్ సందర్శన

నవతెలంగాణ-మహదేవపూర్

మహాదేవపూర్ మండలం పల్గుల గ్రామంలోని నర్సరిని,పల్లె పకృతి వనాన్ని, అంగన్వాడీలను మంగళవారం డిప్యూటీ జెడ్పీసిఓ రఘువరన్, ఎంపీడీఓ రవీంద్రనాథ్ సందర్శించారు. డిప్యూటీ జెడ్పీ సీఈఓ మాట్లాడుతు ఉపాధి హామీ కింద ఏర్పాటు చేసిన నర్సరీ, పల్లె పకృతి వనం బాగుందని పంచాయతీ కార్యదర్శి సమ్మయ్యను అభినందంచారు. సర్పంచ్ మానేం లస్మయ్య వార్డు సభ్యులు, అంగన్వాడీ టీచర్లు, గ్రామ పంచాయతీ సిబ్బంది ఉన్నారు.



జయశంకర్ ఫౌండేషన్ ఆర్థిక సాయం

నవతెలంగాణ-మహదేవపూర్

మహాదేవపూర్ మండల పరిధి దుబ్బగూడెంలోని నిరుపేద కుటుంబానికి చెందిన విరవేని సరిత ఇటీవల అనారోగ్యంతో మృతిచెందింది. మంగళవారం బాధిత కుటుంబానికి జయశంకర్ ఫౌండేషన్ చైర్మెన్ అయిలి మారుతి, జిల్లా ఇంచార్జ్ సంబరాతి పోచన్న కలిసి రూ.5వేలు, 25 కేజీల బియ్యం బస్తా, నిత్యావసర సరుకులు అందజేశారు.బాధిత కుటుంబం, వారి పిల్లల చదువు బాధ్యతలు తామే తీసుకుంటామని హామీ ఇచ్చారు. మహదేవపూర్ టౌన్ ఇన్‌చార్జి అన్కారి అశోక్, కృష్ణస్వామి, సంపత్, రాకేష్, తదితర సభ్యులు పాల్గొన్నారు.

ప్రజా సంక్షేమమే సీఎం కేసీఆర్ సంకల్పం

- గిరిజన, స్త్రీ-శిశు సంక్షేమశాఖ మంత్రి సత్యవతి రాథోడ్



నవతెలంగాణ- ములుగు

ప్రజా సంక్షేమ ముఖ్యమంత్రి కేసీఆర్ సంకల్ప మని గిరిజన, స్త్రీ-శిశు సంక్షేమశాఖ మంత్రి సత్యవతి రాథోడ్ తెలిపారు. ములుగు జిల్లాలోని లీలా గార్డెన్ లో మంగళవారం నిర్వహించిన బీఆర్ఎస్ నియోజక వర్గస్థాయి ప్లీనరీ కార్యక్రమంలో మంత్రి పాల్గొని పార్టీ జెండా ఆవిష్కరించారు. అనంతరం తెలంగాణ తల్లికి, అమరవీరుల స్థూపానికి పులా మలవేసి నివా ళులర్పించి ప్లీనరీ సమావేశాలను ప్రారంభించారు. సమావేశంలో వివిధ అభివృద్ధి అంశాలు కేంద్ర వివక్షపై 12 తీర్మానాలు ప్రవేశపెట్టి ఏకగ్రీవంగా ఆమోదించారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్ పాలనలో దళిత గిరిజనులకు ఒక స్వర్ణ యుగమని అన్నారు. ఇక్కడ గెలుపొందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు, ఈ ప్రాంత అభివృద్ధికి తట్టెడు మట్టైనా పోయించారా అని అన్నారు. విమ ర్శించాలనే పనిగట్టుకుని మాట్లాడే వాళ్లకు ఛత్తీస్‌ఘడ్‌లో అధికారంలో ఉన్న కాంగ్రెస్ అభివృద్ధి ఏంటో చూపించాలన్నారు. కేసీఆర్‌ని విమర్శించే స న్నాసులు రాష్ట్రంలోని అమలవుతున్న సంక్షేమ పథకాలు బీజేపీ, కాంగ్రెస్ పాలిత ప్రాంతాల్లో అమల వుతున్నాయా అని ప్రశ్నించారు. త్వరలో ములుగు జిల్లాలో 3వేలమందికి ఒక్కొక్కరిక గృహలక్ష్మీ పథకం కింద రూ.3లక్షలు అందిస్తామని, త్వరలో ములుగు జిల్లాలో 1100 మందికి దళిత బంధు అందజేస్తా మని అన్నారు. దేశంలో ఎక్కడికి వెళ్లిన అబ్ కి బార్ కిసాన్ సర్కార్ అని కెసిఆర్‌కు జేజేలు పలుకుతున్నా రన్నారు. కాంగ్రెస్, బిజెపిలు ఎన్ని కుట్రలు చేసినా రాష్ట్రంలో బీఆర్ఎస్ హ్యాట్రిక్ సాధించడం ఖాయమ న్నారు. రాష్ట్రంలో అన్ని వర్గాల వారికి,కుల వృత్తులకు అనేక వినూత్న పథకాలు అమలు చేస్తున్నారన్నారు. 2,471 గిరిజన తండాలను, ఆదివాసీ తండాలను గ్రామ పంచాయతీలుగా మార్చి గిరిజన ఆదివాసి బిడ్డల కల సాకారం చేశారన్నారు. గిరిజన గ్రామ పంచాయతీల ఒక్కో భవనానికి రూ.20 లక్షల చొప్పున రూ.600 కోట్లు మంజూరుచేశారన్నారు. గిరిజన అవాసాలకు బీటి రోడ్లను మంజూరు చేశారనీ,ములుగు జిల్లాలో గిరిజన యూనివర్సిటీ తో పాటు ప్రపంచంలోని అతిపెద్ద గిరిజన పండుగ సమ్మక్క సారలమ్మ జాతరకు జాతీయస్థాయి గుర్తింపు ఇవ్వాలని కోరుతూ కేంద్రానికి తీర్మానం పంపుతు న్నామన్నారు. కెసిఆర్ అభివృద్ధి సంక్షేమ పథకాలు ప్రజల్లోకి తీసుకువెళ్లాలని, రాబోయే ఎన్నికల్లో ఈ ప్రాంతంలో గులాబీ జెండా ఎగరవేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పీ చైర్మెన్ కుసుమ జగదీష్, ఆత్మీయ సమ్మేళన పరిశీలకులు అరికెల నర్సారెడ్డి, గ్రథాలయ సంస్థ చైర్మన్ పోరిక గోవిందునాయక్, జెడ్పీ వైస్ చైర్‌పర్సన్ బడేనాగ జ్యోతి, మాజీ ఎంపీ సీతారాంనాయక్, అన్ని మండలాల అధ్యక్షులు బాదం ప్రవీణ్, రమణారెడ్డి, సాయికుమార్, మల్లయ్య, సునీల్ కుమార్, సుబ్బుల సమ్మయ్య, కుడుముల లక్ష్మీనారాయణ, వేణు యాదవ్, యర్ర సూరయ్య సీనియర్ నాయకులు మల్క రమేష్, మల్లారెడ్డి, మధుసూధన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

రైతు రాజ్య స్థాపనే బీఆర్ఎస్ లక్ష్యం

- భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి



నవతెలంగాణ-భూపాలపల్లి

రైతు రాజ్య స్థాపనే బీఆర్ఎస్ లక్ష్యమని కార్య కర్తలే పార్టీకి బలం, బలగం అని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణరెడ్డి అన్నారు. మంగళవారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలో మంజూరునగర్ ఏఎస్ఆర్ గార్డెన్ ఫంక్షన్ హాల్‌లో బీఆర్ఎస్ ప్రతినిధుల సమావేశానికి జిల్లా అధ్యక్షురాలు గండ్ర జ్యోతి అధ్యక్షత వహించగా జిల్లా ఇన్‌చార్జి మాజీ ఎమ్మెల్సీ నర్సిరెడ్డి, వికలాంగుల సంస్థ చైర్మన్ వాసుదేవ రెడ్డి, ఎంపీ పసునూరి దయాకర్ తో కలిసి ఎమ్మెల్యే హాజరై మాట్లాడారు. ఈడీ,సీబీఐ లకు బీఆర్ఎస్ ప్రజా ప్రతినిధులు తప్ప, బిజెపి బడా వ్యాపారాలు, ప్రజాప్రతినిధులు దర్యాప్తు సంస్థలకు కనబడడం లేదా అని మండిపడ్డారు. మోడీ తెలం గాణ ప్రజా ప్రతినిధులను భయాందోళనకు గురి చేస్తూ పార్టీ మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలపై ఈడి దాడులు చేసి ఇబ్బందులకు గురి చేస్తున్నాడని మండిపడ్డారు. సంక్షేమం అభివృద్ధిలో రాష్ట్రం దేశా నికి ఆదర్శంగా నిలుస్తుందని అన్నారు. దేశంలో బీజేపీ రెండు దఫాలు గెలిచి రాష్ట్రానికి చేసింది ఏమీ లేదన్నారు. విభజన హామీలైన బయ్యారం ఉక్కు ఫ్యాక్టరీ, కాజీపేట రైల్వే కోచ్ ఫ్యాక్టరీ గిరిజన యూని వర్సిటీ లాంటివి విస్మరించాడని మండిపడ్డారు. ప్రభుత్వ రంగ సంస్థలను కార్పోరేట్ సంస్థలకు కట్టబె డుతున్నారని అన్నారు. రైతు వ్యతిరేక చట్టాలను తెచ్చి ఎంతోమంది రైతుల చావుకు కారణం మోడీ అ య్యాడని అన్నారు. తెలంగాణలో పండించిన ధాన్యా న్ని కొనలేని కక్షపూరిత ధోరణి కేంద్రం అవలం భిస్తుందని మండిపడ్డారు. మోడీ ప్రజా వ్యతిరేక విధానాలను ప్రశ్నించాలనే ఉద్దేశంతో టీఆర్ఎస్ ను బీఆర్ఎస్‌గా మార్చారన్నారు. దేశంలో ఎక్కడ లేని విధంగా రైతుల పక్షపాతిగా కేసీఆర్ నిలిచాడని అన్నారు. దేశంలో బీఆర్ఎస్ కు వస్తున్న ఆదరణను చూసి మోడీ ఓర్వలేకనే బిజెపి నాయకులు అవాకులు చవాకులు పేలుస్తున్నారని మండిపడ్డారు. దేశ రాజకీయాల్లో బీఆర్ఎస్, కేసీఆర్ కీలకం కానున్నారని అన్నారు. బీఆర్ఎస తెలంగాణలో హ్యాట్రిక్ సాధించే విధంగా కార్యకర్తలు కంకణ బద్ధులై పని చేయాలని అన్నారు. రాష్ట్రంలో చేపడుతున్న అనేక సంక్షేమ ప థకాలు అభివృద్ధి తదితరవాటిపై ప్రతినిధుల సభలో తీర్మానాలు చేపట్టి ఆమోదించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు సాంబారి సాంబారావు , జెడ్పీ వైస్ చైర్‌పర్సన్ కళ్లెపు శోభ రఘుపతిరావు, మున్సిపల్ చైర్ పర్సన్ ఎస్ వెంకటరాణి సిద్ధు, వైస్ చైర్మన్ కొత్త హరిబాబు, గ్రంథాలయ సంస్థ చైర్మన్ బుర్ర రమేష్ గౌడ్, పార్టీ పట్టణ రూరల్ అధ్యక్షులు కటకం జనార్ధన్, పిన్ రెడ్డి రాజిరెడ్డి, రైతు సమన్వయ సమితి నాయకులు ఇంగే మహేందర్, జెడ్పిటిసిలు గొర్రె సాగర్, జోరుకసదయ్య, సాయిని విజయ ముత్యం, పులి తిరుపతిరెడ్డి, స్థానిక కౌన్సిలర్లు, అన్ని మండలాల ఎంపీపీలు, ఎంపీటీసీలు, సర్పంచులు, మండల, గ్రామ కమిటీ అధ్యక్షులు పాల్గొన్నారు.

ఘనంగా బీఆర్ఎస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

నవతెలంగాణ-గణపురం

గణపురం మండలంలో బీఆర్ఎస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను మంగళవారం ఘనంగా జరుపుకున్నారు. వరంగల్ జడ్పీ చైర్‌పర్సన్, పార్టీ జిల్లా అధ్యక్షురాలు గండ్ర జ్యోతి హాజరై జెండా ఆవి ష్కరించారు. అనంతరం ర్యాలీగా వెళ్లి తెలంగాణ తల్లి విగ్రహానికి పూలమాలలు వేసి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ముఖ్య మంత్రి కేసీఆర్ టీఆర్ఎస్ స్థాపించి రెండు పర్యా యాలు ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టి టీఆర్ఎస్ ను బీఆర్ఎస్‌గా నామకరణం చేశాడన్నారు. ప్రస్తు తం దేశాన్ని అభివృద్ధిపథంలో నడిపించేందుకు ముం దడుగు వేశారన్నారు. ఆయా గ్రామాల్లో సర్పంచ్‌లు జెండావిష్కరించారు. సర్పం చుల ఫోరం మండల అధ్యక్షుడు పొట్ల నగేష్, సర్పంచులు నారగాని దేవేందర్‌గౌడ్, నడిపెల్లి మధు సూదన్‌రావు. పార్టీ మండలశాఖ అధ్యక్షుడు పోలు సాని లక్ష్మీనరసింహా రావు, సొసైటీ చైర్మన్ పోరెడ్డి పూర్ణచంద్రారెడ్డి, ఎంపీటీసీ శివశంకర్‌గౌడ్, రమాదేవి మధుకర్, మంద అశోక్ రెడ్డి, ఉపసర్పంచ్ పోతర్ల అశోక్, గ్రామ కమిటీ అధ్యక్షులు గుర్రం తిరుపతిగౌడ్ పాల్గొన్నారు

మల్హర్‌రావు : బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆదేశాల మేరకు బారత రాష్ట్ర సమితి జెండా ఆవిష్కరణ కార్యక్రమాన్ని మంగళవారం మండలం లోని మల్లారం,తాడిచెర్ల, కొయ్యూర్ గ్రామలతోపాటు అన్ని గ్రామాల్లో బీఆర్ఎస్ నాయకులు ఘనంగా ఆవిష్కరించారు. అనంతరం మంథనిలో నిర్వహిం చిన ప్రజాప్రతినిధుల సభకు తరలివెళ్లారు. రైతు బంధు సమితి అధ్యక్షుడు గొనె శ్రీనివాసరావు, కాళేశ్వరం డైరెక్టర్ బండి రాజయ్య,ఎంపిటిసి రావుల కల్పన మొగిలి, యూత్ అధ్యక్షుడు జాగరి హరీష్, లింగన్నపేట శ్రీనాథ్, రాజు పాల్గొన్నారు.

కాటారం : కాటారం మండల కేంద్రంలో అంబేద్కర్ కూడలి వద్ద బీఆర్ఎస్ మండల అధ్య క్షులు తోట జనార్దన్ ఆధ్వర్యంలో మంగళవారం బీఆర్ఎస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించి పార్టీ జెండాను ఆవిష్కరించారు. పార్టీ రాష్ట్ర నాయకులు కాటారం పిఎసిఎస్ చైర్మన్ చల్ల నారాయణరెడ్డి, మండల అధ్యక్షుడు తోట జనార్ధన్, జక్కు రాకేష్, సర్పంచులు తోట రాధమ్మ, మండల అధ్యక్షురాలు ఏనుబాక సుజాత, రాజమౌళి, ఆర్జయ్య, వెంకటస్వామి, శ్రీలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

మహదేవపూర్ : మహాదేవపూర్ మండల కేంద్రంలోని బస్టాండ్ ఆవరణలో మంగళవారం బీఆర్ఎస్ మండల అధ్యక్షులు లింగంపల్లి శ్రీనివాస్ రావు సమక్షంలో పార్టీ మహాదేవపూర్ పట్టణ అధ్య క్షులు కూరతోట రాకేష్ గులాబీ జెండా ఎగురవే శారు. పార్టీ ప్రజా ప్రతినిదులు, మండల నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

కోల్‌బెల్ట్ : భూపాలపల్లి మున్సిపాలిటీ పరిది పదో వార్డులో వార్డు కౌన్సిలర్ బద్ది సమ్మయ్య ఆధ్వర్యంలో బీఆర్ఎస్ 23వ ప్లీనరీ సందర్భంగా మంగళవారం వార్డు అధ్యక్షులు తరిగొప్పుల రామారావు జెండావిష్కరించారు. అనంతరం సమ్మయ్య మాట్లాడుతూ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణారెడ్డి సహకారాలతో వార్డును అన్ని విధాల అభివృద్ధి చేశామన్నారు. రాబోయే ఎన్నికలలో రమణారెడ్డిని అధిక మెజారిటీతో గెలిపిస్తామని తెలి పారు. నాయకులు అయిత తిరుపతి, పీఏసీఎస్ డైరెక్టర్ బానోత్ సమ్మయ్యనాయక్, యూత్ అధ్యక్షులు ఎస్ విష్ణురావు, ఎస్ వెంకట్రావు, వార్డు నాయకులు మలహల్‌రావు, సంపత్‌రావు, పురుషోత్తంరావు, నారాయణరావు, రవిందర్‌రావు, మొగిలి, మల్లయ్య, రఘు, యూత్ నాయకులు పాల్గొన్నారు.



గోవిందరావుపేట : మండల వ్యాప్తంగా బీఆర్ఎస్ మండల అధ్యక్షులు సురపనేని సాయి కుమార్ ఆధ్వర్యంలో చల్వాయి గ్రామంలో సర్పంచ్ పీసం సమ్మయ్యతో గ్రామ కమిటీ అధ్యక్షుడు నాం పూర్ణచందర్, లక్ష్మీపూర్ గ్రామంలో చుక్క గట్టయ్య తో కలిసి గ్రామ కమిటీ అధ్యక్షుడు జల్లెల్ల కొమురయ్య మండల కేంద్రంలో గ్రామ కమిటీ అధ్యక్షుడు ఆకినపల్లి రమేష్, దుంపల్లిగూడెంలో బండి రాజశేఖర్, పస్రాలో తాటికొండ శ్రీను బీఆర్ఎస్ జెం డాలను ఆవిష్కరించారు. అనంతరం ములుగు లో జరిగే సమావేశానికి భారీగా తరలి వెళ్లారు.

తాడ్వాయి: తాడ్వాయి మండల కేంద్రంలో గులాబీ జెండాను పార్టీ అధ్యక్షులు దండుల మల్లయ్య ఎగురవేశారు. గ్రామ గ్రామాన వాడవాడల పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షుల ఆధ్వర్యంలో, ఇన్చార్జిల పర్యవేక్షణలో పార్టీ జెండాను ఆవిష్కరించి స్వీట్లు పంపిణీ చేసుకున్నారు. ములుగు జడ్పీ వైస్ చైర్మన్ నాగజ్యోతి, ఎంపీపీ గొంది వాణిశ్రీ, మండల అధ్య క్షులు దండుగుల మల్లయ్య, మాజీ మండల అధ్య క్షులు దిడ్డి మోహన్‌రావు, బండారి చంద్రయ్య, ముం డ్రాతి రాజశ్రీ, జీసీసీ డైరెక్టర్ పులుసం పురుషోత్తం, నాయకులు చల్ల రజనీకర్‌రెడ్డి, వహీద్, కాక లింగయ్య, ప్రజా ప్రతినిధులు, మండల శ్రేణులు, ఇన్చార్జిలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

మంగపేట : బీఆర్ఎస్ పార్టీ జండా పండుగను మండలంలోని 25 గ్రామపంచాయతీలలో నాయకులు పండుగ వాతావరణంలో జరుపు కున్నారు. ఆయా గ్రామాల్లో ఇన్‌చార్జి నాయకులు బీఆర్ఎస్ జెండాలను ఆవిష్కరించారు. మండల అధ్యక్షుడు కుడుముల లక్ష్మీనారాయణ, సీనీయర్ నాయకులు వత్సవాయి శ్రీధర్ వర్మ తోట రమేష్, పోలిన హరిబాబు, బాడిశ నాగ రమేష్, గుండేటి రాజుయాదవ్, కాడబోయిన నరేందర్, నర్రా శ్రీధర్, సిద్ధంశెట్టి వైకుంఠం, శానం నరేందర్, అనురాధ, అఫ్జల్, కొమరగిరి కోదండం, చిట్టిమల్ల సమ్మయ్య లోడంగి లింగయ్య, హనుమంతరావు, పగిడిపల్లి వెంకటేశ్వర్లు, బుట్టో, అయూబ్, సోషల్ మీడియా ఇంచార్జ్ గుడివాడ శ్రీహరి పాల్గొన్నారు.

రేగొండ : బీఆర్ఎస్ ఆవిర్భావం సందర్భంగా మంగళవారం రేగొండ మండల కేంద్రంలో గులాబీ జెండాను ఆ పార్టీ అధ్యక్షులు అంకం రాజేందర్ ఎగరవేశారు. వరంగల్ జడ్పీ చైర్‌పర్సన్, పార్టీ జిల్లా అధ్యక్షురాలు గండ్ర జ్యోతి హాజరై మాట్లాడారు. జగ్గయ్యపేటలో అమ్ముల రాజయ్య, గోరుకొత్తపల్లిలో రఘు సాల తిరుపతిరావు పార్టీ జెండా ఎగరవేశారు. ఎంపీపీ పున్నం లక్ష్మీ రవి, జడ్పిటిసి సాయిని విజయ, పిఏసిఎస్ చైర్మన్ నడిపెల్లి విజ్జన్ రావు, వైస్ ఎంపీపీ కుందూరు ఉమారాణి విద్యాసాగర్ రెడ్డి, ఎంపీటీసీల ఫోరం జిల్లా అధ్యక్షులు ఎర్రబెల్లి రవీందర్‌రావు, జిల్లా నాయకులు మోడెమ్ ఉమేష్‌గౌడ్, సంతోష్, సంతోష్, పాపిరెడ్డి, బిక్షపతి, సర్పంచులు ఎంపీటీసీ లు, నాయకులు రాజు, సదానందం, విష్ణుయాదవ్, అశోక్‌రెడ్డి, నరేష్, తదితరులు పాల్గొన్నారు.



ఒకే కాన్పులో ముగ్గురు జననం..

- సాధారణ కాన్పు ద్వారా జననం
- అభినందించిన జిల్లా వైద్యాధికారి అప్పయ్య

నవతెలంగాణ -తాడ్వాయి

ఓ మాతృమూర్తి ఒకే కాన్పులో, సాధారణ కాన్పులో (నార్మల్ డెలివరీ) ముగ్గురు ఆడపిల్లలకు జన్మనిచ్చింది. ఈ అరుదైన సంఘటన ములుగు జిల్లా తాడ్వాయి మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మంగళవారం చోటుచేసుకుంది. మండలంలోని గంగారం గ్రామపంచాయతీ పరిధి గొత్తి కోయ గుడానికి చెందిన మడకం గంగమ్మకు పురిటి నొప్పులు రావడంతో తాడ్వాయి పీహెచ్‌సీకి డెలివరీ కోసం తీసుకొచ్చారు. వైద్యాధికారి చిరంజీవి, స్టాఫ్ నర్స్ ప్రశాంతి చాకచక్యంగా వైద్యం అందించడంతో నార్మల్ డెలివరీ ద్వారా ముగ్గురు ఆడపిల్లలు పుట్టారు. ఒక పాప 800గ్రాములు, రెండవ పాప ఒక కేజీ 200 గ్రాములు, మూడో పాప 1.5కేజీ(కేజీన్నర) బరువు ఉన్నారు. మొదటి పాప చాలా బరువు తక్కువ ఉండడంతో మృతి చెందింది. మిగతా ఇద్దరు ఆడపిల్లలను, తల్లి ని మెరుగైన వైద్యం కోసం ఎంజీఎంకు తరలించారు. తల్లి గంగమ్మ ఇద్దరు పిల్లలు ఆరోగ్యంగా ఉన్నట్లు వైద్యాధికారి చిరంజీవి తెలిపారు. ప్రభుత్వ ఆసుపత్రిలో నార్మల్ డెలివరీ ముగ్గురు కవలలు జన్మిం చడం అరుదైనదిగా వైద్యులు అభిప్రాయపడ్డారు. కాగా పీహెచ్‌సీ వైద్యులను, సిబ్బందిని ములుగు జిల్లా వైద్యాధికారి అల్లెం అప్పయ్య అభినందించారు.



ఉపాధి అవకాశాలపై పరిశోధన చేయాలి

- ములుగు జిల్లా కలెక్టర్ కృష్ణ ఆదిత్య

నవతెలంగాణ - ములుగు

రామప్ప యునెస్కో గుర్తింపు పొందిన తర్వాత ఉపాధి అవకాశాలపై పరిశోధన చేయాలని జిల్లా కలెక్టర్ కృష్ణ ఆదిత్య తెలిపారు. మంగళవారం జిల్లా కలెక్టర్ ఛాంబర్‌లో హైదరాబాద్ లోని ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ డిపార్ట్మెంట్ ఆఫ్ హెరిటేజ్ సైన్స్ అండ్ టెక్నాలజీకి సంబంధించిన అసోసియేట్ ప్రొఫెసర్ మోహన్ రాఘవన్, వారి బృందంతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పాధి అవకాశాలపై స్థానిక ప్రజలు, టూరిస్ట్ గైడ్స్, క్రాఫ్ట్ మెన్స్‌కు వరంగల్‌లోని ట్రావెలింగ్ టూర్ ఆపరేటర్స్‌కు, హెూటల్ బిజినెస్ అభివృద్ధి అంశంపై పరిశోధన చేయాలని అన్నారు. స్థానిక యువతకు రామప్ప లో చిన్న చిన్న హ్యాండీక్రాఫ్ట్, కుటీర పరిశ్రమల లాంటివి ఏర్పాటు చేసుకునేందుకు అవకాశాలపై రామప్పను హెరిటేజ్ బృందం సందర్శించాలని కోరారు. ఈ సమావేశంలో అసిస్టెంట్ ప్రొఫెసర్ కౌశిక్ గ్రోతి, గవర్నమెంట్ ఆఫ్ ఇండియా టూరిజం గైడ్ శ్రీనివాస్, అసిస్టెంట్ టూరిజం ప్రమోషన్ ఆఫీసర్ డాక్టర్ కుసుమ సూర్య కిరణ్ తదితరులు పాల్గొన్నారు.



గుడుంబా స్థావరాలపై పోలీసుల దాడులు

నవతెలంగాణ -మహాముత్తారం

మహాముత్తారం మండలం రెడ్డిపల్లి గ్రామంలో ఎస్సై సుధాకర్ దాసరి స్పెషల్ పార్టీ బృందంతో మంగళవారం కార్డెన్ సెర్చ్ నిర్వహించారు. రెడ్డిపల్లి లో గుడుంబా స్థావరాలపై దాడులు నిర్వహించి డ్రమ్ములు, బిందెలను ధ్వంసం చేశారు. 1200 లీటర్ల బెల్లం పానకం పారబోశారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ.. ఎవరైనా గుడుంబా పెట్టి అమ్మితే కేసులు నమోదు చేసి జైలుకు పంపుతామని హెచ్చరించారు. యువత గుడుంబా, గుట్కా, గేమింగ్,, గంజాయి లాంటి వాటికి దూరంగా ఉండాలని సూచించార. అనుమాన దాస్పద వ్యక్తులు సంచరిస్తే పోలీసులకు సమాచారం ఇవ్వాలన్నారు. మావో యిస్టులకు సహకరించొద్దని, సహకరిస్తే చర్యలు తప్పవన్నారు. ఎండలు ఎక్కువగా ఉన్నందున ప్రజలు వ్యవసాయ పనులు త్వరగా ముగించు కోవాలని, వడదెబ్బకు గురి కాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. కాపరి లేకుండా పశువులను వదలడం వల్ల పంట పొలాలను నాశనం చేసే ప్రమాదం ఉందన్నారు. అలాంటి యజమానుల పై చర్యలు తీసుకోవడం జరు గుతుందన్నారు. అనంతరం యువతకు క్రీడా సామాగ్రి వాలీబాల్ అందజే శారు. ఆటలు మానసిక వికాసానికి, శరీర ధృడత్వానికి సహకరి స్తాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ అజ్మీర విమల ఫుల్‌సింగ్ నాయక్, సివిల్, సీఆర్పిఎఫ్ పోలీసులు పాల్గొన్నారు.

మన ఊరు-మన బడి పనుల్లో వేగం పెంచాలి

- జిల్లా అదనపు కలెక్టర్ దివాకర



నవతెలంగాణ-మల్హర్‌రావు


మండలంలో కొనసాగు తున్న మన ఊరు మన బడి అభివృద్ధి పనుల్లో గుత్తేదారులు వేగం పెంచాలని భూపాలపల్లి జిల్లా అదనపు కలెక్టర్ దివాకర ఆదేశించారు. బుధవారం మండల ఎంపీపీ చింతలపల్లి మల్హర్‌రావు, ఎంపీడీఓ నరసింహమూర్తితో కలిసి వల్లేంకుంట, చిన్నతూండ్ల గ్రామాల్లో నిర్వహిస్తున్న పనులు పరిశీలించి అసంతృప్తి వ్యక్తం చేశారు.పనులపై సంబంధించిన పంచా యతీరాజ్ శాఖ అధికారుల పర్యవేక్షణ చేయాలని అన్నారు. 2023 విద్యా సంవత్సరం ప్రారంభం వరకు పనులు పూరి చేసి సకల సౌకర్యాలు కల్పించేలా చర్యలు చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్‌లు శనిగరపు రమేష్, పులిగంటి మమత నర్సయ్య, పంచాయతీ రాజ్ శాఖ అధికారులు, కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారం కోసమే గ్రామ సభలు



నవతెలంగాణ-గణపురం

గ్రామ సమస్యల పరిష్కారం కోసమే గ్రామసభలు నిర్వహిస్తున్నట్లు సర్పంచ్ నడిపెల్లి మధుసూదన్ రావు తెలిపారు. మంగళవారం మండలంలోని చెల్పూర్ గ్రామంలో సర్పంచ్ నడిపెల్లి మధుసుధన్‌రావు అధ్యక్షతన గ్రామ సభ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చెల్పూర్‌లో ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణారెడ్డి సహకారంతో సీసీ రోడు, డ్రైనేజీలు, పల్లె ప్రకృతి వనం, స్మశాన వాటిక, డంపింగ్ యార్డ్, గ్రామపంచాయతీ, ఆసుపత్రి నూతన భవనాలు ఇలా ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టినట్లు తెలిపారు. గ్రామాన్ని మరింత అభివద్ధి చేస్తానని హామీ ఇచ్చాడు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి హరిచంద్రరెడ్డి. ఎంపీటీసీ చెన్నూరి రమాదేవి -మధుకర్, ఉపసర్పంచ్ ఎండీ రజియా, వార్డు సభ్యులు కల్లెపు రవీందర్, చిట్టిరెడ్డి క్రిష్ణ రెడ్డి, పొనగంటి సదయ్య, ముదురుకొల్ల విద్యాసాగర్ మరియు సొసైటి డైరెక్టర్లు, కునారపు రాజయ్య బల్గూరి బాబురావు, గ్రామ పురప్రముఖులు రవీందర్, సంపత్, తిరుపతి, ఎం రవీందర్, సదయ్య రజిత శ్రీను, బిక్షపతి, సురేష్, కనకరాజు, తదితరులు పాల్గొన్నారు



అనుదినం జనస్వరం

నవతెలంగాణ



2 జయశంకర్-భూపాలపల్లి, ములుగు

బుధవారం 26 ఏప్రిల్ 2023

సంక్షిప్త వార్తలు............

సమ్మెకు వెనుకాడేది లేదు...

నవతెలంగాణ మహదేవపూర్

మమ్ములను అరెస్ట్ చేసి ఎంత నిర్బంధం చేసి ఎస్మా ప్రయోగించినా సమ్మె కు వెనుకాడేది లేదు అని కంపనీ కార్యనిర్వహణా అధ్యక్షులు నాగుల తిరుపతి రెడ్డి అన్నారు. మంగళవారం హన్మకొండ సుబేదారి పోలీస్‌లు అరెస్టు చేసి ఏసీపి కమిషనర్ ఆఫీసుకు అయనను హాజరు పర్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. జిల్లాలో ఆర్టిజన్ విద్యుత్ ఉద్యోగులను ఎస్మా పేరు చెప్పి పోలీస్ కస్టడీలకు బలవంతంగా తెల్లవారు జామున 5.00 గంటలకు కస్టడీలోకి తీసుకుని భయభ్రాంతులకు గురిచేసి మానసిక ఒత్తిడికి లోను చేశారన్నారు. బలవంతంగా ఉద్యోగులను విధులకు హాజరయ్యే విధంగా చేస్తున్నారన్నారు. దీనిని ముక్తకంఠంతో కండిస్తున్నా మని అన్నారు. ఎన్ని నిర్బంధాలు ప్రయోగించినా సమ్మె కొనసాగించి విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

హైదరాబాద్ పబ్లిక్ స్కూల్ లో 1వ తరగతి ప్రవేశాలకు దరఖాస్తుల స్వీకరణ

- జిల్లా కలెక్టర్ కృష్ణ ఆదిత్య

నవతెలంగాణ - ములుగు

2023-24 సంవత్సరానికి గాను హైదరాబాద్ పబ్లిక్ స్కూల్ బేగంపేట్ లో 1వ తరగతి ప్రవేశాల కొసం జిల్లా లోని ఎస్సి విద్యార్థులు దరఖాస్తు చేసుకోవాలని జిల్లా కలెక్టర్ కష్ణ ఆదిత్య మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఆసక్తి కలిగిన వారు జిల్లా షెడ్యూల్డ్ కార్యాలయం నుంచి దరఖాస్తులు పొంది, వివరాలు పూర్తి చేసి మే 1వ తేదీ సాయంత్రం 5గంటల వరకు జిల్లా కార్యాలయంలో అందించాలన్నారు. మీ సేవ నుంచి పొందిన కులం, ఆదాయం, నివాసం, జనన ధ్రువీకరణ పత్రం, ఆధార్ కార్డు, తెల్ల రేషన్ కార్డు పాస్ ఫోటో దరఖాస్తుకు జత చేయాలన్నారు.

ప్రతినిధుల సమావేశానికి తరలిన బీఆర్ఎస్ నాయకులు

నవతెలంగాణ-మహదేవపూర్

మంథని నియోజకవర్గం బీఆర్ఎస్ ప్రతినిధుల సమావేశానికి మహాదేవ పూర్ మండల అధ్యక్షులు లింగంపల్లి శ్రీనివాస్ రావు ఆధ్వర్యంలో మంగళవారం పార్టీ మహాదేవ పూర్ మండల సైనికులు భారీగా తరలివెళ్లారు.

పంగ రమేష్‌పై ఫిర్యాదు

నవతెలంగాణ-మహదేవపూర్

సోషల్ మీడియాలో తప్పుడు ఆరోపణలు చేస్తూ పోస్ట్ పెడుతున్న పంగ రమేష్‌పై మహాదేవపూర్ పోలీస్ స్టేషన్లో మంగళవారం కాంగ్రెస్ నాయకులు, జిల్లా ఉపాధ్యక్షులు అన్నారం ఎంపీటీసీ మంచినీళ్ల దుర్గయ్య ఫిర్యాదు చేశారు. కాంగ్రెస్ నాయకులు బుర్రి శివరాజ్, కోట సమ్మయ్య శంకరయ్య కుమ్మరి రాజబాబు, గోగు మధు, తదితరులు ఉన్నారు.



కాంగ్రెస్ నాయకుల పరామర్శ

నవతెలంగాణ-మహదేవపూర్

మహాదేవపూర్ మండలంలోని రాపల్లికోట గ్రామంలో యాదవ సంఘ డివిజన్ నాయకుడు పర్షవేని ఐలయ్య ని మంగళవారం కాటారం డివిజన్ అధ్యక్షులు ఆత్మకూరి స్వామి యాదవ్, కాంగ్రెస్ పార్టీ జిల్లా యూత్ కార్యదర్శి నగేష్ యాదవ్, మండల గౌరవ అధ్యక్షులు కాత్రేవుల లచ్చయ్య యాదవ్, మండల సోషల్ మీడియా ఇంచార్జ్ కాత్రేవుల నవీన్ యాదవ్, యాదవ సంఘ మండల ఉపాధ్యక్షులు కాటవేని రాజయ్య తదితరులు పరామర్శించారు.



బాధితులకు ట్రస్ట్ చైర్మన్ పరామర్శ

నవతెలంగాణ-మంగపేట

మండలంలోని రమణక్కపేటకు చెందిన మంచర్ల బాల వినయ్, ఇందారపు కుశ్వంత్ లు మంగళవారం మధ్యాహ్నం రాజుపేట కెనరా బ్యాంకు సమీపంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడగా వారిని ఏటూరునాగారం సామాజిక ఆసుపత్రికి తరలించి వైద్యం అందిస్తున్నారు. విషయం తెలుసుకున్న శ్రీరామకృష్ణ సేవా ట్రస్ట్ చైర్మన్ బాడిశ నాగ రమేష్, ట్రస్ట్ సభ్యులతో హుటా హుటిన ఆసుపత్రికి చేరుకొని చికిత్స పొందుతున్న వారిని పరామర్శించి వారి తల్లిదండ్రులకు మనో ధైర్యం కల్పించారు. విధుల్లో ఉన్నడాక్టర్ తో మాట్లాడి గాయపడిన వారికీ మెరుగైన వైద్యం అందించాలని నాగ రమేష్ కోరారు. అయన వెంట ట్రస్ట్ సభ్యులు బాడిశ నవీన్, ఆదినారాయణ, బోడ ప్రవీణ్, వీరస్వామి, మహేష్, యుగేందర్, ఉపేందర్, ఇందారపు రమేష్, జయరాజు ఉన్నారు.

ప్లాస్టిక్ సర్జరీ, క్యాన్సర్‌పై అవగాహన

నవతెలంగాణ-మహదేవపూర్

మహాదేవపూర్ మండలంలో మంగళవారం జరిగిన సమావేశంలో వేద హాస్పిటల్ డాక్టర్ లక్ష్మణ్ సాంబారి వి క్యూర్ క్యాన్సర్ హాస్పిటల్ డాక్టర్ వినోద్ కుమార్ ముఖ్య అతిథులుగా వచ్చి ప్లాస్టిక్ సర్జరీ, క్యాన్సర్ పై అవగాహన కల్పించడం జరిగింది. ఈ సమావేశంలో యూనియన్ అధ్యక్షుడు సింగిరెడ్డి రమేష్ రెడ్డి , మిత్రులందరూ హాజరై పలు సమస్యల గురించి చర్చించారు. ఈ కార్యక్రమంలో మండలంలోని పలువురు ఆర్ఎంపీ డాక్టర్లు పాల్గొన్నారు.

పురుగుల మందు తాగి వ్యక్తి ఆత్మహత్య

నవతెలంగాణ-గణపురం

మండలంలోని కొండాపురం గ్రామానికి చెందిన మామిడి దేవేందర్. (52) పురుగుల మందు తాగి మంగళవారం ఆత్మహత్య చేసుకున్నాడు. తెలిసిన వివరాల ప్రకారం దేవేందర్ వ్యవసాయంతో పాటు పిండి గిర్ని పట్టేవాడు. ఈ క్రమంలో మనస్థాపానికి గురైన దేవేందర్ సీతారాంపురం గ్రామంలోని ప్రభుత్వ పాఠశాల వెనకాల ఉన్న టేకు వనంలో పురుగుల మందు తాగి అక్కడికక్కడే మృతి చెందాడు. అటుగా వెళుతున్న మేకల కాపరి చూసి కుటుంబ సభ్యులకు సమాచారం అందిం చాడు. మృతునికి భార్య ఇద్దరు కుమారులు, కూతురు ఉంది.

పోచమ్మ తల్లి గుడిలో ముక్కు పుడక చోరీ

నవతెలంగాణ-గణపురం

మండల కేంద్రంలోని పోచమ్మ గుడిలో సోమవారం అర్ధరాత్రి మూడు ముక్కుపుడకలు చోరీ జరిగినట్లు తెలిసింది. పోచమ్మ గుడి ఊరు మధ్యలో ఉంది. గుడికి తలుపులు చిన్నగా ఉండడంతో గుర్తుతెలియని వ్యక్తులు తాళాలు పగలగొట్టి మూడు ముక్కుపుడకలను దొంగలించకపోయినట్లు తెలిపారు. మంగళవారం అటుగా వెళ్తున్న వారు చూడడంతో విషయం బయటపడింది. కాగా నాలుగు రోజుల క్రితం శ్రీ పట్టాభి రామ స్వామి దేవాలయంలో తాళాలు పగలగొట్టి హుండిలో నుంచి 18 వేల రూపాయలు దొంగలించకపోయినట్లు తెలిసింది.

మలేరియా జీరోకు చేరుకునేందుకు సమయం ఆసన్నమైంది

- జిల్లా వైద్యారోగ్యశాఖ అధికారి అప్పయ్య

నవతెలంగాణ - ములుగు



ఈ సంవత్సరం నినాదం, నూతన ఆవిష్కరణ అమలు ద్వారా జీరో మలేరియాను చేరుకొనుటకు సమయం ఆసన్నమైనదని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి అల్లెం అప్పయ్య అన్నారు. ప్రపంచ మలేరియా దినోత్సవం పురస్కరించుకొని కన్నాయగూడెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మంగళవారం అవగాహన ర్యాలీని జెండా ఊపి ప్రారంభించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బంది, ఆశా వర్కర్లతో ర్యాలీ చేపట్టారు. అనంతరం డాక్టర్ అప్పయ్య మాట్లాడుతూ జ్వరం, చలి, వణుకుతో కూడిన తీవ్రమైన జ్వరం, తలనొప్పి, రోజు విడిచి రోజు జ్వరం రావడం, లక్షణాలు ఏమైనా ఉంటే వెంటనే ప్రాథమిక ఆరోగ్య కేంద్రంకు వచ్చి రక్త పరీక్ష చేయించుకోవాలని తెలిపారు. మలేరియా అని నిర్ధారణ అయితే చికిత్స పొందాలని కోరారు. ఇంటి పరిసరాలలో నీరు నిల్వ ఉండకుండా చూడాలని, పనికిరాని పాత్రలు, టైర్లు, బకెట్లు తొట్లు మొదలగునవి ఇంటి పరిసరాలలో లేకుండా చూడాలని, ప్రతి శుక్రవారం డ్రైడేగా పాటించి, నీటి నిల్వలను శుభ్రపరిచి, ఆరబెట్టాలని దోమతెరలను తప్పకుండా వాడాలని, తద్వారా దోమలు కుట్టకుండా చూసుకోవచ్చని తెలిపారు. వీధులను శుభ్రంగా ఉంచి, మురుగు కాలువలు డ్రైనేజీల్లో చెత్తాచెదారం తొలగించాలని, మురికి కాలువలో పూడికతీత చేపట్టాలని,గ్రామ నాయకులు పెద్దలు యువకులు సామాజిక కార్యకర్తలు ప్రజలకు వ్యాధుల పట్ల అవగాహన కల్పించాలని తెలిపారు. దోమలు కుట్టకుండా అందరూ దోమతెరలు వాడాలని విజ్ఞప్తి చేశారు. ఏటూరు నాగారం ఐటీడీఏ డిప్యూటీ డిఎంహెచ్ఓ క్రాంతి కుమార్ మాట్లాడుతూ దోమతెరలు వాడాలని, దోమల మందు పిచికారి చేసేందుకు సిబ్బంది వచ్చినప్పుడు వారికి సహకరించాలని అన్నారు. జ్వరం వచ్చినప్పుడు నిర్లక్ష్యం చేయకూడదని, దగ్గరలో ఉన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సందర్శించాలని, వైద్యాధికారిచే చికిత్స పొందాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం అధికారి డాక్టర్ పవన్ కుమార్, పీహెచ్‌సీ వైద్యాధికారి డాక్టర్ అభినయ్, డాక్టర్ అనిమీషియా, డాక్టర్ ప్రణీత్,జిల్లా కార్యాలయం నుండి ఎన్విపిడిసిపి మానిటరింగ్ అధికారి దుర్గారావు, డెమో తిరుపతయ్య, సిహెచ్ఓ సంపత్ రావు,హెచ్ఇ సంపత్, భాస్కర్, సబ్ యూనిట్ ఆఫీసర్ నర్సింగరావు, హెల్త్ అసిస్టెంట్లు లక్ష్మణ్, ఓం ప్రకాష్ ,భాస్కర్ వైద్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

డ్రైమిక్స్ ఉత్పత్తిలో నాణ్యత పాటించాలి : ఐటిడిఏ పిఓ అంకిత్

నవతెలంగాణ-ఏటూర్‌నాగారం ఐటీడీఏ



డ్రైమిక్స్ యూనిట్‌లో జోహార్ మిల్, స్వీట్ మిల్ పదార్థాలు నాణ్యతతో కూడిన ఉత్పత్తిని ఇవ్వాలని ఐటీడీఏ పీఓ అంకిత్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని డ్రైమిక్స్ యూనిట్‌ను సందర్శించి స్వయం కషి సభ్యులతో ఆయన మాట్లాడారు. స్యామ్ మ్యామ్ న్యూట్రిషన్ కిట్‌ల ప్యాకింగ్ ప్రక్రియ యొక్క తయారీని పరిశీలించారు. న్యూట్రిషన్ కిట్‌ల కోసం ఉపయోగించే పదార్థాలు, న్యూట్రిషన్ కిట్‌ల తయారీకి అందుబాటులో ఉన్న ముడిసరుకులపై స్వయం కషి జేఎల్‌జీ గ్రూప్ సభ్యులను అడిగి తెలుసుకున్నారు. యంత్రాల లభ్యత, పనితీరు ఎలా ఉందని ఆరా తీశారు. నిబంధనలు పాటిస్తూ తయారు చేయాలన్నారు. నాణ్యత విషయంలో రాజీ లేదన్నారు. అనంతరం గురుకులం బాలికల రెసిడెన్షియల్ డిగ్రీ కళాశాలను తనిఖీ చేశారు. రెగ్యులర్, అవుట్ సోర్సింగ్ లెక్చరర్ల హాజరు రిజిస్టర్లను పరిశీలించారు. సిబ్బంది ఎంతమంది అందుబాటులో ఉన్నారని, క్రమం తప్పకుండా హాజరవుతున్నారా లేదా ఏటూరునాగారంలో ఉంటున్నారా అని ఇంచార్జి ప్రిన్సిపాల్ మౌనికను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థుల హాజరు రిజిష్టర్ పరిశీలించి, విద్యార్థుల కొరతపై ఆరా తీయగా ఇంచార్జి ప్రిన్సిపాల్ ప్రశ్నించారు. కొంతమంది విద్యార్థులు ఎస్ఐ, పోలీస్ కానిస్టేబుల్ కోచింగ్‌లో ఉన్నారని, మరికొంత మంది విద్యార్థులు ఆరోగ్య సమస్యల కారణంగా హాజరు కావడం లేదని ఆమె పీఓకు వివరించారు. సాధారణ పరీక్షలు దగ్గరలో ఉన్నాయని, తరగతులకు హాజరు కావాల్సిందిగా ప్రిన్సిపాల్‌ని పీఓ ఆదేశించారు. రాత్రి బస చేసిన సిబ్బంది వివరాలను ఆరా తీశారు. దీనికి సంబంధించి రిజిస్టర్ నిర్వహణను తనిఖీ చేశారు. విద్యార్థులకు ఎదైనా సమస్యలుంటే వెంటనే నా దష్టికి తీసుకురావలన్నారు. కళాశాల ఆవరణలో సీసీ కెమెరాల ఏర్పాటుపై ఆరా తీశారు. విద్యార్థుల కదలికలను క్రమం తప్పకుండా పర్యవేక్షించాలని ఆదేశించారు. బోటనీ, జువాలజీ, ఫిజిక్స్, కెమిస్ట్రీ ల్యాబ్‌లను తనిఖీ చేశారు. అనంతరం గిరిజన సంక్షేమ రెసిడెన్షియల్ జూనియర్ కళాశాల, క్రీడా పాఠశాలలోని సమ్మర్ క్యాంప్ 2023 మెరుపులు కార్యక్రమాన్ని పరిశీలించారు. వేసవి శిబిరం కార్యక్రమాలకు హాజరయ్యే సిబ్బంది, విద్యార్థుల హాజరు రిజిస్టర్లను పరిశీలించారు. ఎక్కడి నుంచి హాజరవుతున్న సిబ్బందిపై ప్రిన్సిపాల్ టివి రాజును అడిగి తెలుసుకున్నారు. ములుగు జిల్లా ఏటూరునాగారం ములుగు, జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం, మహబూబాబాద్ జిల్లా బయ్యారంలోని గిరిజన సంక్షేమ, సాంఘిక సంక్షేమ శాఖకు చెందిన గురుకులం నుంచి విద్యార్థులు హాజరయ్యారని, శిబిరం ఏప్రిల్ 22 నుంచి మే 6 వరకు నడుస్తుందని తెలిపారు. కంప్యూటర్, డ్యాన్స్, లైఫ్ స్కిల్స్, ఇతర శిక్షణ ఇచ్చే వారితో శిక్షణ ఇప్పిస్తున్నట్లు తెలిపారు. మెనూ పాటించాలన్నారు. కమ్యూనికేషన్, నాయకత్వ సజనాత్మక, సహకార నైపుణ్యాలను మెరుగుపరచడానికి దష్టి పెట్టాలన్నారు.

ఘనంగా ప్రపంచ మలేరియా దినోత్సవం

నవతెలంగాణ-గణపురం



మండలంలోని చెల్పూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డాక్టర్ గ్యార.స్వాతి అధ్వర్యంలో మంగళవారం ప్రపంచ మలేరియా దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. 5వ వార్డు ఉప్పరి వాడ 13వ వార్డు చెంచు కాలనీ లో హెల్త్ క్యాంపులు నిర్వహించారు. ఈ సందర్భంగా చెల్పూర్ రెండవ ఎంపిటిసి చెన్నూరి రమాదేవి మధుకర్. మాట్లాడుతూ ఇంటి పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. మురుకునీరు నిలవకుండా చూసుకోవాల న్నారు. ప్లాస్టిక్ డబ్బాలు కవర్లు ఇంటి చుట్టుపక్కల ఉండడం వల్ల ప్రజలుకు అనవసరమైన రోగాలు రావడం జరుగుతుందన్నారు. ప్రతిరోజు ఉదయం 10 గంటల నుండి సాయంత్రం ఐదు గంటల వరకు ఇంట్లో నుండి ప్రజలు ఎవరు బయటికి వెళ్ళకూడదు ఉప్పు తో నిమ్మరసం నీళ్ల ఓఆర్ఎస్ తాగాలన్నారు. ఎండలు విపరీతంగా ఉండటం వల్ల ప్రజలు బయటకు వెళ్లి అనారోగ్యానికి గురి కాకూడదన్నారు. హెల్త్ క్యాంపులు అందరూ సద్వినియోగం చేసుకోగలరు. ఈ కార్యక్రమంలో ఆయుష్ డాక్టర్ వి గీత హెల్త్ సూపర్వైజర్ వై హేమలత, కర్కపల్లి మాజీ సర్పంచ్ జన్ను, ఓదెలు, ఎంఎస్‌పీ, ఎమ్మార్పీఎస్ నాయకులు అంబాల చంద్రమౌళి, గాజుల బిక్షపతి, నొమ్ముల శ్రీనివాస్, రాజేందర్ సుధాకర్ సుదర్శన్ రాములు కుమార్, ఏఎన్ఎంలు పోషమ్మ, అనసూయ, పార్వతి, రజిత, ఆశా వర్కర్లు వైద్య సిబ్బంది, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.



అర్హులందరికీ గొర్రెలు పంపిణీ : జిల్లా పశుసంవర్ధకశాఖ అధికారి

నవతెలంగాణ - కాటారం

రాష్ట్ర ప్రభుత్వం హక్కులందరికి గొర్రెలను పంపిణీ చేస్తుందని జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి రంగారావు తెలిపారు. మంగళవారం మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో రెండో విడత గొర్రెల పంపిణీలో360 మంది లబ్ధిదారులకు గాను 4 డీడీలు చెల్లించినట్లు తెలిపారు. అధికారుల సూచన మేరకు డబ్బులు చెల్లించి గొర్రెలను తీసుకోవాలని లబ్ధిదారులకు సూచించారు. ఆధార్ కార్డు, కుల ధ్రువీకరణ పత్రం, బ్యాంక్ పాస్ బుక్, అధికారులకు ఇవ్వాలనీ అన్నారు. లబ్ధిదారుడు వాటా కింద రు. 43,750 చెల్లించాల్సి ఉంటుందని వివరించారు. ఈ కార్యక్రమంలో మండల స్పెషల్ ఆఫీసర్ సంజీవరావు, ఎంపీడీవో శంకర్ నాయక్, తాసిల్దార్ జీవాకర్ రెడ్డి, వెటర్నరీ డాక్టర్స్ రాకేష్ శర్మ, దీపక్, పంచాయతీ కార్యదర్శులు, యాదవ సంఘం నాయకులు లచ్చయ్య యాదవ్, కొమురయ్య యాదవ్, తదితరులు పాల్గొన్నారు

గొర్రెల పంపిణీపై అవగాహన

నవతెలంగాణ-మల్హర్‌రావు

రెండోవ విడత గొర్రెల పంపిణీ కార్యకమంలో భాగంగా లబ్దిదారులకు,యాదవ సంఘము నాయకులను, పంచాయతీ కార్యదర్శులకు మంగళవారం మండల కేంద్రమైన తాడిచెర్ల మండల పరిషత్ కార్యాలయంలో ఎంపిపి చింతలపల్లి మల్హర్ రావు అధ్యక్షతన మండల స్పెషల్ అధికారి అవినాష్ అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు.గొర్రెల పంపిణీ కార్యక్రమానికి లబ్దిదారులు ఆధార్ జిరాక్స్,నామిని ఆధార్ జిరాక్స్, బ్యాంక్ ఖాతా, కులం సర్టిఫికెట్లు జతపర్చి పంచాయతీ కార్యదర్శులకు ఇవ్వాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ నరసింహమూర్తి, పశు వైద్యాధికారి జగపతి రావు, ఎంపిఓ విక్రమ్ పాల్గొన్నారు.

ప్రీ స్కూల్ పిల్లలకు ఆట పాటలతో విద్య

- ఐసీడీఎస్ సూపర్వైజర్ ఎం కళావతి

నవతెలంగాణ-గోవిందరావుపేట



ప్రీ స్కూల్ పిల్లలకు ఆట పాటలతో పాటు విద్యను అందించడం జరుగుతుందని ఐసిడిఎస్ పసరా సెక్టార్ సూపర్వైజర్ ఎం కళావతి అన్నారు. మంగళవారం మండలంలోని పసర వడ్డెర గూడెం అంగన్వాడి సెంటర్లో ఈసీసీ డే కార్యక్రమాలను నిర్వహించారు. ఈ సందర్భంగా సూపర్వైజర్ కళావతి మాట్లాడుతూ ఆట పాటలు వీటితోపాటు విద్యను అందించడమే కాకుండా ప్రీ స్కూల్ పిల్లలు మానసికంగా శారీరకంగా ఎదుగుదల అభివద్ధి తదితర అంశాలపై వారికి అవగాహన కల్పించడం జరుగుతుందని అన్నారు. దీనిలో భాగంగా ఈరోజు ఈసీసీ డేను సెంటర్లో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈసీసీ డే ప్రాముఖ్యతను బాలింత తల్లులకు గర్భిణీ స్త్రీలకు వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్ భాగ్యమ్మ ఆయా కల్పన ఆశ రమణమ్మ వార్డు సభ్యురాలు వై అనూష తదితరులు పాల్గొన్నారు.



కేంద్ర ప్రభుత్వ పథకాలు ప్రజల్లోకి తీసుకెళ్లాలి

- బీజేపీ జాతీయ కార్యవర్గ సభ్యులు, మాజీ ఎంపి మోహన్ రావు

నవతెలంగాణ - ములుగు

కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని బిజెపి జాతీయ కార్యవర్గ సభ్యులు,మాజీ ఎంపి గరికపాటి మోహన్ రావు అన్నారు. పార్టీ నియోజకవర్గ స్థాయి ముఖ్య నాయకుల సమావేశం ములుగు జిల్లా కేంద్రంలోని బిజెపి కార్యాలయంలో జిల్లా అధ్యక్షులు చింతలపూడి భాస్కర్ రెడ్డి ఆధ్వర్యంలో మంగళవారం ఏర్పాటు చేశారు. ముఖ్యఅతిథిగా మోహన్ రావు పాల్గొని మాట్లాడుతూ ములుగు నియోజకవర్గంలో పార్టీ బూత్ స్థాయిలో బలోపేతం చేయాలని సూచించారు. దేశవ్యాప్తంగా ప్రజాధారణ పొందిన పార్టీ కాబట్టి తెలంగాణ రాష్ట్రంలో బీఆర్ఎస్‌కు బీజేపీ ప్రత్యామ్నాయంగా ప్రజలు విశ్వసిస్తున్నారన్నారు. రానున్న రోజుల్లో కెసిఆర్ అవినీతి పాలనను ప్రజలు అంతం చేయడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారన్నారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ కుటుంబ పార్టీలని రాబోయే ఎన్నికల్లో ఈ రెండు పార్టీలు కలిసి తెలంగాణలో పోటీ చేస్తాయని అన్నారు. పార్టీ ములుగు జిల్లా ప్రధాన కార్యదర్శిలు గాజుల కష్ణ, నగరపు రమేష్, ములుగు అసెంబ్లీ సిరికొండ బలరాం, పార్లమెంట్ జాయింట్ కన్వీనర్ తక్కేలపల్లి దేవేందర్ రావు,సూరపనేని వెంకటసురేష్, పోరిక ఉత్తమ్ కుమార్,గిరిజన మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి తాటి కష్ణ, పాలసీ రీసెర్చ్ కన్వీనర్ భూక్య రాజు నాయక్, కిషన్ మోర్చా అధ్యక్షులు జినుకుల కష్ణక్రరావు, గిరిజన మోర్చా జిల్లా అధ్యక్షులు చంద మహేష్ మండల అధ్యక్షులు రాకేష్ యాదవ్, నియోజకవర్గ నాయకులు పాల్గొన్నారు.



శ్రీధర్ బాబుపై తప్పుడు ప్రచారం చేసే వారిపై చర్యలు తీసుకోవాలి : కాంగ్రెస్

నవతెలంగాణ-మల్హర్‌రావు

ఏఐసిసి కార్యదర్శి, మాజీ మంత్రి, మంథని ఎమ్మెల్యే శ్రీధర్ బాబుపై సోషల్ మీడియాలో కొంతమంది వ్యక్తులు తప్పుడు ప్రచారం చేస్తూ అసభ్య పద జాలంతో మనోభావాలు దెబ్బతీసేవిధంగా పోస్టింగులు పెట్టిన వారిపై,తప్పుడు వార్తలు ప్రచురించిన స్పాట్ వాయిస్ దినపత్రిక యాజమాన్యంపై క్రిమినల్ చర్యలు తీసుకోవాలనీ కోరుతూ కొయ్యుర్ పోలీస్ స్టేషన్ లో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బడితేల రాజయ్య మంగళవారం ఫిర్యాదు చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు గత కొద్ది రోజులుగా సోషల్ మీడియాకు సంబంధించిన కొంతమంది మంథని ఎమ్మెల్యే శ్రీధర్ బాబుపై వ్యక్తిగతంగా అసభ్యపదజాలంతో,అసభ్యకరంగా సోషల్ మీడియాలో పోస్టులు చేస్తూ వారి మనోభావాలు దెబ్బతీసేవిధంగా వ్యవహారిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.సోషల్ మీడియా ద్వారా తప్పుడు పోస్టులు పెడుతున్న వారిపైన క్రిమినల్ చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.ఎమ్మెల్యే పై తప్పుడు వార్తలను ప్రచురితం చేసి, గౌరవ ప్రతిష్ట దెబ్బతీసే విదంగా నిరాదారమైన వార్తలను ప్రచురితం చేస్తూ, దుష్ప్రచారం చేస్తున్న సదరు దినపత్రిక యాజమాన్యం పై, సోషల్ మీడియాలో వైరల్ చేస్తున్న వారిపై చట్టరిత్యా చర్యలు తీసుకోవాలన్నారు. శ్రీధర్ బాబు పై తప్పుడు ఆరోపణలు చేయడం మానుకోవాలని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మహిళ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు కొండ రాజమ్మ,యూత్ అధ్యక్షుడు గడ్డం క్రాంతి,ఎంపిటిసి ఏనుగు నాగరాని లక్ష్మీ నారాయణ,ఉప సర్పంచ్ మమత, సవేందర్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

రూ.59 లక్షల డీఎంఎఫ్టీ నిధులు మంజూరు

మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్ బాబు

నవతెలంగాణ - మల్హర్‌రావు



మండల అభివృద్ధికి డిఎంఎఫ్టి నిధుల భూపాలపల్లి జిల్లా కలెక్టర్, చీఫ్ ప్లానింగ్ అధికారి సహకారంతో రూ.59 లక్షలు మంజూరు చేసినట్లు జాతీయ కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి, మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీదర్ బాబు తెలిపారు. అబివృద్ధి పనుల్లో కొయ్యూరు గ్రామంలో ఎడ్లపల్లి ఆర్అండ్‌బి రోడ్డు నుంచి భూక్య నరేష్ ఇంటి వరకు సిసి రోడ్డు రూ.4 లక్షలు. వల్లంకుంట గ్రామంలో శనిగరం సారయ్య ఇంటి నుండి కొండేటి దుర్గయ్య ఇంటి వరకు సిసి రోడ్డు ఎస్సీ కాలనీ రూ.5 లక్షలు, అన్సాన్‌పల్లి గ్రామంలో ఎల్.సేవుల ఇంటి నుండి బి శ్రీనివాస్ ఇంటి వరకు సిసి రోడ్డు రూ.5 లక్షలు, కొండంపేట గ్రామం లో ఎస్టీ కాలనీ వద్ద కొడిశాల చిన్నయ్య ఇంటి నుండి శేగం పోసక్క వరకు సిసి రోడ్డు రూ.5 లక్షలు, తాడిచెర్ల గ్రామం లో దర్శి శంకరయ్య ఇంటి నుండి మేనంపల్లె రోడ్డు వరకు సిసి రోడ్డు రూ.5 లక్షలు, రుద్రారం గ్రామంలో వొడ్నాల సమ్మయ్య ఇంటి నుండి సంగెం సత్యనారాయణ ఇంటి వరకు సిసి రోడ్డు - రూ.5 లక్షలు, అడ్వాల పల్లి గ్రామంలో సద్ది రాజయ్య ఇంటి నుండి చర్చి వరకు సిసి రోడ్డు రూ.5లక్షలు, నాచారం గ్రామంలో చొప్పరి గట్టయ్య ఇంటి నుండి పెద్దమ్మతల్లి దేవాలయం (తాడ్వాయి) వరకు సిసి రోడ్డు రూ.5లక్షలు, పెద్దతుండ్ల గ్రామంలో ఆర్అండ్‌బి రోడ్డు నుండి దండిగ గట్టయ్య ఇంటి వరకు సిసి రోడ్డు రూ.5 లక్షలు, పెద్దతుండ్ల గ్రామంలో ఆర్ అండ్ బి రోడ్డు నుండి కుర్రె చంద్రయ్య ఇంటి వరకు సిసి రోడ్డు రూ.5 లక్షలు, తాడిచెర్ల గ్రామంలో రోడ్డు ఊర చెరువు నుండి వొడ్డేపల్లె రోడ్డు వరకు రూ.5 లక్షలు, కొయ్యూరు లో యాదవ సంఘం కమ్యూనిటీ హాల్ రూ.5 లక్షలు మంజూరు చేసినం దుకు ఎమ్మెల్యేకు ఆయా గ్రామాల ప్రజాప్రతినిధులు కృతజ్ఞతలు తెలిపారు.

మంథని ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు

నవతెలంగాణ-మహాదేవపూర్

మహాదేవపూర్ మండలం చంద్రుపెల్లి గ్రామం వర్షకాలంలో అన్నారం సరస్వతి బ్యారేజ్ నీటి వల్ల అన్నారం నుండి వయా చంద్రుపెల్లి మీదుగా వెళ్లే ప్రధానరహదారి మధ్యలో వాగు ఉప్పొంగి చంద్రుపెల్లి గ్రామానికి రాకపోకలకు నిలిచిపోయేవి. చంద్రుపెల్లి గ్రామం నుండి కెనాల్ మరో థారు రోడ్ ఉండడంతో బురదగా మారి వాహనాల రాకపోకలు నిలిచిపోయేవి. సమస్యలపై ఏఐసీసీ కార్యదర్శి మంథని శాసనసభ్యులు దుద్దిళ్ల శ్రీధర్ బాబు కు విన్నవించగా చంద్రుపెల్లి నుండి కెనాల్ వరకు రూ.10లక్షలు రోడ్ మంజూరు చేసినందుకు డీసీసీ ఉపాధ్యక్షులు అన్నారం ఎంపీటీసీ మంచినీళ్ల దుర్గయ్య, ఎస్సీ సెల్ మహాదేవపూర్ మండలప్రధానకార్యదర్శి కొండగొర్ల సంతోష్, చంద్రుపెల్లి గ్రామస్థులు మంగళవారం కృతజ్ఞతలు తెలిపారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లా మంథని నియోజకవర్గంలోని కాటారం, మహాదేవ్ పూర్, మహా ముత్తారం, మల్హర్ రావు, పలిమెల మండలాలకు రూ.10 కోట్ల నిధులు మంజూరు చేయడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. మాహాదేవ్ పూర్, కాటారం లో ఆర్ఓ వాటర్ ప్లాంట్, కాటారం వెజిటేబుల్ మార్కెట్ కాటారంలో మున్నూరు కాపు సంఘం, యాదవ సంఘం, అంబేద్కర్ సంఘం, పద్మశాలి సంఘం, గౌడ సంఘం కమ్యూనిటీ హాల్స్, చర్చి కమ్యూనిటీ హాల్ తదితర కమ్యూనిటీ హాళ్లకు, గ్రామాల అభివృద్ధికి నిధులు మంజూరు చేశారన్నారు.



కాంగ్రెస్ ఆన్‌సాన్‌పల్లి గ్రామశాఖ ఎన్నిక

నవతెలంగాణ-మల్హర్‌రావు

జాతీయ కాంగ్రెస్ కార్యదర్శి, మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీదర్ బాబు, శ్రీపాద ట్రస్ట్ చైర్మన్ దుద్దిళ్ల శ్రీను బాబు ఆదేశాల మేరకు మండలంలోని ఆన్ సాన్ పల్లి కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ నూతన కమిటీని నియామకం చేసినట్లుగా మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బడితేల రాజయ్య మంగళవారం తెలిపారు. అధ్యక్షుడుగా కాసర్ల రాజయ్య, ఉపాధ్యక్షుడుగా నాగుల రమేష్,ప్రధాన కార్యదర్శిగా కంచం రాకెష్, కోశాధికారిగా భూక్య రఘు, కార్యదర్శిగా దూలం రాజు తోపాటు ఐదుగురు కార్యవర్గవర్గ సభ్యులుగా ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ గుగులోత్ జగన్ నాయక్, ఎంపిటిసి భూక్య స్వప్న,కాంగ్రెస్ పార్టీ మహిళ అధ్యక్షురాలు కొండ రాజమ్మయూత్ నాయకులు పాల్గొన్నారు.



సిఎం రిలీఫ్ చెక్కు అందజేత

నవతెలంగాణ-మల్హర్‌రావు

మండలంలోని ఆన్ సాన్ పల్లి గ్రామానికి చెందిన నేతుల కొమురమ్మ ఇటీవల అనారోగ్యంతో ప్రయివేటు ఆసుపత్రిలో చేరి ఖర్చుల పాలయింది. ముఖ్యమంత్రి సహాయ నిధి కోసం దరఖాస్తు చేసుకోగా మంజూరైన రూ.28 వేల చెక్కును మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీదర్ బాబు ఆదేశాల మేరకు మంగళవారం మండల కాంగ్రెస్ అధ్యక్షుడు బడితేల రాజయ్య, సర్పంచ్ జగన్ నాయక్ అందజేశారు.ఈ కార్యక్రమంలో ఎంపిటిసి భూక్య స్వప్న, మాజీ ఎంపిపి దూలం సులోచన,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షురాలు కొండ రాజమ్మ,ఉప సర్పంచ్ మమత,కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.



కల్యాణలక్ష్మీ చెక్కులు పంపిణీ

నవతెలంగాణ-మల్హర్‌రావు

పేద అడబిడ్డలకు పెళ్లి ఖర్చుల కింద ప్రభుత్వం అందజేస్తున్న కళ్యాణ లక్ష్మీ పథకంలో భాగంగా మంగళవారం మండల పరిషత్ కార్యాలయంలో మండల ఎంపిపి చింతలపల్లి మల్హర్ రావు 48 మంది లబ్దిదారులకు మంజూరైన కల్యాణ లక్ష్మీ చెక్కులు అందజేశారు. తాడిచెర్లలో 17, రుద్రారంలో 5, పెద్దతూ%శీ%డ్లలో 9, చిన్నతూండ్లలో 3,ఆన్ సాన్ పల్లిలో 3,మల్లారం 5, ఇప్పలపల్లిలో1,కొయ్యూర్ లో 2,దుబ్బపేటలో 1, శత్రజ్ పల్లిలో 1,ఎడ్లపల్లిలో 1 పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో రెవెన్యూశాఖ అధికారులు పాల్గొన్నారు.





రోడ్డు ప్రమాదంలో బాలికకు గాయాలు



నవతెలంగాణ-శాయంపేట

సైకిల్‌పై వెళుతున్న బాలికను ఎదురుగా అతివేగంగా వచ్చిన ద్విచక్ర వాహనం ఢీ కొనడంతో గాయాలపాలైన సంఘటన మంగళ వారం మండలంలోని పెద్దకొడపాక గ్రామ శివారులోని కళ్ళు మండవ మూలమలుపు వద్ద చోటు చేసుకుంది. ప్రత్యక్ష సాక్షుల కథనం ప్రకారం పెద్దకొడపాకకు చెందిన శ్రీనివాస్ కూమార్తె సాయిప్రియ తన స్నేహితురాలితో కలిసి తల్లిదండ్రులు పనులు చేసే స్థలానికి వెళ్లి తిరిగి ఇంటికి వస్తుండగా కల్లు మండవ మూలమలుపువద్ద పెద్దకోడపాక నుండి మైలారం వైపు అతివేగంగా వెళ్తున్న ద్విచక్ర వాహనం ఢీ కొట్టింది. ఈ ఘటనలో సాయిప్రియ ముక్కుకు గాయాలుకావడంతో గమనించిన స్థానికులు తల్లిదండ్రులకు సమాచారం ఇవ్వగా పరకాల ప్రైవేట్ ఆస్పత్రికి చికిత్స నిమిత్తం తరలించారు.

మహిళా రైతులకు పనిముట్లు పంపిణీ




నవతెలంగాణ-వేలేరు

షెడ్యూల్ కులాల ఉపప్రణాళికలో భాగంగా కృషి విజ్ఞాన కేంద్రం, మామునూరు వ్యవసాయ శాస్త్రవేత్తల బృందం కేవీకే ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్ రాజన్న ఆధ్వర్యంలో మండలంలోని ఎర్రబెల్లి గ్రామంలో 80 మంది మహిళా రైతులకు వ్యవసాయ పనిముట్ల కొంకలు, కోడవల్లను పంపిణీ చేసారు. ఈ సందర్భంగా డాక్టర్ రాజన్న మాట్లాడుతూ ఈ వ్యవసాయ పనిముట్లను, వ్యవసాయంలో కలుపు తీయుట, అంతర కృషి, ఇతర పనులకు ఎంతగానో ఉపయోగపడతాయని సూచించారు. ఈ కార్యక్రమంలో వ్యవసా య శాస్త్రవేత్తలు డాక్టర్ సౌమ్య, డాక్టర్ రాజు, వ్యవసాయ విస్తరణ అధికారి శిల్ప,వార్డ్ మెంబెర్స్ చిలక భాస్కర్, సింగరాపు సుమన్ మహిళ రైతులు పాల్గొన్నారు.

పూలే అంబేద్కర్ జన జాతరను జయప్రదం చేయండి

కేవీపీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆరూరి కుమార్



నవతెలంగాణ-మట్టెవాడ

మహాత్మ జ్యోతిరావు పూలే, డాక్టర్ బీఆర్.అంబేద్కర్ జయంతోత్సవాలను పురస్కరించుకొని సామాజిక ప్రజా సంఘాల ఆధ్వర్యంలోఏప్రిల్ 27న సాయంత్రం 4 గంటల నుండి రాత్రి వరకు రంగశాయిపేట, గవిచర్ల రోడ్‌లో గల జీకేలక్ష్మి కన్వెన్షన్ హాల్లో నిర్వహించనున్న పూలే అంబేద్కర్ జనజాతర కార్యక్రమాన్ని జయప్రదం చేయాల ని కేవీపీఎస్ వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆరూరి కుమార్ పిలుపునిచ్చారు. రంగసాయిపేట ఆర్టిఏ జంక్షన్‌లో సీఐటీయూ కార్యాలయంలో ప్రజాసంఘాల ముఖ్య కార్యకర్తల సమావేశం కేవీపీఎస్ జిల్లా అధ్యక్షులు హనుమకొండ ఆనంద్, ప్రజానాట్యమండలి జిల్లా కార్యదర్శి వి.దుర్గయ్య అధ్యక్షతన మంగళవారం నిర్వహించారు ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా అరూరి కుమార్ పాల్గొనీ, కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ పూలే అంబేద్కర్ జన జాతర కార్యక్రమం సామాజిక వేత్త, ప్రజా సంఘాలైన కేవీపీఎస్, ప్రజానాట్యమండలి, జీఎంపీఎస్, ఆవాజ్, టిజిఎస్, కేజీ కేఎస్, టీఎంకేఎంకేఎస్ ప్రజా సంఘాల ఆధ్వర్యంలో రాష్ట్ర కమిటీల పిలుపులో భాగంగా నిర్వహించనున్న ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కేవీపీఎస్ తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టీ స్కైలాబ్ బాబు మరియు రాష్ట్ర నాయకులు, మేధావులు, వివిధ దళిత సామాజిక సంఘాల నాయకులు, వక్తలుగా తమ సందేశాన్ని అందిస్తారని, కవులు కళాకారులు తమ ఆటపాటల తో సాంస్కృతిక కార్యక్రమాలు వినూత్నంగా ప్రదర్శిస్తారని తెలిపారు. మనువాదాన్ని మట్టుపెడదాం, భారత రాజ్యాంగాన్ని రక్షించుకుందాం, పూలే అంబేద్కర్ ఆశయాలను కొనసాగిద్దాం అనే ఈ కార్యక్రమానికి జిల్లా నలుమూలల నుండి సామాజిక ప్రజాతంత్ర మేధావులు, యువజనులు, మహిళలు,కవులు, కళాకారులు పెద్ద ఎత్తున హాజరై పూలే అంబేద్కర్ జన జాతరను జయప్రదం చేయాలని కోరారు.

ఈ కార్యక్రమంలో కేవీపీఎస్ రంగశాయిపేట ఏరియా కార్యదర్శి ఉసిల్ల కుమార్, జిల్లా కమిటీ సభ్యులు ఆవుల ఉదయ్, ప్రవీణ్, ఎలీషా, ప్రకాష్, హరినాథ్, మైదం సంజీవ, అనూష, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

కళ్యాణ లక్ష్మీ చెక్కుల పంపిణీ



నవతెలంగాణ-దామెర

మండలంలోని 30 మంది లబ్ధిదారులకు కళ్యాణలక్ష్మీ, షాదీముబారక్ పథకాల కింద మంజూరైన రూ.30,03,480లు విలువైన చెక్కులను మంగళవారం పరకాల ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి అందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పేదింటి ఆడబిడ్డ పెళ్లికి తల్లిదండ్రులు బాధ పడవద్దు అనే ఉద్దేశంతో తెలంగాణ సర్కార్ కళ్యాణ లక్ష్మీ, షాది ముబారక్ పథకాలను అమలు చేస్తున్నదని అన్నారు. ఆడబిడ్డ వివాహానికి రూ.1,00,116 లు ఆర్థిక సాయం అందిస్తూ అండగా ఉంటుందన్నారు. మహిళల ఆత్మగౌరానికి సీఎం కేసీఆర్ పెద్దపీట వేస్తున్నారని అన్నారు. ఏ రాష్ట్రంలో లేనివిధంగా సీఎం కెసిఆర్ వివావాలకు ఆర్థిక సాయం చేస్తున్నారని మనరాష్ట్రంలో ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు దేశానికి ఆదర్శంగా నిలుస్తున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ రియాజుద్దీన్, ఎంపీపీ కాగి తాల శంకర్, వైస్ ఎంపీపీ జాకీర్‌ఆలీ, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు గండు రామకృష్ణ, కేతిపల్లి శ్రీధర్‌రెడ్డి, నాయకులు, కార్యకర్తలు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

షర్మిల అరెస్టు అప్రజాస్వామికం

నవతెలంగాణ-శాయంపేట

ప్రజా సమస్యలపై పోరాటం చేస్తున్న వైఎస్సార్ టీపీ అధ్యక్షురాలు వైఎస్. షర్మిలను పోలీసులు అరెస్టు చేయడం ప్రజాస్వామిక చర్య అని ఆ పార్టీ మండల అధ్యక్షులు మారపల్లి సుధాకర్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ రాష్ట్రంలో ఆటవిక పాలన నడుస్తుందని విమర్శించారు. ప్రజాస్వామ్య పద్ధతిలో సిట్ అధికారులను కలిసేందుకు వెళుతున్న షర్మిలను అడ్డుకోవడం శోచనీయమన్నారు. పోలీసుల అతి ప్రవర్తన నేపథ్యంలో ఆత్మరక్షణలో భాగంగా వ్యవహరించిన షర్మిలను అరెస్టు చేయడం దుర్మార్గమైన చర్యగా అభివర్ణించారు. మహిళా నాయకురాలని చూడకుండా పోలీసులు అవమానించడం బాధాకరమన్నారు. తెలంగాణలో ఇదే విధంగా పాలన కొనసాగితే రాబోయే రోజుల్లో ప్రజలే తగినబుద్ధి చెబుతారని హెచ్చరించారు. ఈ సమావేశంలో నాయకులు రాజు, సునీల్, మల్లేష్, శంకర్, మమత, లత, మౌనిక పాల్గొన్నారు.

స్పౌజ్ బదిలీలను చేపట్టాలని ర్యాలీ



నవతెలంగాణ-హనుమకొండ

జిల్లాలో స్పౌజ్ బదిలీలను వెంటనే చేపట్టాలని కోరుతూ ఉపాధ్యాయులు హనుమకొండలో మంగళవారం ర్యాలీ నిర్వహించారు. రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాల కలెక్టరేట్‌ల ఎదుట శాంతియుత ర్యాలీ నిర్వహించాలని రాష్ట్ర స్పౌజ్ ఫోరం ఇచ్చిన పిలుపు మేరకు జిల్లాల్లోను ఉపాధ్యాయులు, కుటుంబ సభ్యులు శాంతియుత ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్ స్పౌజ్ ఉపాధ్యాయులకు ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని, స్పౌజ్ బదిలీలను వెంటనే చేపట్టి కుటుంబాలకు న్యాయం చేయాలని కోరారు. తొలుత ఉపాధ్యాయ, ఉపాధ్యాయినీలు డీఈవోకు వినతిపత్రం అందజేశారు. అనంతరం జిల్లా కలెక్టర్ కార్యాలయం వరకు ర్యాలీగా వెళ్లి కలెక్టర్ కు వినతిపత్రం అందజేశారు.

ఈ కార్య క్రమంలో కందగట్ల సురేష్, వేణుగోపాల్, నేదునూరి శ్రీహరి, శ్రీనివాసస్వామి, హేమలత, గౌసియా, శరత్, రాంగోపాల్ రెడ్డి, హుస్సేన్ తదితరులతో పాటు 150 మంది పాల్గొన్నారు.

ఇంకెంతకాలం దళితులు, మైనార్టీలపై బీజేపీ విద్వేషం

నవతెలంగాణ- వర్ధన్నపేట

ముస్లింలకు వ్యతిరేకంగా విద్వేష ప్రసంగం చేయడం తప్ప తెలంగాణపై బిజెపికి ఎటువంటి విజన్ లేదని ,ఉత్త డైలాగులు ఎన్నాళ్లు చెబుతారు. ఒక్క సారైనా వాస్తవాలు మాట్లాడాలని కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు నరకుడు వెంకటయ్య అన్నారు. మంగళవారం ఆయన పార్టీ నాయకులు ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ తెలంగాణలో ముస్లిం కోటాను రద్దు చేస్తామని కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్‌షా చేవెళ్ల సభలో పేర్కొ న్న విషయం తెలిసిందే. దేశంలో మైనా ర్టీలు, దళితులపై దాడులు చేయడం, వారిని ఇబ్బందులకు గురిచేయడం తప్ప బిజెపికి మరో పని లేదన్నారు. దేశంలో నిరుద్యోగం తారాస్థాయికి చేరిన పట్టిం చుకోకపోగా, దళితులు, ముస్లింలను ఏ విధంగా ఇబ్బందులకు గురిచేయాలని చూస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా నాయకులు రవీందర్ రెడ్డి, వడ్లకొండ ఎల్లగౌడ్, వర్ధన్నపేట మున్సిపల్ వార్డు కౌన్సిలర్ సుధీర్ గౌడ్, బంగారు సదానందం, ఎర్ర శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

ఆక్రమణదారుల చేతుల్లో రైతు సంఘం భవనం

ఆందోళనలో రైతు సంఘం నాయకులు

పోలీస్ అధికారుల చర్యలు ఏమైనట్టు..!



నవతెలంగాణ-వరంగల్

అనేకమంది వ్యాపారస్తులు, రైతులు, ప్రజాప్రతినిధులు ముందుకు వచ్చి సంఘ కార్యాలయ స్థలం భవన నిర్మాణానికి కావలసిన విరాళాలు అందించగా 2015-16లో వరంగల్ నగరంలోని అబ్బనికుంట పరిధిలో రిజిస్టర్ అయినదాదాపు 350 గజాల స్థలాన్ని కొనుగోలు చేసి నిర్మించిన జీప్లస్‌వన్ భవనం ఆక్రమణదారుల చేతుల్లోకి వెళ్లిందని దానిని కబ్జాదారుల కబంధ హస్తాల నుండి కాపాడాలని రైతు సంఘం నాయకులు కోరుతున్నారు.

ఈ భవనాన్ని ఆనాటి తెలంగాణ రైతు సంఘం ప్రధాన కార్యదర్శిగా కొనసాగుతున్న ఓ నాయకుడు తన సమీప బంధువు పేరున 2019న సబ్ రిజిస్టర్ కార్యాలయంలో తప్పుడు పత్రాలను సమర్పించి తెలంగాణ రైతుసంఘంలో ఏలాంటి తీర్మానం లేకుండా విరుద్ధంగా రిజిస్ట్రేషన్ చేశారానే ఆరోపణలు విన వచ్చాయి. ఈ విషయం కమిటీ సభ్యులకు తెలిసి సంబంధిత కార్యాలయం వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయం నందు ఆస్తి మార్పిడి చేయకూడదని, అదేవిధంగా సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయం ఫిర్యాదు చేయగా విధులేని పరిస్థితిలో దాదాపు 6 నెలల తర్వాత ఇట్టి రిజిస్ట్రేషన్ రద్దు చేసుకోవడం జరిగిందని సమాచారం. తెలంగాణ రైతు సంఘం పాలక వర్గంలో ఆనాటి ప్రధాన కార్యదర్శిగా ఉన్న ఓ వ్యక్తి సంఘ బైలాకు విరుద్ధంగా కమిటీకి తెలియకుండా చేస్తున్న తప్పుడు విధానాలను కమిటీ చర్చించి తెలంగాణ రైతు సంఘంలోని తనకున్న అన్ని బాధ్యతలు నుండి తొలగిస్తూ సంఘ పాలకవర్గం తీర్మానించి ఏకగ్రీవంగా ఆమోదించి, సదరు వ్యక్తిని తొలగించిన తర్వాత సంఘ పాలకవర్గంలో తనతో పాటు తన కుటుంబ సభ్యులను తన బంధువులను సంఘ కార్యవర్గంలో చేర్పించి, వరంగల్ సంఘాల రిజిస్ట్రేషన్ అధికారిపై ఆ వ్యక్తి తన పలుకుబడిని ఉపయోగించి సంఘంలో సభ్యులు కానటువంటి 13 మందిని సంఘ బైలాకు విరుద్ధంగా చేర్పించి, సంఘ ఆస్తి కాజేయుటకు ప్రయత్నాలు చేశారనే ఆరోపణలు ఉన్నాయి. అక్రమంగా సంఘ పాలకవర్గంలో చేర్పించిన 13 మందిపై మిల్స్‌కాలనీ పోలీస్‌స్టేషన్లో ఫిర్యాదు చేయగా వీరిపై కేసులు కూడా నమోదు అయినట్టు తెలుస్తోంది.

పోలీసు అధికారులు మాటలు బేఖాతర్..!

తెలంగాణ రైతు సంఘం భవనాన్ని గతంలో ఉన్న సంఘం నాయకుడు కబ్జాకు గురి చేసాడని ఇటీవల పోలీస్ కమిషనర్ దృష్టికి తీసుకు వచ్చి సదరు అధికారిని రైతులు సంప్రదించగా విచారణ చేసి వెంటనే రైతు సంఘం భవనం నుండి కబ్జాదారుడిని ఖాళీ చేయాలని ఆదేశించినప్పటికి ఇప్పటికీ సుమారుగా నాలుగు నెలలు అయినప్పటికీ ఇంతవరకు కాలి చేయకపోవడం శోచనీయమని పలువురు అనుకుంటున్నారు. పోలీస్ అధికారుల మాటలు కూడా బేఖాతర్ చేస్తున్నారని కూడా పలువురు చర్చించుకుంటున్నారు. దీనిపై పోలీసు ఉన్నతాధికారులు చర్యలు చేపట్టినప్పటికీ ఈ తంతు ఇలాగే కొనసాగడం గమనార్హం. ఏది ఏమైనప్పటికీ పోలీసు ఉన్నతాధికారులు ఇప్పటికైనా ఈ విషయమై పూర్తి స్థాయిలో చర్యలు తీసుకుంటారో లేదో వేచి చూడాల్సిందే.

బ్లాక్‌మెయిల్ విధానాన్ని మార్చుకోవాలి :

సోమిరెడ్డి శ్రీనివాస్, రైతు సంఘం అధ్యక్షుడు



రైతు కూలీ సంఘం భవనం కబ్జాకు గురిచేసిన ఒక వ్యక్తి భయభ్రాంతులకు గురి చేస్తున్నాడు. తరచుగా తనకు సంబంధించిన ప్లాట్లు తనకు కాకుండా చేస్తానని బెదిరింపు ధోరణిలలో మధ్య వర్తుల ద్వారా బెదిరిస్తు న్నారు. ఒక వేళ తాను పెట్టిన కేసును విరమించుకోకుంటే అక్రమంగా తనపై కేసులు పెడతానని భయభ్రాంతులకు గురి చేస్తున్నారు.

సాగునీటిరంగంలో విప్లవాత్మకమైన మార్పు



- ప్రతీ ఎకరాకు గోదావరమ్మ పరుగులు
- అసాధ్యమన్నదానిని.. సుసాధ్యం చేసి చూపించాం
- బీజేపీ, కాంగ్రెస్ కుట్రలు చేధించి కేసీఆర్‌కు అండగా ఉండాలి
- రూ. 2 కోట్లతో కార్యకర్తల భరోసా నిధి
- బీఆర్ఎస్ ప్లీనరీలో ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి

నవతెలంగాణ-నర్సంపేట

సాగునీటి రంగంలో విప్లవాత్మకమైన మార్పులను సాధించి ప్రతీఎకరాకు గోదావరమ్మ పరుగులు పట్టించామని ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి అన్నారు. మంగళవారం వ్యవసాయ గ్రేన్ మార్కెట్ లో నిర్వహించిన బీఆర్ఎస్ నర్సంపేట నియోజకవర్గ ప్లీనరీలో ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే మాట్లాడారు. అనేక త్యాగాల ఫలితంగా సీఎం కేసీఆర్ సారథ్యంలో సాధించుకున్న తెలంగాణ రాష్ట్రం దేశంలోనే ముందు వరుసలో నిలిచిందన్నారు. కేసీఆర్, కేటీఆర్, హరీష్‌రావు ఆశీస్సులతో నియోజకవర్గం అన్ని రంగాల్లో అభివద్ధి చేసి నిరూపించామన్నారు. తాను రూపొందించిన ఇరిగేషన్ సర్క్యూట్ వెంట గోదావరమ్మ పరుగులు పెట్టిందన్నారు. ఓ కాంగ్రెస్ నాయకుడు పాఖాలకు గోదావరి జలాలు సాధ్యంకాదని చాలెంజ్ చేశాడని. ఈ నాలుగేండ్లలోనే సుసాధ్యం చేసి రైతుల పాదాలు కడిగామన్నారు. దేవాదుల, ఎస్సారెస్పీ కాల్వల ద్వారా 300ల పైచిలుకు చెరువులను నింపామని తెలిపారు. దాని ఫలితమే నేడు యాసంగిలో 1.25 లక్షల ఎకరాల విస్తీర్ణంలో వరి పంట సాగైందన్నారు. నాడు కాల్వలు తవ్వి కాంట్రాక్టుల పేరిట కోట్లు దండుకున్న చరిత్ర వారిదైతే మాది ప్రతి ఎకరాకు రెండు పంటలకు సాగునీటిని అందించిన ఘనత మాది అన్నారు. రాష్ట్రంలోనే మొట్టమొదటిసారి మాధన్నపేట మినీ ట్యాంక్ బండ్ మంజూరు తీసుకొస్తే ఎమ్మెల్యే గా అనైతికంగా కాంట్రాక్టు దక్కించుకొని పనులు చేయకుండా అభివృద్ధిని అడ్డుకొన్నాడని విమర్శించారు. చెరువులో 'హైవే' వారు తవ్విన గోతులను చూపించి పూడిక తీసినట్టు అడ్డదారిలో రికార్డులు సష్టించి రూ. కోట్లబిల్లులు కాజేసిన ఘనుడని ఆరోపించారు. త్వరలో నేమిగిలిపోయిన మినీ ట్యాంక్ బండ్ పనులను పూర్తి చేస్తామన్నారు. విద్యా,వైద్య రంగాల్లోనూ మునుపెన్నడూ లేని పురోగతిని సాధించగలిగామన్నారు. 250 పడకల ఆసుపత్రి శరవేగంగా నిర్మాణం సాగుతోందని, పల్లె దవాఖానా, బస్తీ దవాఖానా,సబ్ సెంటర్లను ప్రారంభించి అందుబాటులో మెరుగైన వైద్యం అందించ బోతున్నా మన్నారు. ఎస్సీ, ఎస్టీ,బీసీ, మైనార్టీ గురుకులాలు, సైనిక్ స్కూల్ ఏర్పాటు చేసి పేద విద్యార్థులకు విద్యా అవకా శాలను కల్పించామన్నారు. టీ హబ్ డయాగ్నోస్టిక్ సెంటర్ ద్వారా 26రకాల వైద్య పరీక్షలు మరో కొద్ది రోజుల్లోనే అందుబాటులోకి రాబోతోందన్నారు. ఇక సంక్షేమ రంగంలోనూ ముందువరుసలో నిలిచా మని, 1000 ట్రాక్టర్లు, 7వేల పైచిలుకు సబ్సిడీ మో టార్లు ప్రత్యేకంగా రైతులకు పంపిణీ చేశామని గుర్తు చేశారు. త్వరలోనే 10వేల మందికి పీవీసీ పైపులు సబ్సిడపై ఇస్తామన్నారు. ప్రభుత్వం రైతులకు ముందుస్తు పెట్టుబడి తో పాటు అకాల వర్షాలతో ఆపదలో ఉన్న రైతులకు నష్టపరిహారం అందించి ఆదుకున్నామని తెలిపారు. ఇటీవల సీఎం కేసీఆర్ స్వయాన దెబ్బతిన్న పంటలను సందర్శించి రైతులను ఓదార్చారన్నారు. త్వరలోనే 36 వేల మంది రైతులకు రూ.38కోట్లను ప్రత్యేక ప్యాకేజీ ద్వారాప్రభుత్వం నష్టపరిహారం అందజేసుందన్నారు. సీఎం రిలీఫ్ ఫండ్ కింద రూ.60కోట్ల పైగా అందజేశామన్నారు. దళితులకు పైలెట్ ప్రాజెక్టు కింద 10వేల యూనిట్‌ల పాడిగే దెలను పంపిణీ చేశామన్నారు. ఉపాధిహామీ పథకం తీసేందుకు కుట్రలు పన్నుతోందని, 30వేల కోట్ల నిధులను తగ్గించి కూలీలకు పనిదినాలకు దించేసిం దన్నారు. ఈజీఎస్‌ను వ్యవసాయానికి అనుసంధా నం చేయాలని సీఎం కేసీఆర్ అసెంబ్లీ తీర్మానం చేసి కేంద్రానికి పంపితే పట్టించుకున్న దాఖలాలు లేవన్నారు.

నల్ల చట్టాలను వెనక్కి తీసుకొన్నట్టే తీసుకొని అప్రకటితంగా అమలు చేస్తుందని దుయ్యబట్టారు. రైతుల మోటర్లు కు మీటర్లు పెట్టేందుకు కుట్రలు ఎన్ను తోందన్నారు. పండించిన ధాన్యాన్ని కొనుగోలు చేయడం లేదని, గిట్టుబాటు ధర ఇవ్వకుండా రైతులను నిండా ముంచుతుందన్నారు. దేశాన్ని ఆదానీ, అంబానీ లకు కట్టబెట్టడానికి రైతులను వ్యవసాయానికి దూరం చేస్తుందని అన్నారు. దీన్ని వ్యతిరేకించుతూ దేశ వ్యాప్తంగా కేసీఆర్ బీఆర్ఎస్ ను విస్తరించేందుకు సంకల్పించారని తెలిపారు. అనేక రాష్ట్రాల్లో అనూహ్య స్పందన వస్తుందన్నారు.బీజేపీకి వ్యతిరేకంగా సాగేపోరాటంలో ఈ నియోజకవర్గ ప్రజలు అండగా ఉండాల్సిన అవసరం ఉందన్నారు.

ఇటీవల ఇక్కడ మొదలైన ఉత్తర యుద్ధం స్ఫూర్తితో ఈనెల 28 నుంచి రాష్ట్ర వ్యాప్తంగా రగులుకుంటుందన్నారు. ఉపాధిహామీ పథకం వ్యవసాయానికి అనుసంధానం చేయాలనే డిమాండ్ బలంగా విన్పించి కేంద్రం దిగివచ్చే వరకు బీఆర్ఎస్ ఉద్యమించనుందన్నారు.

రూ.2 కోట్ల తో కార్యకర్తల భరోసా నిధి

నియోజకవర్గ బీఆర్ఎస్ కార్యకర్తలను ఆపదలో ఆదుకునేందుకు రూ. 2కోట్లతో భరోసానిధిని ఏర్పాటు చేస్తామని తెలిపారు.ఇందుకోసం తన ఏప్రిల్ నెల వేతనం విరాళంగా ఇస్తున్నట్లు ప్రకటించారు.

ప్లీనరీలో 16 తీర్మానాలు ఆమోదం..

బీఆర్ఎస్ నియోజకవర్గ ప్లీనరీలో 16 తీర్మానాలు ప్రవేశపెట్టారు. వివిధ మండలాల ముఖ్య నాయకులు తీర్మానాలను ప్రవేశపెట్టగా కార్యకర్తల చప్పట్లతో ఆమోదిస్తున్నట్లు ప్రకటించారు. ఈ కార్యక్రమంలో ఓడీసీఎంఎస్ చైర్మన్ గుగులోతు రామస్వామినాయక్, బీఆర్ఎస్ నాయకులు రాయిడి రవీందర్‌రెడ్డి, నల్ల మనోహర్‌రెడ్డి, డాక్టర్ లెక్కల విద్యాసాగర్ రెడ్డి, డాక్టర్ గుండాల మధన్ కుమార్, నీల శ్రీధర్ రావు, బీరం సంజీవరెడ్డి, భానోతు సంగులాల్, చెట్టుపెల్లి మురళీధర్‌రావు, వేములపల్లి ప్రకాష్ రావు, నాగెల్లి వెంకటనారాయణ గౌడ్, గుంటి కిషన్, బుర్రి తిరుపతి, కొమ్ము రమేష్ యాదవ్, ఎంపీపీలు జాటోత్ రమేష్, ఊడ్గుల సునీత ప్రవీణ్, బాధావత్ విజేందర్, మోతె కలమ్మ, జెడ్పీటీసీలు పెద్ది స్వప్న, పత్రినాయక్, బత్తిని సునీత శ్రీనివాస్ , సర్పంచ్ ల ఫోరం అధ్యక్షులు కొడారి రవి, క్లస్టర్ ఇన్చార్జి లు దార్ల రమాదేవి తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ అభివృద్ధి పట్ల బీజేపీ నిర్లక్ష్యం



బొల్లికుంటలో ఇంటింటికి సీపీఐ కార్యక్రమం

సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు తక్కళ్లపల్లి శ్రీనివాసరావు

వతెలంగాణ-మట్టెవాడ

తెలంగాణ అభివృద్ధి పట్ల బీజేపీ నిర్లక్ష్యం వహిస్తున్నదని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు తక్కళ్లపల్లి శ్రీనివాసరావు అన్నారు. మంగళవారం ఖిల్లా వరంగల్ మండలం బొల్లికుంటలో ఇంటింటికి సీపీఐ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా దండు లక్ష్మణ్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో తక్కళ్లప ల్లి శ్రీనివాసరావు మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి పట్ల తీవ్ర వివక్షతను ప్రదర్శిస్తున్నదని, రాష్ట్ర విభజన సమయంలో ఇచ్చిన హామీలను నేటికీ అమలు చేయలేదని అన్నారు. తెలంగాణకు రావలసిన నిధుల ను, ప్రాజెక్టులను కేంద్రం అడ్డుకుంటున్నదన్నారు. మరోవైపు ఎన్నికల సందర్భంగా ప్రధాని మోడీ ఇచ్చిన హామీలను కూడా నెరవేర్చ లేదని అన్నారు. విదేశాల్లో దాచుకున్న అవినీతి సొమ్మును రాబట్టి ప్రతీ పేదవాడి ఖాతాలో రూ. 15 లక్షలు వేస్తామని, అధికారంలోకి వచ్చిన వంద రోజుల్లోనే నిత్యావసర వస్తువుల ధరలను నియంత్రిస్తామని, ఏటా యువతకు రెండు కోట్ల ఉద్యోగాలు కల్పిస్తామని చెప్పారని, కానీ ఏ ఒక్క హామీని నెరవేర్చలేదని అన్నారు.రాష్ట్రంలో బిజెపి నాయకులు తెలంగాణ ప్రజలను మభ్యపెట్టేందుకు పాదయాత్రలు చేపడుతున్నారని అన్నారు. బిజెపి పాలనలో పేదలు మరింత పేదలుగా ధనవంతులు మరింత ధనవంతులు గాని మారిపోయారని, దేశ సంపదను మోడీ కార్పొరేట్ శక్తలకు ధారాదత్తం చేస్తున్నారని విమర్శించారు. ప్రజల సంక్షేమాన్ని విస్మరించి పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరలను పెంచి పేదప్రజల నడ్డి విరుస్తున్నారని అన్నారు. ప్రజా సంక్షేమాన్ని విస్మరించి, ప్రజలపై అధిక భారాలు మోపుతున్న బిజెపి నాయకులకు తెలంగాణలో తిరిగే హక్కు లేదన్నారు. ఈ కార్యక్రమంలో వరంగల్ జిల్లా సీపీఐ కార్యదర్శి మేకల రవి, షేక్ బాష్ మియా, జిల్లా కార్యవర్గ సభ్యులు గన్నారపు రమేష్, గుండె బద్రి, సంగీ ఎలేందర్, జన్ను రవి, పరికిరాల రమేష్, ల్యాదెళ్ల శరత్, టి. రహేలా మస్క సుధీర్ సౌందర్య ,జోసెఫ్,ఎన్ కుమార్, చిట్యాల సువర్ణ తదితరులు పాల్గొన్నారు.

చౌరస్తాలో చలివేంద్రం ప్రారంభం

నవతెలంగాణ-కాజీపేట

వరంగల్ పశ్చిమ నియోజకవర్గం పరిధిలోని కాజీపేట చౌరస్తాలో డీసీసీబీ మాజీ చైర్మన్ జంగా రాఘవరెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన చలివేంద్రాన్ని కాంగ్రెస్ కార్పొరేటర్లు జక్కుల రవీందర్ యాదవ్, విజయ శ్రీ రజాలీలు మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మానవసేవే మాధవసేవ అ ని వేసవిలో ఎండ తీవ్రత అధికంగా ఉండడంతో ప్రజలు బాటసారిలు ప్రయాణికుల దాహార్తిని తీర్చడానికి చలివేంద్రాన్ని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. చలివేంద్రాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో కాంటెస్ట్ కార్పొరేటర్ సందెల విజయ్ కుమార్, నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు కొడిపాక గణేష్, మాజీ కౌన్సిలర్ సుంచు చంద్రయ్య, సీనియర్ నాయకులు బోయినీ కుమార్ యాదవ్, మాచర్ల జయకర్, దొంగల కుమార్, బైరబోయిన రమేష్, గంగుల రాజిరెడ్డి, సుంచూ సుధాకర్, ఇమ్మడి బాబు, డివిజన్ అధ్యక్షులు మహమూద్, మహేందర్ రెడ్డి, యూత్ అధ్యక్షుడు కిషన్, యాసిన్, చిన్న, నర్సింగ్, కట్కూరు రేవంత్, మాస్, సంతోష్, ప్రణయ్, జావిద్, చింటూ పాల్గొన్నారు.

మహిళల ఆరోగ్యం పట్ల జాగ్రత్త వహించాలి

హనుమకొండ కలెక్టర్ సిక్తా పట్నాయక్



నవతెలంగాణ-ఎల్కతుర్తి

మహిళల ఆరోగ్యం పట్ల మరింత శ్రద్ధ వహించాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ అన్నారు. మంగళవారం మండలంలోని గోపాల్ పూర్ పీహెచ్‌సీని ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ ఆరోగ్య మహిళా కార్యక్రమం గురించి అడిగి తెలుసుకున్నారు. ఆరోగ్య మహిళ స్కీంలో రోగులసంఖ్యను పెంచాలని అందుకోసం గ్రామాల్లో ఈ పథకంపై విస్తత ప్రచారం కల్పించాలన్నారు. మహిళల ఆరోగ్య పరీక్షల అనంతరం వచ్చిన రిపోర్టుల ఆధారంగా వారికి మందులతో సలహాలు, సూచనలు చేయాలని మెరుగైన వైద్యం అవసరముంటే జిల్లా కేంద్రంలోని ఆసుపత్రులకు పంపించాలని సూచించారు. మంగళవారం 50మంది మహిళలు మాత్రమే పరీక్షల కోసం రాగా కలెక్టర్ అసంతప్తి వ్యక్తం చేశారు. ఈ సంఖ్యను ఇంకా పెంచాలని చెప్పారు. ఆరోగ్య మహిళా స్కీంలో భాగంగా మహిళలకు 8 రకాల రోగాలకు సంబంధించి ఉచిత పరీక్షలు, మందులను అందించనున్నారని ప్రతీ మంగళవారం ఆరోగ్య మహిళ పరీక్షలు చేస్తారన్నారు. ఈ తనిఖీల్లో కలెక్టర్ వెంట డీఎంహెచ్‌ఓ సాంబశివరావు, డిప్యూటీ డిఎంహెచ్‌వో యాకూబ్ పాషా, ఎంపీడీవో తూర్పాటి సునీత, డాక్టర్ శోభారాణి, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

హమాలీలకు సంక్షేమ బోర్డును ఏర్పాటు చేయాలి

సీఐటీయూ జిల్లా కార్యదర్శి రాగుల రమేష్



నవతెలంగాణ-కాజీపేట

హమాలి కార్మికులకు భవన నిర్మాణ కార్మికుల వలే సంక్షేమ బోర్డ్ ఏర్పాటు చేయాలని కోరుతూ ఏప్రిల్ 29న హైదరాబాద్ లోని రాష్ట్ర లేబర్ కార్యాలయం ముందూ జరిగే ధర్నాలో హమాలీలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఆల్ హమాలి వర్కర్స్ ఫెడరేషన్ రాష్ట్ర కార్యదర్శి,సిఐటియు జిల్లా రాగుల రమేష్ అన్నారు.మంగళవారం మడికొండలో చలో హైదరాబాద్ పోస్టర్లు కరపత్రాలను ఆయన ఆవిష్కరించడం జరిగింది.ఈ సందర్భంగా రాగుల రమేష్ మాట్లాడుతూ హమాలీలకు 50 కేజిలకు మించిన బరువును నిషేధించాలని , పని గంటలు, భద్రత, గుర్తింపు కార్డులు, కనీస వేతనాలు, పిఎఫ్, ఇఎస్ఐ సౌకర్యం, పెన్షన్ వంటి చట్ట బద్ధ హక్కులు కల్పించాలన్నారు, ఐకెపి హమాలీలకు ప్రభుత్వమే బిల్లులు చెల్లించాలని ప్రమాద, ఆరోగ్య భీమా కల్పించాలన్నారు. ప్రభుత్వ గోదాంలో పనిచేసే హమాలీలను 4వ తరగతి ఉద్యోగులు గా గుర్తించి, ఇండ్లు స్థలాలు, డబుల్ బెడ్ రూం ఇల్లు నిర్మంచాలని డిమాండ్ చేశారు.తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా 5లక్షలు మంది వివిధ రకాల ప్రభుత్వ, ప్రైవేట్ పరిశ్రమలలో హమాలీలు పనిచేస్తూ కోట్లాది రూపాయల ఆదాయాన్ని అందిస్తున్నారని, హమాలీల సంక్షేమం కొరకు పాలకులు పట్టనట్లు వ్యవహరిస్తున్నారన్నారు. 50 కేజీలు మించి హమాలీలతో బరువులు మోయావద్దని ఐఎల్వో తీర్మానం చేసినప్పటికీ అదిక బరువులు మోయించటంతో హమాలీలు అనారోగ్యాల పాలై ఆసుపత్రుల చుట్టూ తిరుగుతున్నారన్నారు. ప్రభుత్వ గోదాములలో పనిచేస్తున్న ఎఫ్‌సీఐ, బేవరేజెస్, ఎలక్ట్రిసిటీ, స్టోర్ మార్కెట్లు, సివిల్ సప్లై గోదాములలో పనిచేస్తున్న హమాలీలను 4వ తరగతి ఉద్యోగులుగా గుర్తించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ హమాలి వర్కర్స్ ఫెడరేషన్ సిఐటియు నాయకులు రాజేందర్, ధనంజయ, శ్రీనివాస్, మొగిలి, సతీష్, లింగమూర్తి, వెంకన్న శ్రీనివాస్‌లు పాల్గొన్నారు.

వయోవృద్ధుల ఆరోగ్య రక్షణ చర్యలకై వినతి



నవతెలంగాణ-మట్టెవాడ

ఎండలు ముదరడం తో పాటు ఆకస్మిక వర్షాల వల్ల వయోవృద్ధులు అనారోగ్యం పాలవుతున్నారని వయోవృ ద్ధులకు తగు సూచనలతో పాటు వైద్యసేవలు అందించాలని కోరుతూ మంగళవారం సీనియర్ సిటిజన్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో హనుమకొండ జిల్లా వైద్య అధికారి డాక్టర్ సాంబశివరావును జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయంలో కలిసి వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా సీనియర్ సిటిజన్ వెల్ఫేర్ అసోసియేషన్ నాయకులు మాట్లాడుతూ వయోవద్ధులు ఎండవేడికి గురికాకుండా తగు సూచనలను జాగ్రత్తలు అందించడంతోపాటు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో ఉచితంగా మందులు అందించాలని అన్నారు. వాంతులు, మోషన్స్ అయితే ఓఆర్ఎస్, మందులను పట్టణ ప్రాథమిక కేంద్రాల ద్వారా ముందుగానే వయోవద్ధులకు అందించాలని కోరారు. వేసవిలో వచ్చే రోగాలపై గోడలపై, కరపత్రాలపై అవగాహన కల్పిస్తూ వయోవృద్ధులు, గర్భిణీలు, పిల్లలకు చైతన్యం కలిగించాలని కోరారు. వయోవద్ధులు వేసవిలో బయటికి వెళ్లేటప్పుడు స్వయంగా కొన్ని జాగ్రత్తలు తీసుకోవాలని తప్పని పరిస్థితుల్లో ఎండకు బయటికి వెళ్తే గొడుగులు తీసుకువెళ్లాలని, కాటన్ దుస్తులు ధరించాలని తలకు రుమాలు చుట్టుకోవాలని, ఏదైనా సమస్య ఉంటే 14567 టోల్ ఫ్రీ నెంబర్ కి ఫోన్ చేసి తెలియజేయాలని వయోవద్ధుల వెల్ఫేర్ ట్రస్ట్ సభ్యులు వయోవద్ధులకు సూచించారు. ఈ కార్యక్రమంలో తేరాల యుగేందర్, కార్యదర్శి కోర్నెడ్డి మల్లారెడ్డి, జిల్లా కమిటీ సభ్యులు డాక్టర్ రాజేంద్రప్రసాద్, పిట్టల సాంబయ్య తదితరులు పాల్గొన్నారు.

మలేరియా రహిత జిల్లాగా తీర్చిదిద్దాలి

వరంగల్ డీఎంహెచ్‌వో వెంకటరమణ


నవతెలంగాణ-మట్టెవాడ


వైద్య , మున్సిపల్ సిబ్బంది సంయుక్తంగా పనిచేసి వరంగల్ జిల్లా ను మలేరియా రహిత జిల్లాగా తీర్చిదిద్దాలని వరంగల్ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కాజీపేట వెంకటరమణ అన్నారు. ప్రపంచ మలేరియా దినోత్సవాన్ని పురస్కరించుకొని మంగళవారం వరంగల్ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో ఎస్ఆర్ఆర్ తోట పట్టణ పీహెచ్‌సీలో కీటక జనిత వ్యాధులపై అవగాహన సదస్సు, ర్యాలీ నిర్వహించారు. వైద్యసిబ్బంది, అంగన్‌వాడీ కార్యకర్తలు, మున్సిపల్ సిబ్బంది, డ్వాక్రా మహిళలచే పెద్ద ఎత్తున చేపట్టిన ర్యాలీని డీఎంహెచ్‌వో జెండా ఊపి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మున్సిపల్, వైద్య ఆరోగ్య శాఖ సిబ్బంది సమిష్టి కషితో దోమలను నివారిస్తే మలేరియా నివారణ అవుతుందన్నారు. రానున్న వర్షాకాలన్ని దృష్టిలో ఉంచుకొని ముందస్తు దోమల నివారణ చర్యలు చేపట్టాలని సూచించారు.

జోనల్ మలేరియా అధికారి డాక్టర్ సునీల్, ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ చల్లా మధుసూదన్‌లు మాట్లాడుతూ వరల్డ్ హెల్త్ ఆర్గనైజేషన్ పిలుపుమేరకు నూతన ఆవిష్కరణలతో 2030 సంపవత్సరం వరకు భారతదేశాన్ని జీరో మలేరియా దిశగా తీసుకుపోయే విధంగా కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏడి నాగయ్య, బయాలజిస్ట్ మాధవరెడ్డి, స్థానిక కార్పొరేటర్ పల్లం పద్మ, స్థానిక వైద్యాధికారి డాక్టర్ అనిత, డిప్యూటీ డెమో అనిల్ కుమార్,ఇన్చార్జి ఏఎంఓ మాడిశెట్టి శ్రీనివాస్, హెచ్‌ఈవోలు అజయ్, సోమయ్య, సూపర్వైజర్లు పాలకుర్తి సదానందం, మధుకర్, హెల్త్ అసిస్టెంట్లు, సీఈవో మోహన్ రావు, స్థానిక వైద్య, మున్సిపల్ సిబ్బంది, ఆశా కార్యకర్తలు, అంగన్‌వాడీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.









ఆర్టీసీ సేవలను వినియోగించుకోండి

తొర్రూరు డిపో మేనేజర్ కే.పరిమళ



నవతెలంగాణ-తొర్రూరు

శుభకార్యాలకు, వివిధ అవసరాలకు 10 శాతం రాయితీపై ఆర్టీసీ బస్సులు ఉపయోగించుకోవాలని డిపో మేనేజర్ కే.పరిమళ మంగళవారం ఒక ప్రకటనలో డిపో పరిధిలోని ప్రజలను కోరారు. పెళ్లిళ్ల, శుభకార్యాలకు, విహారయాత్రలకు, తీర్థయాత్రలకు అద్దె ప్రాతిపదికన అన్ని రకాల బస్సులపై 10 శాతం రాయితీతో అద్దెకు ఇవ్వబడుతుందని ఆమె తెలిపారు. ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. పూర్తి వివరాలకు 7032182456, 9989148206 నెంబర్లకు సంప్రదించాలన్నారు.

దెబ్బతిన్న పంటలను పరిశీలించిన బొజ్జపల్లి



నవతెలంగాణ-లింగాలఘనపురం

మండలంలోని మాణిక్యపురం గ్రామంలో కిసాన్ మోర్చా అధ్యక్షులు సోమిడి వెంకట్ రెడ్డి ఆధ్వర్యంలో అకాల వర్షాలు వడగండ్ల వర్షాల వల్ల దెబ్బతిన్న పంటలను మాజీ ఎమ్మెల్యే బొజ్జపల్లి రాజయ్య తనయుడు బీజేపీ రాష్ట్ర నాయకులు బొజ్జపల్లి సుభాష్ మంగళవారంసందర్శించి పరిశీలించారు. ఈ కార్యక్రమంలో కిసాన్ మోర్చ మండల రాగం బాలరాజు, ఓబీసీమోర్చ మండల అధ్యక్షులు సతీష్, యువమోర్చ నియోజకవర్గ కన్వీనర్ దూసరి విజయ్ కుమార్ గౌడ్, గ్రామ శాఖ బండ ఆంజనేయులు, ఓబీసీ మోర్చ హనుమకొండ జిల్లా ప్రధాన కార్యదర్శి గాజుల సంపత్ కుమార్ గ్రామ రైతులు ఉన్నారు.

డబ్బులు కట్టించుకున్నారు... పనులు చేయడం లేదు...



నవతెలంగాణ-బచ్చన్నపేట

గూడు కోసం ప్లాట్ కొంటే ఆ ప్లాట్‌లో ఇల్లు కట్టుకుందామని అనుకుంటే ఆ ఇంటి నిర్మాణాలకు ఆ పర్మిషన్ ఈ పర్మిషన్ అని తిప్పుకోవడంతో పాటు కరెంటు మీటర్ కోసం కూడా దరఖాస్తు చేసుకుంటే మీ ప్లాటుకు కరెంటు రావాలంటే స్తంభాలు వేయాలి... స్తంభాలు వేయాలంటే స్తంభాలకు ఎస్టిమేట్ ద్వారా ప్రభుత్వానికి డబ్బులు చెల్లించాలని కరెంటు అధికారులు చెప్పగా ఆ ఎస్టిమేట్ ద్వారా ప్రభుత్వానికి బిల్లు చెల్లించినప్పటికీ ఇగ చేస్తాం... అగ చేస్తాం ... అనుకుంటూ నెలలు జరిపి సంబంధిత కాంట్రాక్టర్‌కు చెప్పగా ఆ కాంట్రాక్టర్ నామమాత్రపు పనులు చేసి రెండు స్తంభాలు వేయగా ఆ రెండు స్తంభాలకు సపోర్టుగా వేరే స్తంభం వేయాల్సి ఉండగా మధ్యలోనే విడిచిపెట్టి రేపు వస్తాం... మాపు వస్తాం... అంటూ తిప్పుతూ ఇబ్బందులకు గురి చేస్తున్నాడని సంబంధిత బాధితుడు నరసింహారెడ్డి వాపోయాడు. వేసిన స్తంభాలు కూడా నామమాత్రపు పనులు చేయడంతో రెండు రోజుల క్రితం కురిసిన వర్షానికి స్తంభం పూర్తిగా ఒరిగిన సంఘటన మండల కేంద్రంలోని సాక్షాత్తు ఎంపీడీవో కార్యాలయం ఎదురుగానే చోటు చేసుకోవడం విడ్డూరంగా కనిపించింది. మండల కేంద్రంలోని బీడీ కాలనీ నుండి చౌరస్తాకు వెళ్లే పాత లైన్ వైర్ల పైనే ఈ స్తంభం ఒరగడంతో ఎప్పుడు ఏ ప్రమాదం చోటు చేసుకుంటుందోనని గ్రామస్తులు ఆందోళన చెందుతున్నారు.

నష్టపోయిన ప్రతీ రైతును ఆదుకుంటాం

పంటలను పరిశీలించిన ఎమ్మెల్యే ముత్తిరెడ్డి



నవతెలంగాణ-నర్మెట్ట

నష్టపోయిన ప్రతి రైతును ఆదుకొని ఎకరాకు నష్టరిహారాన్ని అందిస్తామని జనగామ ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరి రెడ్డి అన్నారు. మంగళవారం నర్మేట్ట మండలంలోని కన్నెబోయిన గూడెం గ్రామంలో సోమవారం రాత్రి కురిసిన వడగండ్ల వానకు దెబ్బతిన్న పంటను సర్పంచ్ కంతి హేమలతతో కలిసి రైతులు లక్ష్మీనారాయణ, రాజయ్యల పంటపొలాలను జనగామ ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డిపరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అకాల వర్షానికి పంట నష్టపోవడం చాలా బాధకరమని, రైతులు ఎవ్వరు కూడా అధైర్య పడవద్దని, జరిగిన నష్టాన్ని తప్పకుండా సీఎం కేసీఆర్ దృష్టికి తీసుకెళ్లి నష్టపరిహారం వచ్చేలా కృషి చేస్తానని తెలిపారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం రైతులకు నష్ట పరిహారాన్ని ప్రకటించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నర్మేట్ట మండల ఎంపీపీ తేజావత్ గోవర్ధన్ నాయక్, బీఆర్ఎస్ పార్టీ నర్మేట్ట-తరీగొప్పుల మండలాల కన్వీనర్ పెద్ది రాజిరెడ్డి, నర్మేట్ట మండల అధ్యక్షులు చింతకింది సురేష్, వైస్ ఎంపీపీ మంకేన ఆగిరెడ్డి, మండల నాయకులు ఇట్టబోయిన రమేష్, గ్రామ వార్డు సభ్యులు, ఎమ్మార్వో శ్రీనివాస్, మండల వ్యవసాయ అధికారి డి.సంతోషి, పార్టీ నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి

నియోజక వర్గ కిసాన్ కో-ఆర్డినేటర్ జంగిటి నరేష్

నవతెలంగాణ-బచ్చన్నపేట

మండలంలోని నారాయణపూర్ గ్రామంలో రెండు రోజుల క్రితం అకాల వర్షంతో పంటలు నష్టపోయిన రైతులను నియోజక వర్గ కిసాన్ కో ఆర్డినేటర్ జంగిటి నరేష్ కలిసి పంట నష్టం వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడుతూ నిన్న మొన్న కురిసిన వడగళ్ళ వానకు కొన్ని వేల ఎకరాలలో చేతికొచ్చిన వరి పంట, మామిడి తోటలు నేల నేలపాలయ్యాయి అని అన్నారు. ఆరు గాలం కష్టపడి పండించిన పంట నాశనమవుతుంటే రక్షించు కోలేక రైతులు విలవిలలాడుతున్నారని, వడగళ్ల వర్షానికి రేపో మాపో చేతికి వచ్చిన వరి పంట కోతలు మొదలు పెడుదామనుకున్న దశలో రైతుల పాలిట వడగళ్ళ వర్షం శాపంగా మారిందన్నారు. అధికారులు సర్వేలు అంటూ కాలక్షేపం చేయకుండా వారి వద్ద ఇప్పటికే పంటల వివరాలు ఉంటాయని, వాటి ఆధారంగా నష్టపోయిన పంటల వివరాలను అధికారులు వెంటనే గుర్తించి ఎకరానికి 50వేల రూపాయలు నష్టపరిహారం అందించాలని కోరారు.

పంట నష్టపోయిన రైతులకు నష్టపరిహారం చెల్లించాలి

మాజీ ఎమ్మెల్యే కొమ్మూరి ప్రతాప్ రెడ్డి



నవతెలంగాణ-బచ్చన్నపేట

మండలంలో సోమవారం రాత్రి కురిసిన వర్షాలకు కేశిరెడ్డిపల్లి, కొడవటూర్, లక్ష్మపూర్, బండనాగరం, కట్కూరు, గ్రామ రైతులను కలిసి వారి పంటపొలాలు పరిశీలించి వారికి నష్టపరిహారం అందే వరకు వారికి అండగా ఉంటామని మాజీ ఎమ్మెల్యే కొమ్మూరు ప్రతాప్ రెడ్డి హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అధికారులు సర్వేలు అంటూ కాలక్షేపం చేయకుండా బాధిత రైతులకు వెంటనే నష్టపరిహారం అందించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రస్తుత ఎమ్మెల్యే స్థానికేతరుడు కాబట్టే ఇక్కడ ప్రజల గురించి రైతుల శ్రేయస్సు గురించి పట్టించుకోవడం లేదన్నారు. ప్రభుత్వానికి కూడా రైతులు ధర్నా చేసిన కూడా సరైన హామీ సమాచారం అందించడంలో లోపం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీలు నల్లగొని పుష్ప బాలకిషన్, చల్లా సురేందర్ రెడ్డి, గాలి కృష్ణ, రామ్మోహన్ రెడ్డి, మోహన్ రెడ్డి,కరుణాకర్,కొడవటూర్ మల్లం శ్రీను, గంగం రామిరెడ్డి,బంధనాగరం నాయకులు కరుణాకర్ రెడ్డి, కుమ్మరి సత్తయ్యదర్శన్ రెడ్డి, కరుణాకర్, లక్ష్మపూర్ గ్రామశాఖ అధ్యక్షుడు నూకల భూపాల్ రెడ్డి, నర్సిరెడ్డి, నూకల సోమిరెడ్డి, కట్కూరు నాయకులు చింతల బాలయ్య, మాజీ సర్పంచ్ ఓజాలు, నర్సింహులు,తదితరులు పాల్గొన్నారు.

దాహార్తిని తీర్చేందుకే చలివేంద్రం : డీఎస్పీ రఘు



నవతెలంగాణ-తొర్రూరు

ప్రజల, ప్రయాణికుల, ఈ ప్రాంత చిరు వ్యాపారుల దాహార్తిని తీర్చేందుకే చలివేంద్రాన్ని ఏర్పాటు చేసినట్లు తొర్రూరు డిఎస్పి ఏ.రఘు తెలిపారు. మంగళవారం స్థానిక బస్టాండ్, పోలీస్ కంట్రోల్ రూమ్ వద్ద తొర్రూర్ పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రంను డిఎస్‌పి రఘు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతీ ఒక్కరికీ చలివేంద్రం ఎంతో ఉపయోగకరంగా ఉంటుందన్నారు. చలివేంద్రం వద్ద నేరాలపై ప్రజలను అప్రమత్తం చేసే విధంగా బ్యానర్లు ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో సీఐ సత్యనారాయణ, ఎస్ఐలు సతీష్, లింగారెడ్డి, రాంజీ నాయక్ పాల్గొన్నారు.

కొనుగోలు కేంద్రాలను పరిశీలించిన కాంగ్రెస్ నాయకులు



నవతెలంగాణ-కొడకండ్ల

మండలంలోని ఎఫ్ఎస్‌సిఎస్ మహిళా సంఘాల ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను మండలంలోని రంగాపురం గ్రామంలో కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు సురేష్ నాయక్ ఆధ్వర్యంలో తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొనుగోలు కేంద్రాల్లో రైతులు ధాన్యం పోసి 15 రోజులు దాటిన నేటికీ కాంటాలు నిర్వహించడం లేదని వెంటనే ప్రభుత్వం స్పందించి కాంట్రాక్ట్ నిర్వహించాలని డిమాండ్ చేశారు. తుఫాను ప్రభావం వల్ల ఇంతకుముందే రైతులు వడగండ్ల వానకు సగం పంట దెబ్బతినగా వరి కోసుకొని కొనుగోలు కేంద్రాల వద్ద వరి ధాన్యం పోసి 15 రోజులు దాటిన కొనుగోలు చేయకపోవడంతో మళ్లీ వర్షాలు వస్తే రైతు తీవ్రంగా నష్టపోయే ప్రమాదం ఉందని వెంటనే ప్రభుత్వ అధికారులు త్వరితగతిన చర్యలు చేపట్టి కాంట్రాక్ట్ నిర్వహించే కార్యక్రమం చేపట్టాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లానాయకులు సోమ నరసయ్య పట్టణ అధ్యక్షుడు రవీందర్, ఎస్టీ సెల్ అధ్యక్షులు రావుల నాయక్, ఎస్సీ సెల్ అధ్యక్షుడు బిక్షపతి, కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ప్రతీ ఇంటికీ సంక్షేమ ఫలాలు

మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు



నవతెలంగాణ-పాలకుర్తి

అభివృద్ధి, సంక్షేమంలో తెలంగాణ రాష్ట్రం దేశానికే ఆదర్శంగా నిలిచిందని రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు అన్నారు. బిఆర్ఎస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకల్లో భాగంగా మంగళవారం మండల కేంద్రంలో బిఆర్ఎస్ కార్యాలయంలో ఆ పార్టీ మండల అధ్యక్షుడు పసునూరి నవీన్‌తోపాటు మండలంలోని బిఆర్ఎస్ గ్రామ పార్టీ అధ్యక్షులు బిఆర్ఎస్ జండాను ఆవిష్కరించారు. ఆవిర్భావ వేడుకలకు ముఖ్య అతిథిగా పాల్గొన్న మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ తెలంగాణలోని ప్రతి పల్లెలో జరుగుతున్న అభివృద్ధి పట్ల కేంద్రం గ్రామీణ అభివృద్ధి శాఖకు అనేక అవార్డులు అందజేసిందని తెలిపారు. 9ఏళ్ల బిఆర్ఎస్ పాలనలో రాష్ట్రంలోని ప్రతి ఇంటికి సంక్షేమ ఫలాలు అందాయన్నారు. కొట్లాడి సాధించుకున్న తెలంగాణలో ప్రతి కార్యకర్త గులాబీ జెండాను భుజానికి ఎత్తుకొని నేటి వరకు పార్టీ పటిష్టత కోసం కృషి చేస్తున్నారని తెలిపారు. ప్రతి కార్యకర్తను కంటికి రెప్పలా కాపాడుకుంటానని, గ్రామాల్లో కాంగ్రెస్, బిజెపిల అసత్య ఆరోపణలను కార్యకర్తలు ఖండించాలని పిలుపునిచ్చారు. బిఆర్ఎస్ ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి సంక్షేమాన్ని చూసి కాంగ్రెస్, బిజెపిలు జీర్ణించుకోవడం లేదని ఆరోపించారు. మతం పేరుతో బిజెపి రాజకీయం చేస్తుందని, మత విద్వేషాలను రెచ్చగొట్టేందుకే బిజెపి కుట్రచేస్తుందని విమర్శించారు. సీఎం కేసీఆర్ సహకారంతో పాలకుర్తి ప్రాంతాన్ని టూరిజం హబ్‌గా అభివృద్ధి చేస్తున్నానని, పాలకుర్తి, వల్మిడి,బొమ్మెర గ్రామాలను పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేస్తున్నానని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ నల్ల నాగిరెడ్డి, జడ్పీ ఫ్లోర్‌లీడర్ పుస్కూరి శ్రీనివాస రావు, జిల్లా కో ఆప్షన్ సభ్యులు ఎండి మదర్, రైతు బంధు సమితి మండల కోఆర్డినేటర్ వీరమనేని యాకాంతరావు, రైతుబంధు సమితి జిల్లా డైరెక్టర్ జరుపుల బాలు నాయక్, ఐలమ్మ మార్కెట్ కమిటీ చైర్మన్ ముస్కు రాంబాబు, మండల కోఆప్షన్ సభ్యులు ఎండి సర్వర్ ఖాన్, మండల ప్రధాన కార్యదర్శి మాచర్ల ఎల్లయ్య, కొడకండ్ల మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ఎర్రబెల్లి రాఘవరావు, ముదిరాజ్ మహాసభ నియోజకవర్గ ఇన్చార్జి చిక్కుడు రాములు, బిఆర్ఎస్ యువజన విభాగం రాష్ట్ర నాయకులు డాక్టర్ మేడారపు సుధాకర్, మాజీ ఎంపీపీ భూక్య దల్జిత్ కౌర్, వెలమ సంక్షేమ సంఘం ఉమ్మడి జిల్లా డైరెక్టర్ వీరమనేని సోమేశ్వర్‌రావు, నాయకులు బోనగిరి కృష్ణమూర్తి, సలేంద్ర సోమన్న, పాము శ్రీనివాస్, మారుజోడు సంతోష్, కమ్మగాని నాగన్న గౌడ్, పాము శ్రీనివాస్, ధారావత్ యాకూబ్ నాయక్, గిలకత్తుల సుధాకర్ గౌడ్ ఎంపీటీసీలు, సర్పంచులు పాల్గొన్నారు.

మోడీ ప్రభుత్వంపై పోరాటాలకు సిద్ధం కావాలి

సీపీఎం మండల కార్యదర్శి ఎండీ యాకూబ్



నవతెలంగాణ-తొర్రూరు

24 గంటల పనిదినాలకు వ్యతిరేకంగా పని గంటలను తగ్గించాలనే నినాదంతో చికాగో నగరంలో మొదలైన ఉద్యమంలో అమరులైన అమరవీరుల స్పూర్తితో మోడీ ప్రభుత్వంపై పోరాటాలకు సిద్ధం కావాలని సీపీఐ(ఎం) మండల కార్యదర్శి మహమ్మద్ యాకూబ్ పిలుపునిచ్చారు. మంగళవారం తొర్రూరు డివిజన్ కేంద్రంలోని ప్రజాసంఘాల కార్యాలయంలో ప్రజా సంఘాలు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎండీ యాకూబ్ మాట్లాడుతూ ప్రపంచ కార్మికులారా ఏకంకండి అనే నినాదంతో మొదలై పని గంటలు తగ్గించాలని చేసే పోరాటంలో వేలాదిమంది కార్మికులు అమరులైన త్యాగాలను గుర్తు చేసుకోవడానికి ప్రతి సంవత్సరం మేడేను జరుపుకుంటామన్నారు. దేశంలో బిజెపి మోడీ ప్రభుత్వం మనువాద సిద్ధాంతాన్ని ముందుకు తీసుకొచ్చి ప్రశ్నించే గొంతుల మీద కార్మికులు, కర్షకులు, రైతాంగం, కూలీలు, ఎస్సీ ఎస్టీలు, పేద వర్గాల హక్కుల మీద దాడులు, దౌర్జన్యాలు చేస్తున్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఆగడాలను అరికట్టడం కోసం మేడే స్పూర్తితో ఉద్యమించాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలు ఏ ఒక్కటి నెరవేర్చకుండా ప్రజలను మోసం చేస్తున్నారని దుయ్యబట్టారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పేద మధ్యతరగతి ప్రజలను మరింత పేదరికంలోకి నెట్టివేస్తూ నియంత పాలన కొనసాగిస్తున్నాయని విమర్శించారు. మతతత్వ మోడీ ప్రభుత్వం, గడీల పాలన కొనసాగిస్తున్న కెసిఆర్ ప్రభుత్వాలకు చరమగీతం పాడే రోజులు దగ్గర పడ్డాయని అన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) పార్టీ సీనియర్ నాయకులు తాళ్ల వెంకటేశ్వర్లు, సిఐటియు మండల కార్యదర్శి జమ్ముల శ్రీనివాస్, రజక వృత్తిదారుల సంఘం జిల్లా కన్వీనర్ పున్నం సారయ్య, తొర్రూరు మండల అధ్యక్షులు నిమ్మల సోమయ్య తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ పాలనలోనే అభివృద్ధి : ఎంపీ మాలోత్ కవిత



నవతెలంగాణ-మహబూబాబాద్

అభివృద్ధి అంటే బీఆర్ఎస్ అని, ప్రభుత్వాలను ప్రజలకు అందుబాటులో తెచ్చిన ఘనత ముఖ్యమంత్రి కేసీఆర్‌దే అని బీఆర్ఎస్ ప్రభుత్వం అన్ని వర్గాల ప్రజలకు అందుబాటులో ఉంటుందని ఎంపీ, జిల్లా పార్టీ అధ్యక్షురాలు మాలోతు కవిత అన్నారు. మంగళవారం మానుకోటలో ఆర్తి గార్డెన్లో భారస ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా మహబూబాబాద్ నియోజకవర్గ కేంద్రంలో నిర్వహించిన ప్లీనరీ సమావేశంలో మాలోత్ కవిత, ఎమ్మెల్యే బానోత్ శంకర్ నాయక్ మాట్లాడారు. బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన మొదటి రోజు నుండి నిష్పక్షపాత ధోరణి అవలంభిస్తూ పేద మధ్య తరగతి కుటుంబాలకు బాసటగా నిలుస్తోంది అని చెప్పారు. తాండలను గ్రామ పంచాయితులుగా చేసి గిరిజనులు ఆత్మ గౌరవంతో బ్రతికేల చేసారని, స్వయం పరిపాలన అందుబాటుకోకి వచ్చిందని గుర్తు చేశారు. ఈరోజు ప్రతి జిల్లాకు ఒక అద్భుతమైన కలెక్టర్ కార్యాలయం, పరిపాలన సులభతరం అయ్యేలా చేసి ప్రజలకు ప్రభుత్వ అధికారులు కార్యాలయాల చుట్టూ తిరిగే కాలానికి స్వస్తి పలికారని చెప్పారు. అన్నదాతలకు అండగా నిలుస్తూ, కాళేశ్వరం ప్రాజెక్ట్ కట్టి దండగ అన్న వ్యవసాయాన్ని పండగల చేశారని చెప్పారు. మానుకోటలో మరోసారి గులాబీ జెండా ఎగరడం ఖాయమన్నారు. నిన్న హైదరాబాద్‌కి అమిత్ షా వచ్చి ఏమీ చేశాడు, వచ్చి రాణి భాషలో కేసీఆర్ వారి కుటుంబసభ్యులను ఉదేశించి కుట్రపూరితంగా విమర్శలు చేయడం తప్ప, మన తెలంగాణకి చేసింది ఏమి లేదని అన్నారు. కేంద్ర ప్రభుత్వం ఇటీవల జాతీయ స్థాయిలో వివిధ అంశాల్లో దాదాపుగా 2.5 లక్షల గ్రామాలు 46 విభాగాల్లో పోటీపడగ మన తెలంగాణ రాష్ట్రంలో గ్రామాలను 13 అవార్డులు వరించిన విషయాన్ని గుర్తు చేసి, కేంద్ర ప్రభుత్వం అంధత్వంతో బాధపడుతున్నాయని ఎద్దేవా చేశారు. ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం నిర్మించిన మెడికల్ కాలేజ్ ప్రారంభమై 150 మంది వైద్య విద్యార్థులతో తరగతులు ప్రారంభమవడం ఎంతో సంతోషంగా గర్వంగాఉందని చెప్పారు. ఈ కార్యక్రమంలో జడ్పీ చైర్మన్ ఆంగోతి బింధు, టిఆర్ఎస్ ముఖ్య నాయకులు మర్నేని వెంకన్న భరత్ కుమార్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ రాం మోహన్ రెడ్డి, జిల్లా రైతు కో ఆర్డినెటర్ బాలాజీ నాయక్, బీఆర్ఎస్ నాయకులు పర్కాల శ్రీనివాస్ రెడ్డి, జడ్పీ కో ఆప్షన్ మహబూబ్ పాషా, పట్టణ అధ్యక్షులు గద్దె రవి, యువజన నాయకులు యల్లా మురళీధర్ రెడ్డి, నియోజకవర్గ ఎంపీపీలు, జడ్పీటీసీలు, సర్పంచ్‌లు పార్టీ అధ్యక్షులు పాల్గొన్నారు.

29న వాహనాల బహిరంగ వేలం

నవతెలంగాణ-మహబూబాబాద్

మహబూబాబాద్ జిల్లాలోని వివిధ పోలీస్ స్టేషన్ల పరిధిలో వదిలిపెట్టిన (పట్టుబడి తీసుకొని వెళ్ళకుండా)ఉన్న స్క్రాప్ రోడ్ వర్త్ (61) వాహనాలు జిల్లా పోలీస్ కార్యాలయంలో 29వ తేదీన మధ్యాహ్నం 2:30లకు బహిరంగ వేలం కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని మహబూబాబాద్ జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ ప్రకటనలో తెలిపారు. మహబూబాబాద్ జిల్లా పరిధిలో అన్నోన్ ప్రాపర్టీ కింద నమోదైన 61 వాహనాలను పోలీస్ హెడ్ క్వార్టర్లో భద్రపరచినట్లు జిల్లా ఎస్పీ తెలియచేయడం జరిగింది. జిల్లా ఎస్పీ కమిటీ అధికారుల సమక్షంలో వేలం వేయడం జరుగుతుందన్నారు. ఇతర వివరాలకు 9441037994/ 9492922964 నంబర్‌లను సంప్రదించాలన్నారు.

రౌడీ షీటర్లకు కౌన్సిలింగ్



నవతెలంగాణ-గూడూరు

గూడూరు పోలీస్ స్టేషన్ పరిధిలోని 8 మంది రౌడీ షీటర్లకు మంగళవారం పోలీస్ స్టేషన్లో ఎస్ఐ రానా ప్రతాప్ కౌన్సిలింగ్ ఇచ్చారు. వారి యొక్క ప్రవర్తనా గురించి ఆరా తీశారు. వారు మంచి నడవడికతో నడుచుకోవాలని లేనిచో వారి పై పిడి ఆక్ట్ కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. మరల తిరిగి కేసులలో ఇన్వాల్వ్ అయితే వారి పై చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు.

కొనుగోలు చేసిన ధాన్యాన్ని మిల్లుకు తరలించాలి



నవతెలంగాణ-నర్మెట్ట

కొనుగోలు తీసిన ధాన్యాన్ని వెంట వెంటనే మిల్లుకు తరలించాలని జనగామ అడిషనల్ కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్ అన్నారు. మంగళవారం నర్మెట్ట మండలంలోని హన్మంతపూర్ గ్రామంలో ఐకేపీ కొనుగోలు కేంద్రాన్ని సందర్శించారు. ఆయన మాట్లాడుతూ రానున్న రెండు రోజుల పాటు వర్షాలు ఉన్నావి కావున రైతులు కోసిన ధాన్యాన్ని కాపాడుకోవాలని అన్నారు. గ్రామ వ్యవసాయ అధికారులు టోకెన్‌లు ఇవ్వాలని సూచించారు. ఈకార్యక్రమంలో డీసిఎస్ఓ రోజా రాణి, డీఎం సంధ్యారాణి, ఎంపిడివో ఖాజా మొహనుద్దీన్, సీసీలు యాదగిరి, కవిత, రెవెన్యూ సిబ్బంది, కొనుగోలు కమిటీ సభ్యులు రైతులు పాల్గొన్నారు.

అకాల వడగళ్ల వానతో రైతాంగం ఆగమాగం



నవతెలంగాణ-లింగాలఘనపురం

అకాల వడగళ్ల వర్షాలతో అన్నదాతలు ఆగమాగమై ఆందోళన చెందుతున్నారు. ఆరుగాలం కష్టపడి సాగు చేసిన పంటలు చేతికి వచ్చే దశలో ప్రకృతి కన్నెర్ర చేయడంతో పంటలన్నీ నేలపాలయ్యాయి. మంగళవారం రాత్రి కురిసిన భారీ వడగళ్ల వానలకు వరి పంటలు, మామిడితోటలు నేలరాలాయి. మండలంలోని మంతోనిగూడెం, కళ్లెం, మాణిక్యపురం లింగాల గణపురం గ్రామాలలో వ్యవసాయ శాఖ అధికారి వెంకటేశ్వర్లు, తహశీల్దార్ అంజయ్య బృందం పంట నష్టంకు సంబంధించి వరి పంటలను పరిశీలించడం జరిగినది. 500 ఎకరాలలో వడ్లు రాలినట్లుగా గుర్తించడం జరిగింది. రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు.

నష్టపోయిన రైతులను ఆదుకోవాలి : కొమ్మూరి



నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్

అకాల వర్షంతో నష్టపోయిన రైతులను ఆదుకోవాలని, వారికి తగిన నష్టపరి హారం చెల్లించాలని డిమాండ్ చేస్తూ రైతులతో కలిసి మాజీ శాసన సభ్యులు, పిసిసి సభ్యులు కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి మంగళవారం వడ్లకొండలో మెయిన్ రోడ్డుపై ధర్నా చేశారు. రెండు మూడు రోజులుగా జనగామ మండలంలోని వివిధ గ్రామాల్లో కురిసిన వడగండ్ల వర్షానికి వరి, మామిడి తోటలకు విపరీతమైన నష్టం జరిగింది. సోమవారం రాత్రి కురిసిన వడగండ్లకు వెంకిర్యాల, గానుగుపహాడ్, అడవికేశ్వాపూర్ గ్రామాల్లో విపరీతమైన పంట నష్టం వాటిల్లింది. వెంకిర్యాల గ్రామంలో గింజ లేకుండా వరి పంట నేల రాలింది. మేకలు, జీవాలు రాళ్ల వానకు మృతి చెందాయి.బాధితులు లబోదిబోమంటూ ఆపన్న హస్తం కోసం ఎదురు చూస్తున్నారు. సర్వేల పేరుతో కాలయాపన చేయకుండా ప్రభుత్వం ఎకరానికి రూ.50 వేల చొప్పున పరిహారం చెల్లించాలని కొమ్మూరి డిమాండ్ చేశారు. వెంకిర్యాలలో కీర్తి శ్రీనుకు చెందిన గొర్రెలు, మేకలు పిడుగు పాటుకు గురై చనిపోయినందున వాటికి నష్టపరిహారం ఇప్పించాలని పశు సంవర్ధక శాఖ జె.డి. మనోహర్‌రావు, ఎడి నర్సింహాలను ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో చీటాకో డూర్ పిఎసిఎస్ డైరెక్టర్ వంగాల మల్లారెడ్డి, జిల్లేల సిద్దారెడ్డి, కిసాన్ సెల్ అధ్యక్షు లు మోటు శ్రీనివాస్, జాయ మల్లేశ్, నర్సిరెడ్డి, దాసరి శేఖర్, నాగంపల్లి శ్రీనివాస్, రాగుల శ్రీనివాస్, హర్షద్, దాసరి క్రాంతి పాల్గొన్నారు.

ఉపేందర్ కుటుంబానికి న్యాయం చేయాలని ధర్నా



నవతెలంగాణ-గార్ల

మండలంలోని పోచారం-బాలాజీతండ పరిసర ప్రాంతాలలో విద్యుత్ మరమ్మత్తులు చేస్తూ మృతి చెందిన ఒప్పంద కార్మికుడు వాంకుడోత్ ఉపేందర్ కుటుంబానికి ఎక్స్‌గ్రేషియా చెల్లించాలని కుటుంబసభ్యులు, బంధువులు,అఖిలపక్ష నాయకులు డిమాండ్ చేశారు. ఉపేందర్ మృతదేహంతో మంగళవారం సబ్‌స్టేషను ఎదుట ప్రధాన రహదారి పై బైటాయించి సుమారుగా 5 గంటల పాటు ఆందోళన నిర్వహించారు. ఉన్నతాధికారులు వచ్చి ఉపేందర్ కుటుంబానికి యాభై లక్షల రూపాయలు ఎక్స్‌గ్రేషియాతో పాటు,కుటుంబంలో ఒకరికి ఉద్యోగం,డబుల్‌బెడ్ రూం ఇళ్లు ఇవ్వాలని ఆందోళనకారులు డిమాండ్ చేశారు. ఉమ్మడి వరంగల్ ఎస్ఈ జె.నరేష్, డిఈ విజయ్‌లు ఆందోళనకారులు, కుటుంబ సభ్యులు, గ్రామస్తులతో చర్చించి శాఖ పరంగా 5లక్షలు, ఇన్సూరెన్స్ 10, ఇపిఎఫ్ ఇన్సూరెన్స్ 10 లక్షలు, డబుల్ బెడ్ రూం, కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇచ్చే హామి ఇవ్వడంతో ఆందోళన విరమించారు. ఎలాంటి ఉద్రిక్తత పరిస్థితులు తలెత్తకుండా గార్ల-బయ్యారం సిఐ బాలాజీ, గార్ల, బయ్యారం ఎస్సైలు బానోత్ వెంకన్న, రమాదేవిలు బందోబస్తు ఏర్పాటు చేశారు. ఈ ఆందోళనలో సర్పంచ్ ఎన్.జ్యోతి, ఎంపిటీసి డి.రాజకుమారి, అఖిలపక్షం నాయకులు కె.శ్రీనివాస్, డి.రామారావు, కె.శ్రీనివాస్, యం.వెంకట్‌లాల్, బి.హరి, యం.గిరి, బి.నాగేశ్వరావు, జె.సత్యనారాయణ, గ్రామస్తులు ఎన్.నరసింహ, వి.వెంకటేశ్వర్లు, ఆర్.లలితమ్మ,ఉపేందర్ రెడ్డి, ఎల్లయ్య సీతారం, బాల, లక్ష్మారెడ్డి, ఉమేష్, రైతులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

రామానుజాచార్యుల తిరునక్షత్రోత్సవ వేడుకలు



నవతెలంగాణ-తొర్రూరు

పట్టణంలోని శ్రీనివాసస్వామి నివాసంలో చాత్తాద శ్రీవైష్ణవ సంఘ పాలకుర్తి నియోజకవర్గ కార్యవర్గంచే ఘనంగా భగవాన్ రామానుజ తిరునక్షత్రోత్సవ వేడుకలు మంగళవారం ఘనంగా నిర్వహించారు. భగవత్ రామానుజుల జయంతిని పురస్కరించుకొని రామానుజుల చిత్రపటానికి పుష్ప మాలలు వేసి పుష్పాంజలి తెలిపారు. రామానుజుల వారి ఆధ్యాత్మిక విశేషసేవ ఇప్పటికీ అనుసరణీయమన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ అధ్యక్షులు కమలాకర్ స్వామి, జిల్లా కార్యదర్శి పి.రఘునారాయణ, నర్సంపేట నియోజకవర్గ గౌరవాధ్యక్షులు రంగనాథస్వామి, వర్ధన్నపేట నియోజకవర్గ అధ్యక్ష, కార్యదర్శులు శేషగిరిస్వామి, భార్గవరామ్, సంప్రదాయ కార్యదర్శి, ఆలయ పూజారి తోమాల శ్రీనివాసస్వామి, వాణి దంపతులు, ప్రధాన కార్యదర్శి తిరునగరి శ్రీనివాస స్వామి, జిల్లా సహాయ కార్యదర్శి మనోహర స్వామి, ఉపాధ్యక్షులు సంపత్, కోశాధికారి సందీప్, వెంకటేశ్వర్లు, సుజాత, స్వాతి, వేణుగోపాలస్వామి, కళావతి, వనజ, శ్వేత, మానస పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌కు ఎదురు లేదు : వీరు నాయక్



నవతెలంగాణ-కేసముద్రం రూరల్

దేశంలో బీఆర్ఎస్ పార్టీకి ఎదురు లేదని, తెలంగాణ రాష్ట్రంలో మళ్లీ కేసీఆర్ ప్రభుత్వం ఏర్పాటు ఖాయమని బీఆర్ఎస్ కేసముద్రం టౌన్ అధ్యక్షుడు గుగులోతు వీరు నాయక్ అన్నారు. మంగళవారం బీఆర్ఎస్ పార్టీ అవిర్భవ దినోత్సవం సందర్భంగా స్థానిక పొట్టి శ్రీరాములు సెంటర్‌లో పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వీరు నాయక్ మాట్లాడారు. కేసీఆర్ నాయకత్వను దేశ వ్యాప్తంగా ప్రజలు కోరుకుంటున్నారని అన్నారు. మానుకోట అభివృద్ధి కోసం అహర్నిశలు కృషి చేస్తున్న శంకర్ నాయక్‌ను భారీ మెజారిటీతో గెలిపించాడానికి మానుకోట నియోజకవర్గ ప్రజలు సిద్ధంగా ఉన్నారన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ ఓలం చంద్రమోహన్, సర్పంచ్ బట్టు శీను, మార్కెట్ చైర్మన్ సువాసిని దుర్గేష్, మండల అధ్యక్షులు నజీర్ అహ్మద్, ఉప సర్పంచ్ ముత్యాల నాగమణి శివకుమార్, మండల ప్రధాన కార్యదర్శి కమటం శ్రీను, డైరెక్టర్ జాటోత్ హరీష్, దామర కొండ ప్రవీణ్, తరాల వీరేష్ తదితరులు పాల్గొన్నారు.

మేడేను జయప్రదం చేయండి

సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు సమ్మెట రాజమౌళి



నవతెలంగాణ-మహబూబాబాద్

ప్రపంచ కార్మిక దినోత్సవం మే డేను విజయవంతం చేయాలని సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు సమ్మెట రాజమౌళి కోరారు. మంగళవారం మేడే జయప్రదం కావడం కోసం పత్తిపాక సీపీఎం పార్టీ ఒకటో, రెండో శాఖ సమావేశాలు లాలయ్య అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా సీపీఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు సమ్మెట రాజమౌళి పాల్గొని మాట్లాడుతూ ప్రపంచ కార్మికు లారా ఏకంకండి అనే నినాదంతో మొదలై పని గంటలు తగ్గించాలని చేసే పోరాటంలో వేలాది మంది అమరులైన త్యాగాలను గుర్తు చేసుకోవడానికి ప్రతి సంవత్సరం మేడేను జరుపుకుంటామన్నారు. దేశంలో బిజెపి మోడీ ప్రభుత్వం మనువాద సిద్ధాంతాన్ని ముందుకు తీసుకొచ్చి ప్రశ్నించే గొంతుల మీద కార్మికు,కర్షకుల మీద రైతాంగం, కూలీలు, ఎస్సీ, ఎస్టీల మీద పేద వర్గాల హక్కుల మీద దాడులు దౌర్జన్యాలు చేస్తున్నదని, దీనిని అరికట్టడం కోసం మేడే స్పూర్తితో ఉద్యమించాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు హేమా నాయక్, శాఖ కార్యదర్శి ఎర్ర శ్రీనివాస్, పులి బుజ్జి వెంకన్న, బాబురావు, పులుగుజ్జు మల్లమ్మ, రేణుక, నరసింహారావు, విక్రం తదితరులు పాల్గొన్నారు.

షీ టీమ్స్ భరోసా కేంద్రం ఆకస్మిక తనిఖీ



నవతెలంగాణ-మహబూబాబాద్

జిల్లాలో షి టీమ్స్,భరోసా కేంద్రాన్ని మహబూబాబాద్ ఎస్పీ శరత్ చంద్ర పవర్ తనిఖీ చేశారు. మంగళవారం ఎస్పీ మహిళా భద్రత కోసం ఏర్పాటు చేసిన షి టీమ్స్ భరోసా సెంటర్ సందర్శించి వివరాలను తెలుసుకున్నారు. షీ టీమ్స్ బరోసా సెంటర్ అధికారులు, సిబ్బందితో మాట్లాడి ఫైల్స్, రికార్డ్స్ పరిశీలించారు. షి టీమ్స్ సిబ్బంది మహిళా భద్రత ఇతర అంశాలపై అవగాహన కల్పించేందుకు అన్ని మండలాల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. ఆకతాయిల పని పట్టేందుకు షి టీమ్స్ సిబ్బంది స్కూల్స్, కాలేజీలు, బస్‌స్టాప్, రైల్వేస్టేషన్లో, ప్రధానకూడల్లలో నిఘా నేత్రంతో ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలన్నారు. భరోసా కేంద్రం ఎలా పనిచేస్తుంది, బాలల కోర్టు, బాధితులకు కౌన్సెలింగ్, ఒకేచోట వైద్య, న్యాయ సలహాలు ఎలా అందిస్తున్నారు, పునరావాసం కోసం తీసుకుంటున్న చర్యల గురించి అడిగి తెలుసుకున్నారు. విధుల నిర్వహణ పట్ల అలసత్వం చుపకుడదన్నారు.విధి నిర్వహణలో ఏమైనా ఇబ్బందులు ఉంటే వెంటనే తమ దృష్టికి తీసుకురావాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో షి టీమ్స్ ఇంచార్జి సిఐ రవి కుమార్, టౌన్ సిఐ సతీష్, ఎస్‌బీ సీఐ ఫనిదర్, షి టీమ్స్ ఆర్ఎస్ఐ సునంద, భరోసా ఇంచార్జి ఎస్ఐ దీపిక,ఏఎస్ఐ ఆనందం, జ్యోత్స్న, సెంట్రల్ కోఆర్డినేటర్, సాహిత్య లీగల్ సపోర్టు, జయశ్రీ సపోర్టు, పార్వతి, ఏఎన్ఎం రేణుక, డేటా ఎంట్రీ ఆపరే టర్ మౌనిక రిసెప్షనిస్ట్ పాల్గొన్నారు.

కస్తూర్బా గాంధీ పాఠశాల స్పెషల్ ఆఫీసర్ సస్పెండ్



నవతెలంగాణ-గూడూరు

మండలంలోని బ్రాహ్మణపల్లి గ్రామంలో కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాల స్పెషలాఫీసర్ వసంతను సస్పెండ్ చేస్తూ జిల్లా విద్యాధికారి రామారావు ఉత్తరాలు జారీ చేశారు. పాఠశాల చివరి రోజున సోమవారం పాఠశాల నుండి నిత్యవసర వస్తువులు తీసుక వెళుతున్న వీడియో వైరల్ కావడంతో విద్యాశాఖ అధికారులు స్పందించి మంగళవారం విచారణ అధికారులుగా కస్తూర్బా జిసిడిఓ విజయ్‌కుమారి,మండల విద్యాధికారి శ్రీదేవి,కాంప్లెక్స్ హెచ్‌ఎం కాంతారావు పాఠశాలలో జరిగిన సంఘటనపై విచారణ చేసి నివేదికను పై అధికారులకు అందజేశారు. నివేదిక ఆధారంగా స్పెషల్ ఆఫీసర్ వసంతను సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు.

పంట నష్టం నమోదును త్వరగా పూర్తి చేయాలి

కలెక్టర్ కె.శశాంక



నవతెలంగాణ-మహబూబాబాద్

పంట నష్టం నమోదు ప్రక్రియను 3 రోజులలో వేగవంతంగా పూర్తి పారదర్శకంగా నమోదు చేసి పూర్తి చేయాలని కలెక్టర్ కె.శశాంక అన్నారు. మంగళవారం ఐడిఓసి సమావేశ మందిరంలో ఈ మధ్య కురిసిన వర్షాలకు, ఈదురుగాలులకు నష్టపోయిన రైతుల పంటలకు నష్టపరిహారం చెల్లించేందుకు గ్రామాల వారీగా సర్వే చేసి ఖచ్చితంగా పంట నమోదును త్వరగా పూర్తి చేయాలని ఎఈఓ, ఏడీఏ, ఏఓ, అధికారులను ఆదేశించారు. జిల్లాలో సుమారు 70 గ్రామాలలో దాదాపు 11,677 ఎకరాలలో సుమారు 9,403 మంది రైతులకు సంబంధించిన వరి, మొక్కజొన్న, మామిడి పంటలు నష్టం వాటిల్లిందని అంచనా వేయడం జరిగిందని వాటిని రికార్డు పరంగా రైతుల పంట పొలాల వద్దకు వెళ్లి ఏఈఓలు పంట నష్టాన్ని క్షుణ్ణంగా పరిశీలించి నమోదు చేయాలని, నష్ట పోయిన రైతులకు సంబంధించిన ఆధార్ కార్డు, బ్యాంక్ పాసుపుస్తకము వివరాలు నమోదుకై తీసుకోవాలన్నారు. ఈ ప్రక్రియను మూడు రోజులలోగా పూర్తి చేయాలని, నష్టం వాటిల్లినటువంటి గ్రామాలను సందర్శించి పంట పొలాల ఫోటోలు సేకరించాలని దాని వలన రికార్డు పరంగా సులభంగా ఉంటుందని సలహా సూచనలు చేశారు. ఎవరైతే పంట ఖాస్తు చేస్తున్నారో వారి పేరును మాత్రమే నమోదు చేయాలన్నారు. నష్టపోయిన పంటను నమోదు చేసేటప్పుడు ఆ పంట స్థితిని పరిశీలించి రికార్డు చేయాలన్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) ఎం.డేవిడ్, ఆర్డీఓ డి.కొమురయ్య, అగ్రికల్చర్ అధికారి, హార్టికల్చర్ అధికారి సూర్యనారాయణ, సిపిఓ సుబ్బారావు, పశుసంవర్ధక శాఖ అధికారి సుధాకర్, ఏడిఏలు, ఏవోలు, ఏఈఓలు తదితరులు పాల్గొన్నారు.



అయ్యప్ప ధర్మప్రచార సమితి జిల్లా కమిటీ

నవతెలంగాణ -హనుమకొండ చౌరస్తా

అఖిలభారత అయ్యప్ప ధర్మప్రచార సమితి హనుమకొండ జిల్లాకమిటిని సో మవారం అయ్యప్ప భక్తులు భీమారంలో ఏకగ్రీవంగా వీరస్వామిగౌడ్ సమక్షంలో ఎన్నుకున్నారు. 23 ఏళ్ల అపూర్వ మాల ధారణ ధరించి అయ్యప్ప దర్శనం పొంది నందుకుగాను రంగశాయిపేట ప్రాంతానికిచెందిన నల్ల తీగల వెంకటేశ్వర్లు గురు స్వామిని ఘనంగా సన్మానించారు. అధ్యక్షుడిగా కాటగిరి రాధాకృష్ణ, ప్రధాన కార్యదర్శిగా పెరుమాండ్ల శ్రీనివాస్‌గౌడ్, కోశాధికారి చెన్నూరి శంకర్‌రావు, ఉపా ధ్యక్షుడు బయ్యన సంతోష్‌కుమార్, జాయింట్ సెక్రటరీ గడ్డం చందర్‌రావు, వాలంటర్ కెప్టెన్ జినుక వంశీనాథ్, పిఆర్వో దూశెట్టి భాస్కర్, ఈసీ మెంబర్లుగా జంగారపు బాలరాజు, పప్పుల జితేందర్, రమాకాంత్‌రెడ్డి, జగ్గు శ్రీధర్‌రా వు, మధున మారుతి, ఆగపాటి అజయ్, చింతకింద సదానందంలు పాల్గొన్నారు.





ఘనంగా భద్రకాళి కళ్యాణోత్సవాలు

నవతెలంగాణ-మట్టెవాడ

భద్రకాళి దేవస్థానంలో అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్న భద్రకాళి భద్రేశ్వ రుల కల్యాణోత్సవం నాలుగవ రోజు ఆది గురువు శంకరాచార్యుల జయంతి కలసి రావడంతో ఆలయంలో విశేష పూజలను ఎంతో వైభవంగా నిర్వహించారు. సాయంత్రం భద్రకాళి భద్రేశ్వరుల వేంచేపు చేసే కళ్యాణోత్సవం ఎంతో వైభవంగా అ ధికారులు సమన్వయం చేసుకుంటూ నిర్వహించారు. ఈ కల్యాణోత్సవంలో ఉదయం ప్రభుత్వ చీఫ్‌విప్ దాస్యం వినయభాస్కర్ దంపతులు పాల్గొన్నారు. నాలుగ వ రోజు ఉత్సవాలకు ఉభయదాతలుగా గ్రేటర్ వరంగల్ ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో కొనసాగగా జిల్లా అధ్యక్షులు గందె నవీన్, కార్పొరేటర్ గందే కల్పన, నాయకులు వెయ్యి మందికి అన్న ప్రసాద వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో దాచేపల్లి సీతారాం, రవీంద్ర నిత్ దేవా అరవింద్ పాల్గొన్నారు.

కన్నుల పండుగగా వెంకటేశ్వర స్వామి కళ్యాణం

నవతెలంగాణ-శాయంపేట

మండల కేంద్రంలోని శ్రీవేంకటేశ్వర, శివమార్కండే ఆలయ సముదాయాలలో నిర్వహిస్తున్న దశమ వార్షిక బ్రహ్మోత్సవాలు మంగళవారం మూడవరోజు అత్యంత వైభవంగా కొనసాగాయి. మూలవిరాట్టులకు పంచామృత, పండ్ల రసాలతో అభిషేకాలు నిర్వహించారు. వరంగల్ పట్టణంలోని భద్రకాళి ఆలయ ప్రధాన అర్చకులు శేషు శిష్య బందం గుమ్మడవెల్లి గణేష్ ఆత్రేయ శర్మ, వడ్లకొండ శివ కుమార్ శర్మ, తూర్లపాటి సాయి చరణ్ శర్మ, ఖమ్మంపెట్టు సంతోష శర్మ, పర్చా సాయికృష్ణ ప్రసాదశర్మ, డెబ్బట రామానుజ చార్య శర్మ, దుర్గా సాయి శర్మ ఆధ్వర్యంలో వేద మంత్రోచ్చారణల మధ్య శ్రీదేవి భూదేవి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి, పర్వతవర్ధిని సమేత శివపార్వతుల కళ్యాణ మహోత్సవాన్ని అంగరంగ వైభవంగా కన్నుల పండుగగా నిర్వహించారు. ఈ ఉత్సవాలను తిలకించడానికి మండల పరిధిలోని ప్రజలు పెద్దసంఖ్యలో తరలివచ్చారు. అనంతరం శాయంపేట గ్రామానికి చెందిన మామిడి లక్ష్మీనారాయణ-సమ్మక్క దంపతుల జ్ఞాపకార్థం వారి కుమారుడు హైకోర్టు ప్రభుత్వ న్యాయవాది హోంశాఖ మామిడి రూపేందర్ ఆధ్వర్యంలో మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించగా ముఖ్య అతిథులుగా ఎస్సై ఇమ్మడి వీరభద్రరావు, రిటైర్డ్ ప్రొఫెసర్, మాజీ స్పీకర్ ఓఎస్‌డి గడ్డం భాస్కర్ పాల్గొని ప్రారంభించారు. అనంతరం ఉత్సవమూర్తులను ప్రత్యేకంగా అలంకరించిన వాహనంపై ప్రధాన వీధుల గుండా ఊరేగించగా మహిళలు మంగళహారతులతో స్వాగతం పలికారు. ఈఉత్సవాలకు మాజీ ఎంపీపీ, ఎంపీటీసీ బాసాని చంద్ర ప్రకాష్, సర్పంచ్ కందగట్ల రవి, ఆలయ కమిటీ చైర్మన్ బాసాని సూర్యప్రకాష్, బాసాని చంద్రమౌళి, బాల్నే తిలక్‌బాబు, మంత్రి రాజు, మామిడి శ్రీనివాసులు, రాజు, దుబాసి రవి తదితరులు పాల్గొన్నారు.

గండ్ర దంపతులకు కృతజ్ఞతలు తెలిపిన నాయకులు

నవతెలంగాణ-శాయంపేట

భూపాలపల్లి జయశంకర్ జిల్లా కేంద్రంలో జరిగిన బీఆర్‌ఎస్ పార్టీ ప్లీనరీ సమావేశంలో 4 తీర్మానాలు చేయడానికి మండల నాయకులకు అవకాశం కల్పించినందుకు ఎంపీపీ మెతుకు తిరుపతిరెడ్డి ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి, వరంగల్ జెడ్పీ చైర్‌పర్సన్ గండ్ర జ్యోతి దంపతులకు ప్రత్యేక కతజ్ఞతలు తెలియజేశారు. ప్లీనరీ సమావేశంలో 15 తీర్మానాలు చేయగా శాయంపేట మండలం నుండి నాలుగు తీర్మానాలు చేయడానికి ఎంపీపీ మెతుకు తిరుపతిరెడ్డి, నాయకులు పోతు రమణారెడ్డి, మండల కో-ఆప్షన్ సభ్యులు ఎండి.మోహిబోద్దీన్, మాజీ ఎంపీటీసీ కొమ్ముల భాస్కర్‌లకు దళిత బంధు, సామాజిక బాధ్యత, మైనారిటీ, ఉపాధి పథకాలపై రాజకీయ తీర్మానాలు చేయడానికి అవకాశం కల్పించినందుకు ఎంపీపీ తిరుపతిరెడ్డి ప్రత్యేక కతజ్ఞతలు తెలియజేశారు.

మైనార్టీ గ్రామ కమిటీ ఎన్నిక

నవతెలంగాణ-చెన్నారావుపేట

మండల పరిధిలోని పాపయ్యపేట బోజేరు గ్రామ మైనార్టీ సంఘాన్ని మంగళవారం ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా గౌరవ అధ్యక్షులు ఎస్.కె అఫ్జల్, మహ్మద్‌పాష వారితో ప్రమాణస్వీకారం చేయించారు. మైనార్టీ అధ్యక్షుడిగా సయ్యద్ పాషా, ఉపాధ్యక్షుడిగాషేక్‌అఫ్జల్, జనరల్ సెక్రటరీగా మహమ్మద్ తాజుద్దీన్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. డైరెక్టర్‌గా ఖాజాపాషా, అబ్దుల్, గోరెమియా, జాన్, గోరోమియా, గౌస్‌పాషాల ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో రిమియా, పాషా, అజ్జిపాషా, హెసాన్నుద్దీన్, సద్దాం, ఉస్మానియా, సైదాల్మియా అన్వర్ భాష పాల్గొన్నారు.

ప్లీనరీకి ర్యాలీగా వెళ్లిన కార్యకర్తలు

నవతెలంగాణ-మట్టెవాడ

వరంగల్ తూర్పు ఓ సిటీలో ఎమ్మెల్యే నన్నపనేని నరేందర్ ఆధ్వర్యంలో నిర్వహించిన టిఆర్‌ఎస్ పార్టీ ప్లీనరీ సభ సమావేశానికి వివిధ డివిజన్లో నుండి బిఆర్‌ఎస్ నాయకుల ఆధ్వర్యంలో కార్యకర్తలు డివిజన్ల వారిగా బైకులపై ర్యాలీగా బయలుదేరారు 24వ డివిజన్ నుండి టిఆర్‌ఎస్ నాయకులు ఆకుతోట శిరీష్ శివరాజ్ ఆధ్వర్యంలో మంగళవారం ఉదయం ఏ టు జెడ్ మెడికల్ హాల్ ముందు టిఆర్‌ఎస్ జండా ఆవిష్కరించి బాణాసంచాలు పేల్చుతూ డప్పు సప్పుల్లా మధ్య ర్యాలీగా సభా స్థలికి బయలుదేరారు ఈ కార్యక్రమంలో బి ఆర్ యస్ డివిజన్ నాయకులు,కార్యకర్తలు,ప్రజలు పాల్గొన్నారు.

ఎంపీడీఓను కలిసిన బీజేపీ నాయకులు

నవతెలంగాణ-సంగెం

బీజేపీ మండల అధ్యక్షులు బుట్టి కుమారస్వామి ఆధ్వ ర్యంలో మండలానికి కొత్తగా వచ్చిన ఎంపీడీవో వెంకటేశ్వరరావును మర్యాదపూర్వకంగా కలిసి పుష్ప గుచ్ఛం అందించి సన్మానించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా కార్యదర్శి మొ లుగూరి శ్రీనివాస్, నాయకులు తక్కలపల్లి వెంకటేశ్వర రావు, నరహరి సమ్మిరెడ్డి, ఓబీసీ మోర్చ మండల అధ్యక్షుడు రంగరాజు కష్ణ, నా యకులు కుందం నరేందర్, ఏల్లగౌడ్, యువమోర్చా మండల అధ్యక్షుడు సతీష్, గిరిజన మోర్చా మండల అధ్యక్షుడు మహేందర్‌నాయక్, బూత్ అధ్యక్షులు చంద్ర శేఖర్, సంపత్, సుమన్, నటరాజ్ తదితరులు పాల్గొన్నారు.

పరిశుభ్రమైన తాగునీరే ప్రజలకు ఆరోగ్యం

నవతెలంగాణ-సంగెం

గ్రామాలలో ప్రజలకు పరిశుభ్రమైన త్రాగునీటిని అందిస్తే ఆరోగ్యకరమైన సమాజాన్ని చూడొచ్చని వీర్బాక్ యానిమల్ హెల్త్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ వైస్ ప్రెసిడెంట్ యోగేష్ ఘర్గ్ అన్నారు. మండలంలోని బిక్కోజీ నాయక్ తండా గ్రామంలో నూతనంగా 1000 లీటర్ల సామర్థ్యంతో ఆర్‌ఓ వాటర్ ప్లాంట్ ను వీర్బాక్ యానిమల్ హెల్త్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ సొంత ఖర్చులతో నిర్మించారు.దాన్ని మంగళవారం ప్రారంభించి ప్రజలకు పరిశుభ్రమైన తాగునీటిని అందుబాటులోకి తెచ్చారు. కంపెనీ ఆర్‌బిఎం మహమ్మద్ సిరాజుద్దీన్ మాట్లాడుతూ ఆర్థికభారాన్ని మోస్తూ ప్రజలకు సేవ చేయడమే కంపెనీ ధ్యేయమన్నారు. అనంతరం కంపెనీ ప్రతినిధులను బీక్కోజి నాయక్ తండా గ్రామస్తులు ఘనంగాసన్మానించారు. ఈ కార్యక్రమంలో కంపెనీ మేనేజర్ మహేష్, ప్రతినిధులు రమేష్, రాజ్‌కమల్, గ్రామసర్పంచ్ బానోతు విద్యారాణి, బానోతు వంశీ, ఉపసర్పంచ్, వార్డు సభ్యులు, గ్రామప్రజలు తదితరులు పాల్గొన్నారు.

గౌరవ వేతనం ప్రకటించకుంటే రేషన్ డీలర్ల నిరవధిక సమ్మె



నవతెలంగాణ -హనుమకొండ చౌరస్తా

ఉమ్మడి వరంగల్ జిల్లా రేషన్ డీలర్ల జెఎసి నిర్ణయం ప్రకారం ఈరోజు వరంగల్ ఉమ్మడి రేషన్ డీలర్ల ర్యాలీ కేయుసి మొదటి గేటు నుండి ర్యాలీఎ, జీఆర్ గార్డెన్ వరకు ఫంక్షన్ హాల్లో రెడ్డి కాలనీ హనుమకొండ లో సమావేశం జరిగింది. బత్తుల రమేష్ బాబుఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహించడం జరిగింది. సందర్భంగా వారు మాట్లాడుతూ మేము అతి తక్కువ కమిషన్ తో బతకలేక వదిలి వెళ్ళలేక అధిక వడ్డీలకు లోబడి రేషన్ షాపులు నడుపుతున్నాం. మా జీవితాలు ఎదుగు బదుకు లేక ఆరోగ్య భద్రత లేక పని భద్రత లేక ఎన్నో అవమానాలు భరిస్తూ మా బాధలను చెప్పుకోలేక, లేబర్ ఆక్టివ్ చెందాక దిగుమతి చార్జీలు మేము చెల్లిస్తున్నాం. ఎమ్మెల్సీ పాయింట్లు నుండి వచ్చే ప్రతి బస్తాకు ఒక కేజీ నుండి మూడు కేజీల బియ్యం తూకంలో తక్కువగా వస్తున్నందున నిర్వహణ భారం మోయలేక మా బాధలు బయట చెప్పుకోలేక మనోవేదనకు గురవుతున్నాం. ఇది తట్టుకోలేక కొందరు రేషన్ డీలర్లు చనిపోయిన సందర్భాలు కూడా ఉన్నాయి రేషన్ డీలర్లకు కనీస గౌరవ వేతనం రూ.30వేలు చెల్లించాలని మన రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రశేఖరరావు, రాష్ట్ర మంత్రివర్యులు పౌరసరఫరాల శాఖ మంత్రి గంగుల కమలాకర్, సివిల్ సప్లై చైర్మన్ సర్దార్ రవీందర్ సింగ్ మా డిమాండ్లను నెరవేర్చవలసిందిగా కోరుచున్నాము. రేషన్ డీలర్ల ప్రధాన విన్నపాలు ముఖ్యంగా చెప్పాలంటే మూడు నెలల నుండి కమిషన్ రావడం లేదు రేషన్ డీలర్లు అందరు ఆర్థికంగా చాలా ఇబ్బంది పడుతున్నారు, కావున వెంటనే మూడు నెలల కమిషన్ వెంటనే ఇప్పించగలరు. ఈ కార్యక్రమం లో జేఏసీ నాయకులు నాయకోటి రాజు, బత్తుల రమేష్ బాబు, దొమ్మాటి రవీందర్, మల్లికార్జున గౌడ్, మహేష్ ఉమ్మడి వరంగల్ జిల్లా రేషన్ డీలర్లుపెద్దఎత్తున పాల్గొన్నారు.

టీఎస్‌పీఎస్‌సీ రద్దుకు రాష్ట్రపతికి లేఖ

విద్యార్థి, నిరుద్యోగులకు కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుంది : కేయూ పీపుల్స్ మార్చ్‌లో సీఎల్పీ నేత మల్లు భట్టి విక్రమార్క



నవతెలంగాణ -హనుమకొండ చౌరస్తా

విద్యార్థుల లక్ష్యాలను లక్షలకు అమ్ముకుంటున్న ప్రభుత్వం ఉద్యోగాలను అమ్ముకుంటున్న బి.ఆర్.యస్ ప్రభుత్వం టీఎస్‌పీఎస్సి రద్దుకు రాష్ట్రపతికి లేఖ రాస్తా అని సీఎల్పీ నాయకులు మల్లు భట్టివిక్రమార్క అన్నారు. కెయూ జాక్ చైర్మన్ డాక్టర్ తీగల ప్రేమ్‌సుందర్ అధ్యక్షతన నిరుద్యోగుల గోస కాంగ్రెస్ పార్టీ భరోసా కార్యక్రమానికి బట్టి విక్రమార్క ముఖ్య అతిథిగా హాజరై ఆయన మాట్లాడుతూవరంగల్ జిల్లాలో పారుతున్న నీళ్లన్నీ దేవాదుల ఫేజ్-1 కాకతీయ కాలువ నుంచి మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల నుంచి ఒక్క ఒకరాకు నీళ్ల రాలేదని పీపుల్స్ మార్చ్ పాదయాత్ర చేస్తూ ప్రజల కష్టాలు తెసుకుంటున్న సీఎల్పీ నేత భట్టి విక్రమార్కను. తమ కష్టాలు, బాధలు తెసుకులనేందుకు ప్రత్యక్షంగా వారితో మాట్లాడి తెలుసుకునేందుకు యూనివర్సిటీకి భట్టి విక్రమార్క వెళ్లారు. యూనివర్సిటీల ప్రైవేటీకరణ, గ్రూప్ పేపర్ల లీకేజీ, రిజర్వేషన్ల ఇబ్బందులను సమస్యలను సీఎల్పీ నేత దష్టికి విద్యార్థులు తీసుకువచ్చారు.విద్యార్థులు అయనతో తమ సమస్యలు చెప్పుకుంటు మహిళలకు 33శాతం రిజర్వేషన్లు కల్పించాల్సిందే. వారికోటా వారికి ఇవ్వాల్సిందే. అదే విధానాన్ని చట్టసభల్లో కూడా కేసీఆర్ అమలు చేయా లని చెప్పారు. మరో విద్యార్థి డోంగ్రూ కచ్రూ మాట్లా డుతూ మా విద్యార్థుల లక్ష్యాన్ని కేసీఆర్ ప్రభుత్వం లక్షలకు అమ్ముకుంటోందని ఆవేదనగా చెప్పారు. రూ.5 భోజనం తింటూ చదువుకుని ఉద్యోగాలకు ప్రిపేరవుతున్నాం. కానీ ఉద్యోగాలను అమ్ముకుని బతుకున్నారు. రోస్టర్ పాయింట్లు చూస్తేంటే మాకు దడపుడ్తోంది.మహిళలకు రిజర్వేషన్లు క ల్పించాల్సిందే కానీ పురుషుల కోటా మాత్రం కచ్చితంగా అ మలు చేయాలి. తెలంగాణకు కావాల్సింది కుటుంబ రాజ్యం మతరాజ్యం కాదు ప్రజాస్వామ్య రాజ్యాం కావాలని చెప్పారు.

సీఎల్పీ నేత భట్టివిక్రమార్క మాట్లాడుతూ ఉమ్మడి రాష్ట్రంలో కాకతీయ యూనివర్సిటీ ఒక పెద్ద వర్సిటీగా,ఎన్నో ఉద్యమాలకు, భావజాలాలకు, సామాజిక మార్పులకు వేదికగా నిలిచింది.ఇలాంటి పవిత్ర ప్రాంతంలో నిలబడి మాట్లాడ్డం ఒక అదృష్టంగా నేను భావిస్తున్నా. తెలంగాణలో ఇలాంటి రోజు వస్తుందని నేనుఊహించలేదు. ఇలాంటి రోజెప్పుడు రావద్దనే సోనియమ్మ తెలంగాణ ఇచ్చింది.రాష్ట్ర సంపద నాలుగు కోట్ల మందికి పంచబడి, ప్రతి ఒక్కరూ ఆత్మ గౌరవంతో జీవించాలని సోనియమ్మ ఆలోచన చేసింది. సకల సమస్యలకు పరిష్కారం తెలంగాణ ఏర్పాటు మాత్రమే అనుకున్నాం కానీ ఉమ్మడి రాష్ట్రంతో పోలిస్తే ఇప్పుడే సమస్యలు, ఇబ్బందులు ఎక్కువగాఉన్నాయి. నేను పాదయాత్రగా నడిచి వచ్చిన ప్రతి గ్రామంలో, ప్రతి పల్లెలో ఎక్కడా కూడా తెలంగాణ రాష్ట్ర ఆశలు ఆకాంక్షలు నెరవేరలేదు.ఈ ప్రభుత్వాన్ని వదిలించుకోవాలన్నకోపం,బాధ ప్రజల్లో స్పష్టంగా కనిపించిందన్నారు. ధరణిపేరుతో కాంగ్రెస్ పంచిన భూములను కేసీఆర్ ప్రభుత్వం వెనక్కు తీసుకుంది. నీళ్లు లేవు నిధులు లేవు నియమకాలు లేకుండా చేశారు.

తెలంగాణకు సింగరేణి ఉద్యోగాల గని ఉమ్మడి రాష్ట్రంలోనే లక్ష20వేల ఉద్యోగాలున్న సింగరేణిలో ప్రస్తుతం 42 వేల ఉద్యోగాలు మాత్రమే ఉన్నాయి. బొగ్గుగనులు ప్రైవేటుకు ఇవ్వడం, అక్కడ కూడా అవుట్ సోర్సింగ్ లో బయ టి వాళ్లకు ఉద్యోగాలు ఇవ్వడంతో స్థానికులకు ఉద్యోగాలు లేకుండా పోయాయి. ప్రభుత్వంలో ఖాళీగా ఉన్న 2 లక్షల ఉద్యోగాలు, ప్రభుత్వరంగ సంస్థల్లోని ఖాళీలను ప్రభుత్వం నింపడం లేదు.కొలువుల కోసం కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణలో ఆ లక్ష్యాన్ని బీఆర్‌ఎస్ ప్రభుత్వం దెబ్బతీసింఇది. నీళ్లు, నిధలు, నియాకమాలు,ఆత్మగౌరవం, తెలంగాణ లక్ష్యాలు నెరవేరేవరకూ విద్యార్థి లోకం పోరాటానికి సిద్ధం కావాలి. విద్యార్థుల భావజాలాలు, ఆలోచనలు, సమాజ మార్పుకు దోహదపడే ఎన్నో చట్టాలు వచ్చేందుకు దోహదపడ్డాయి. రాష్ట్రంలోని 11 వర్సిటీలు కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు చేసినవే. ఈ తొమ్మిదిన్నర ఏళ్లలో బీఆర్‌ఎస్ ప్రభుత్వం ఒక్కటి వర్సిటీని ఎందుకు ఏర్పాటు చేయలేదు. ఉన్న ప్రభుత్వ వర్సిటీలను నిర్వీర్యం చేసే కుట్రను బీఆర్‌ఎస్ ప్రభుత్వం అమలు చేస్తోంది.కేసీఆర్ ఇంకా కొనసాగితే వర్సిటీ భూములను కూడా అమ్మేస్తాడు. మేడిగడ్డ, అన్నారం సుందిళ్ల బ్యారేజీల నుంచి అదనంగా ఒక్క ఎకరాకు సాగునీరు పారలేదు.వరంగల్ జిల్లాలో సాగుకు అందుతున్న నీళ్లన్ని కాకతీయ కాలువ, దేవాదుల ఎత్తిపోత పథకం ఫేజ్ 1 నుంచేనని నేను సవాల్ చేసి చెబుతున్నా. తెలంగాణ ప్రజలకు ఆత్మగౌరవం లేకుండా 70 ఏళ్లనాటి ఫ్యూడల్ వ్యవస్థను పునరుద్ధరించేలా బీఆర్‌ఎస్ ప్రభుత్వం చేస్తోందన్నారు.

ఈ కార్యక్రమంలో కె.యూ జాక్ కన్వీనర్ పర్లపల్లి శ్రీశైలం జాక్ నాయకులు అలువాల కార్తిక్ మందా నరేష్ బొట్ల మనోహర్ బండిగా రాకేష్ హెచ్చు భగత్ జాక్ గౌరవ సలహాదారులు డా.గజ్జెల మల్లేష్ డా.మందా వీరస్వామి డా.గుజ్జుల శ్రీనివాస్ రెడ్డి డా.దేవరకొండ ఇలేష్ డా.కె.మధుకర్ రావు తదితరులు పాల్గొన్నారు.

ప్రజలే నాప్రాణం.. కార్యకర్తలు నా బలగం





కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటా

కార్మికుల సంక్షేమం కొరకు కార్యక్రమాలు..

అభివృద్ధి పథంలో పశ్చిమ నియోజకవర్గం

ప్రభుత్వ చీఫ్‌విప్ దాస్యం వినయ్‌భాస్కర్



నవతెలంగాణ-కాజీపేట

నియోజకవర్గ ప్రజలే తమ ప్రాణమని కార్యకర్తలు నా బలగమని, కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటూ ప్రభుత్వ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ప్రతి ఇంటింటికీ అందించడం లక్ష్యంగా ముందుకు వెళ్లడం జరుగుతుందని రాష్ట్ర ప్రభుత్వ చీఫ్‌విప్, వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యులు దాస్యం వినయ్ భాస్కర్ అన్నారు. నియోజకవర్గ బీఆర్‌ఎస్ పార్టీ ప్రతినిధుల మహ సభను మడికొండలోని సత్యసాయి కన్వెన్షన్ హాల్లో మంగళవారం నిర్వహించగా కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే వినయ్భాస్కర్ హాజరై బీఆర్‌ఎస్ పార్టీ జెండాను ఎగరవేసి, తెలంగాణ తల్లి చిత్ర పటానికి పూలమాలవేసి, అమరవీరుల స్తూపం పటం వద్ద నివాళులర్పించి 2 నిమిషాలు మౌనం పాటించి అమరులకు సంతాపం తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కష్టపడ్డ కార్యకర్తల కోసమే న తపన అన్నారు. కార్యకర్తలు పార్టీ అభివద్ధి కోసం పని చేయాలని, ఇంటి కోసం తపన పడాలన్నారు. 30 ఏళ్ల తమ రాజకీయ జీవితంలో అనేక ఎదురు దెబ్బలు అవమానాలు ఎదుర్కొన్నానన్నారు. పదవి ఎన్నికలు లేవని ప్రజలకు ఏనాడు దూరం కాలేదు ప్రజల్లోనే నిత్యం ఉంటూ ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ముందుకు వెళ్లడం జరుగుతుందన్నారు. తమ ప్రాణం ఉన్నంత వరకు కార్యకర్తలన ప్రజలను మరువనున్నారు. మధ్యతరగతి కుటుంబం నుండి వచ్చిన నేను తమ సోదరుడు రాజకీయ ఎదుగుదల కొరకు కిందిస్థాయి నుండి పనిచేశానన్నారు. కార్యకర్తల కష్టం తమకు తెలుసన్నారు. 30 ఏళ్ల రాజకీయ జీవితంలో నిరంతరం ప్రజల కొరకే శ్రమిస్తున్నానని ఏ రోజు కంటి నిండా నిద్ర, కడుపునిండా తినలేదన్నారు.మే నెలలో కార్మికుల సంక్షేమం కోసం ప్రత్యేక కార్యక్రమాలు చేపడుతామని,కోటి రూపాయలతో కార్మిక భవన్ ఏర్పాటు చేస్తామన్నారు.

నగరంలో స్ట్రీట్ వెండర్స్‌తో పాటు స్ట్రీట్‌రౌడీస్ కూడా ఉన్నారనీ, కొంతమంది చిల్లర నాయకులు ఎలాంటి ఆధారాలు లేకుండా నాపై అనేక అవినీతి ఆరోపణలు చేయడం సరికాదన్నారు. వారివిమర్శలకు మౌనంగా ఉన్నానని మౌనాన్ని అలుసుగా చూడవద్దని హెచ్చరించారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పాటయ్యాక 9 ఏండ్లలో నియోజకవర్గ పరిధిలోని ఒక్కో డివిజన్ లో 25 నుండి 30 కోట్లకు తగ్గకుండా అభివద్ధి జరిగింది. ఐదు నెలల్లో రానున్న ఎన్నికల కొరకు కార్యకర్తలు తమ కోసం కష్టపడితే ఐదు సంవత్సరాలు రోజుకు 16 గంటలునేను ప్రజల కోసం కష్టపడతానన్నారు. కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను మరిచి మోసం చేస్తుందని, సంవత్సరానికి రెండు కోట్ల ఉద్యోగాల మాటే మరిచారన్నారు. కార్మికుల సమస్యలను ముఖ్యమంత్రి కేసీఆర్ దష్టికి తీసుకెళ్లాలని అతి త్వరలో ప్రతి జిల్లాలో కార్మికభవనం నిర్మాణం జరుగుతుందన్నారు. రైల్వే పరిశ్రమలు తరలిపోకుండా ఉద్యమాలు చేసిన ఘనత టిఆర్‌ఎస్ పార్టీ అన్నారు. కాజీపేటలో రైల్వే పరిశ్రమల ఏర్పాటు కొరకు రాష్ట్ర ప్రభుత్వం స్థలాన్ని అప్పగించినప్పటికీ పనులు ప్రారంభించకుండా కేంద్రప్రభుత్వం కాలయాపన చేస్తుందన్నారు. నియోజకవర్గాన్ని అన్నివిధాల అభివృద్ధిపథంలో ముందుకు తీసుకురడం జరుగుతుందని కొంత మంది వ్యక్తులు చేస్తున్న వాక్యాలను ఖండించడానికి కాజీపేట హనుమకొండ అంబేద్కర్ చౌరస్తాలో బహిరంగ చర్చకు తాము సిద్ధంగా ఉన్నామని తెలిపారు. అనంతరం వ్యవసాయం రైతు సంక్షేమం,మహిళా శ్రేయస్సు,బిసి సంక్షేమం, దళిత సంక్షేమం, సామాజిక భద్రత, గిరిజన సంక్షేమం, విద్యా ఉద్యోగం, పట్టణ ప్రగతి, మైనారిటీ సంక్షేమం, ధరల పెరుగుదల మోడీ వైఫల్యం, తెలంగాణ పై వివక్ష, విభజన హామీలు కోచ్ ఫ్యాక్టరీ, దర్యాప్తు సంస్థల దుర్వినియోగం, ప్రభుత్వ రంగ సంస్థల అమ్మకం, ఏటా రెండు కోట్ల ఉద్యోగాలు, మోటార్లకు మీటర్లు, ఉపాధి హామీకి ఉరి అనే అంశాలను తీర్మానాలుగా చేసుకోవడం జరిగిందన్నారు.

ఈ కార్యక్రమంలో రైతు రుణ విమోచన కమిషన్ చైర్మన్ నాగుర్ల వెంకటేశ్వర్లు, మేయర్ గుండు సుధారాణి, కూడా చైర్మన్ సంగం రెడ్డి సుందర్ రాజ్ యాదవ్, గ్రంథలయ చైర్మన్ అజీజ్ ఖాన్, మాజీ కూడా చైర్మన్ మర్రి యాదవ రెడ్డి, కార్పొరేటర్లు సంకు నర్సింగ్, ఎలకంటి రాములు, స్వరూప రాణి, వేముల శ్రీనివాస్, మాజీ కార్పొరేటర్లు దాస్యం విజయభాస్కర్, జోరిక రమేష్, రాష్ట్ర నాయకులు రమేష్, సుంచు కృష్ణ, ఆర్టిఏ మెంబర్ కాటపురం రాజు, డివిజన్ అధ్యక్షులు, బిఆర్‌ఎస్ పార్టీ ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా బీఆర్‌ఎస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు











నవతెలంగాణ-పర్వతగిరి

బీఆర్‌ఎస్ 23వ ఆవిర్భావ దినోత్సవం బిఆర్‌ఎస్ మండల కేంద్రంలో బీఆర్‌ఎస్ మండల కమిటీ ఆధ్వర్యంలో పార్టీ జెండా ఎగురవేసి శుభాకాంక్షలు తెలి పారు. బిఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు రంగు కుమార్,గ్రామ పార్టీ అధ్య క్షులు మెరుగు వెంకన్న ఆధ్వర్యం లో పార్టీ ఆవి ర్భావ దినోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించారు. అలాగే మండలం లోని 33 గ్రామాల్లో బీఆర్‌ఎస్ ఆవిర్భావం సందర్భంగా పార్టీ జెండాలను ఆవిష్కరించారు. బీఆర్‌ఎస్ శ్రేణులు, నాయకులు, కార్యకర్తలు వేడుకలు జరుపుకున్నారు.ఈ కార్యక్రమంలో పర్వతగిరి సర్పంచ్ చింతపట్ల మాలతి, మాజీ జడ్పీటిసి మేడిశెట్టి రాములు, మాజీ ఎంపిపి రంగు రజిత, పర్వతగిరి ఎంపీటీసీ మాడుగులరాజు, మాజీ ఎంపీటీసీ రమేష్, మండల మహిళా అధ్యక్షురాలు విజయ, మండల కార్మిక విభాగం అధ్యక్షుడు తుంగరాజు, వార్డు సభ్యులు నాగుల బాబు, చిన్నపెల్లి కుమార్, చిదురు తిరుపతి, గ్రామ ప్రధాన కార్యదర్శి బోట్లశ్రీకాంత్, నాయకులు నాయకులు గోనె సంపత్, బొట్ల కిష్టయ్య, సముద్రాల, రాజన్న, కొండ వెంకన్న, చిన్నపెల్లి దేవేందర్, జిల్లా శ్రీనివాస్ అర్షం కుమార్ చిన్నపెల్లి శ్రీను, యూత్ నాయకులు పటేల్ రాజు, చేనమల అనీల్, మాడుగుల అఖిల్, రాహుల్, ప్రదిప్, శ్రీకాంత్, అఖిల్, రజినీకాంత్, అర్షం ఆనంద్, రాపాక రవిం దర్, బోట్ల ప్రశాంత్, చిన్నపెల్లి అజయ్, రఘు,కళ్యాణ్ తదితరు లు పాల్గొన్నారు.

చెన్నారావుపేట : టిఆర్‌ఎస్ ఆవిర్భావమే బిఆర్‌ఎస్ ఆవిర్భామని చెన్నారావుపేట గ్రామ అధ్యక్షు డు కందకట్ల సాంబయ్య అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని బిఆర్‌ఎస్ 23వ ఆవిర్భావ దినోత్సవం పురస్క రిం చుకొని గ్రామ పార్టీ ఆధ్వర్యంలో జెండాను ఆవిష్కరిం చారు. ఈ సందర్భంగా మండల కన్వీనర్ కృష్ణారెడ్డి, మాజీ జెడ్పిటిసి రామ్‌రెడ్డిలు మాట్లాడుతూ, పార్టీ జాతీయ స్థాయిలో తెలంగాణ మోడల్ గా దేశమంతా సంక్షేమ అభివద్ధి ఫలాలు అందాలని ప్రభుత్వ పరంగా సంక్షేమ పథకాల ద్వారా లబ్ధి పొందిన ప్రజలతో పాటు పార్టీకి చెందిన అన్ని విభాగాల నేత లు కార్యకర్తలు భాగస్వాములు కావాలన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కుండే మల్లయ్య, జెడ్పి కోఆప్షన్ సభ్యుడు ఎండి రఫీ, మాజీ జెడ్పిటిసి బుర్రి తిరుపతి, పిఎసిఎస్ చైర్మన్ మురారి రవి, బాల్నే వెంకన్న,మాజీ ఎంపిటిసి మాదాసి కుమారస్వామి, లింగం, గట్ల రాంబాబు, రాజు, సాదు నర్సింగరావు, ఉపేందర్, అశోక్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఎల్కతుర్తి : మండల కేంద్రంలో బీఆర్‌ఎస్ 22 ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. హుస్నాబాద్ శాసనసభ్యులు వోడితల సతీష్ కుమార్ ఆదేశాల మేరకు మండలంలోని అన్ని గ్రామాల గ్రామ అధ్యక్షుల ఆధ్వర్యంలో జెండా ఎగరవేసి బాణాసంచా పేల్చి సీట్లు పంపిణీ చేసి సంబరాలు జరుపుకున్నారు. అనంతరం మండల పార్టీ అధ్యక్షులు గోడిశాల సమ్మయ్య గౌడ్ ఆధ్వర్యంలో హుస్నాబాద్‌లోని శుభం గార్డెన్‌లో జరిగే పార్టీ ప్రతినిధుల సభకు తరలివెళ్లారు. ఈ సమావేశానికి మండల ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తరలి వెళ్లారు.

దామెర : బీఆర్‌ఎస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు మండలంలోని అన్ని గ్రామాల్లో నాయకులు, కార్యకర్తలు ఘనంగా నిర్వహించారు. ఒగ్లాపూర్ లో కిన్నెర రమేష్, దమ్మన్నపేటలో పాండవుల బిక్షపతి, ఊరుగొండ , వెంకటాపూర్, పసరగొండ, సింగరాజుపల్లి తదితర గ్రామాల్లోపార్టీ జెండాను ఆవిష్కరించి స్వీట్లు పంపిణీ చేశారు.

నల్లబెల్లి : నర్సంపేట ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి ఆదేశాల మేరకు మంగళవారం బిఆర్‌ఎస్ పార్టీ ఆవిర్భావ వేడుకలను మండలంలోని పల్లె పల్లెలో నిర్వహించి పల్లెలను గులాబీమయం చేసి పార్టీ కార్యకర్తలు, ముఖ్య నాయకులు. ప్రతి గ్రామంలో పార్టీ అధ్యక్షులు పార్టీ జెండాను ఆవిష్కరించి నినాదాలు చేశారు. అనంతరం పార్టీ కార్యకర్త నుండి మొదలుకొని ముఖ్య నాయకుల అందరి చూపు నర్సంపేట బిఆర్‌ఎస్ ప్లీనరీ వైపే. పార్టీ శ్రేణులు పెద్ద సంఖ్యలో నర్సంపేట మార్కెట్ స్థలంలో మంగళవారం నర్సంపేట ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి నిర్వహించిన బిఆర్‌ఎస్ పార్టీ ప్లీనరీ సమావేశానికి బయలుదేరారు.

నెక్కొండ రూరల్ : భారత రాష్ట్ర సమితి (బీఆర్‌ఎస్) ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని నెక్కొండ మండలంలో ఊరూరా ఘనంగా గులాబీ జెండా పండుగను పార్టీ శ్రేణులు నిర్వహించారు. మండలంలోని అలంకానిపేట, రెడ్లవాడ, వెంకటాపురం, పత్తిపాక , పెద్దకోరపోలు , సాయిరెడ్డి పల్లె, మహబూబ్నాయక్ తండా, గోట్లకొండ, అప్పర్రావుపేట మడిపల్లి, కస్నతండా, అజ్మీర మంగ్యా తండా, పిట్టకాయలు బోడుతండా, నెక్కొండ తండా తదితర గ్రామాల్లో గ్రామంల్లో ఘనంగా జరిగింది. కార్యక్రమంలో సర్పంచ్ మాదాసు అనంతలక్ష్మీరవి, నెక్కొండ మండల ఎంపీటీసీల ఫోరం అధ్యక్షులు కర్పూరపు శ్రీనివాస్, రెడ్లవాడ సొసైటీ చైర్మన్ జలగం సంపత్‌రావు, సర్పంచ్ శ్రీలత ప్రసాద్ ,పూర్ణ, సుబ్బారావు, మహబూబ్పాషా, రవి, స్వాతి రమేష్, ఫకీర్, గంగమ్మ, అరవింద్, తులసి వెంకన్న, సరోజ వెంకట్, చీకటి శ్రీనివాస్, ఎంపీటీసీలు వినయ్ కుమారి శ్రీనివాసరావు, అపర్ణ రవీందర్రావు, నాయకులు ఆవుల శ్రీనివాస్, గాంధీ, ఇంద్రసేనారెడ్డి, వీరభద్రం, శ్రీనివాస్, రామచందర్, రాజిరెడ్డి ,కిషన్ ఠాగూర్ , వేణుగోపాల్, శ్రావణ్, శ్రీనివాస్, వెంకన్న, బాలకష్ణ, హరికృష్ణ, శ్రావణ్, శ్రీనివాస్, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

నడికూడ : ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి ఆదేశాల మేరకు మండల పార్టీ అధ్యక్షుడు దూరిశెట్టి చంద్రమౌళి ఆధ్వర్యంలో గ్రామ గ్రామాన గులాబీ జెండా ఎగరవేసి పరకాల పట్టణంలో జరిగే బిఆర్‌ఎస్ ఆత్మీయ సమ్మేళనానికి మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన గులాబీ నేతలు బయలుదేరారు. నడికుడ మండల కేంద్రంతోపాటు, కౌకొండ, సర్వాపూర్, రామకష్టాపూర్, కంటాత్మకుర్, చౌటుపర్తి, ముస్తాలపెళ్లి, చర్లపల్లి, వరికోల్, పులిగిల్ల, రాయపర్తి, నర్సక్కపల్లి, పలు గ్రామాలలో పార్టీ అధ్యక్షుల ఆధ్వర్యంలో గ్రామ సర్పంచులు బిఆర్‌ఎస్ జండా ఆవిష్కరించారు. అనంతరం గ్రామాల్లోని బిఆర్‌ఎస్ నాయకులు భారీగా మోటార్ సైకిల్ ర్యాలీతో పరకాల పట్టణంలోని లలిత కన్వెన్షన్ హాల్లో జరుగుతున్నటువంటి భారత రాష్ట్ర సమితి ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ మచ్చ అనసూర్య రవీందర్, జెడ్పీటీసీ సుమలత కరుణాకర్, బిఆర్‌ఎస్ మండల పార్టీ అధ్యక్షులు దురిశెట్టి చంద్రమౌళి, ప్రధాన కార్యదర్శి నందికొండ గణపతి రెడ్డి, వైస్ ఎంపీపీ చంద కుమారస్వామి, మండల సమన్వయ కమిటీ సభ్యులు,అన్ని గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, గ్రామ కమిటీ అధ్యక్షులు, యూత్ అధ్యక్షులు, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

సంగెం : కాపులకనపర్తి గ్రామ అభివద్ధిలో భాగంగా రోడ్డు వెడల్పు పనులలో బిఆర్‌ఎస్ పార్టీ గద్దెను తొలగించారు. పార్టీ ఆవిర్భావ వేడుకల సందర్భంగా జెండా ఆవిష్కరణ కోసం నూతనంగా జెండా గద్దెను గ్రామ పార్టీ అధ్యక్షుడు సదిరం రవికుమార్ సొంత ఖర్చులతో నిర్మించారు. బుధవారం కాపులకనపర్తి సర్పంచ్ ఎర్రబెల్లి గోపాలరావు, గ్రామ పార్టీ అధ్యక్షుడు సదిరం రవికుమార్ ఆవిష్కరించారు. అనంతరం గ్రామ పార్టీ అధ్యక్షుడు సదిరం రవికుమార్ జెండా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మండల పార్టీ అధ్యక్షుడు పసునూరు సారంగపాణి, జడ్పిటిసి గూడ సుదర్శన్ రెడ్డి, జిల్లా సర్పంచుల ఫోరం అధ్యక్షులు పూలుగు సాగర్ రెడ్డి హాజరైనారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎంపీటీసీ సుతారి బాలకష్ణ, మాజీ సర్పంచులు వెంకట్రాజ్యం,శంకరయ్య, కాపుల కనపర్తి సొసైటీ మెంబర్ సదిరం చేరాలు,వార్డు మెంబర్లు,పార్టీ ఉపాధ్యక్షులు రమేష్,బిఆర్‌ఎస్ పార్టీ గ్రామ ప్రధాన కార్యదర్శి మర్రి లింగమూర్తి, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ఇందిరమ్మ రాజ్యంతోనే రాష్ట్ర అభివృద్ధి



నవతెలంగాణ-కాజీపేట

కేంద్ర బీజేపి రాష్ట్ర టీఆర్ఎస్ ప్రభుత్వాలు రాష్ట్రాన్ని దోచుకుంటూ ప్రభుత్వ ఆస్తులను ప్రైవేటు వ్యక్తులకు అమ్ముకుంటున్నారని సీఎల్పీ నేత, ఏఐసీసీ నెంబర్ మల్లు బట్టి విక్రమార్క అన్నారు. పీపుల్స్ మార్చ్ పాదయాత్ర మంగళవారం హనుమకొండ పశ్చిమ నియోజకవర్గానికి చేరుకోగా ఫాతిమా నగర్ జంక్షన్ నందు బట్టి విక్రమార్కకు కాంగ్రెస్ నాయకులు గజమాలవేసి ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో ఇందిరమ్మ రాజ్యం తీసుకొచ్చిన వైయస్ రాజశేఖర్ రెడ్డి సేవలు మరువలేనివని, ఇందిరమ్మ రాజ్యంతోనే రాష్ట్రం అభివృద్ధి చెందుతుందన్నారు. పాదయాత్రలో భాగంగా అటవీ ప్రాంత ప్రజలు కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకొచ్చిన అటవీ హక్కుల చట్టం నేటి ప్రభుత్వాలు అమలు చేయడం లేదని అటవీ హక్కుల చట్టం అమలు జరగాలంటే కాంగ్రెస్తోనే జరుగుతుందని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కెసిఆర్ సింగరేణి ప్రైవేట్ పరం చేస్తున్నారని, కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణంతో గ్రామాలు ముంపు ప్రాంతాలుగా మారుతున్నాయన్నారు. టీఆర్ఎస్ బీజేపి ప్రభుత్వాలు రాష్ట్ర సంపాదన దోచుకుంటున్నారు. 1200 మంది ప్రాణ త్యాగాలతో ఏర్పాటైన తెలంగాణలో రాష్ట్రము ఏర్పాటు అయితే ఉద్యోగ అవకాశాలు పెరుగుతాయని ఆశించిన యువతకు ఉద్యోగ నియామకాలు జరపకుండా విద్యార్థుల జీవితాలతో రాష్ట్ర ప్రభుత్వం చెలగాటమాడుతుందన్నారు. తెలంగాణ విభజన చట్టంలో కాంగ్రెస్ ప్రభుత్వం కాజీపేట ప్రాంతానికి కోచ్ ఫ్యాక్టరీ మంజూరు చేస్తే గత తొమ్మిది సంవత్సరాలుగా కోచ్ ఫ్యాక్టరీ ఏర్పాటు చేయడంలో కేంద్ర ప్రభుత్వంపై రాష్ట్ర ప్రభుత్వం చేయలేక విఫలమైందన్నారు. డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల నిర్మాణం, వరంగల్ స్మార్ట్ సిటీ మాటనే రాష్ట్ర ప్రభుత్వం మరిచిందని, రాష్ట్రాన్ని అప్పుల పాలు చేస్తూ టీఆర్ఎస్ ప్రభుత్వం పాలన సాగిస్తుంది అన్నారు. రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని ఆశీర్వదించి గెలిపించాలని ఇందిరమ్మ రాజ్యం అధికారంలోకి వస్తే పేదల ఇండ్ల నిర్మాణానికి ఐదు లక్షలు, ఇండ్ల స్థలాలు, మహిళలకు వడ్డీ లేని రుణాలు, బీసీ స్సై అనేక సంక్షేమ పథకాలు అమలవుతాయన్నారు. అనంతరం పాదయాత్ర మడికొండ శ్రీ మెట్టు రామలింగేశ్వర స్వామి దేవస్థానం వరకు కొనసాగింది. ఈ కార్యక్రమంలో ఏఐసిసి సభ్యులు వి.హనుమంతరావు, మాజీ మంత్రి పొన్నాల లక్ష్మయ్య, హనుమకొండ అధ్యక్షులు నాయిని రాజేందర్ రెడ్డి, మాజీ పార్లమెంట్ సభ్యులు సిరిసిల్ల రాజయ్య, మాజీ మేయర్ ఎర్రబెల్లి స్వర్ణ, వర్ధన్నపేట నియోజకవర్గ కోఆర్డినేటర్ నమిండ్ల శ్రీనివాస్, కుంచ రవలి, నరేందర్ రెడ్డి, నాయకులు మహమ్మద్ అంకుష్, సాంబయ్య, సమత, ఇప్ప శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

ఔషధ దుకాణాల్లో తనిఖీలు

అధిక ధరకు విక్రయిస్తున్న దుకాణంపై కేసు నమోదు

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

ఈరోజు హన్మకొండలో లైఫ్ కేర్ ఫార్మసీలో జరిగిన ఆకస్మిక తనిఖీలలో ఒక ఔషధం (డ్రగ్స్ ప్రైజ్ కంట్రోల్ ఆర్డర్)ను ఉల్లంఘించినట్లు హనుమకొండ జిల్లా ఔషధ తనిఖీ అధికారి జన్ను కిరణ్కుమార్ తెలిపారు. ఔషధ తయారీదారుడు నేషనల్ ఫార్మాస్యుటికల్ ప్రాయిగుంగ్ అథారిటీ యాంటీబెటిక్ టాబ్లెట్ లీన్ వన్ నిర్దేశించిన ధర కంటే అదనపు ధరను టాబ్లెట్స్ లేబుల్పైన ముద్రించినట్టు తనిఖీలో గుర్తించారు. ఈ ఔషధం అనగా లైన్-1 (బ్రాంచ్ నెంబర్2206 పదిటాబ్లెట్స్) గాను రూ.450 రూపాయల గాను ముద్రించి అమ్మకం చేస్తున్నారని తెలిపారు. నిజానికి ఈ ఔషధం రూ.366.90లు మరియు 12శాతం జీఎస్టీ కల్పగా రూ.410.90లు కాని దీనికి విరుద్ధంగా బాక్స్పై రూ.450లు ముద్రించి రూ.40లు అదనంగా విక్రయించారన్నారు. అని ఈ ఔషధం సీజ్ చేసి కోర్టుకు సమర్పించి కేసు నమోదు చేసినట్లు తెలిపారు. ఇట్టి తనిఖీలలో వరంగల్ డ్రగ్స్ ఇన్స్పెక్టర్ ఎం. అరవిందకుమార్,భూపాలపల్లి డ్రగ్స్ ఇన్స్పెక్టర్ పీ. పావని పాల్గొన్నారు.



అందరినీ కాపాడుకునే బాధ్యత నాదే



నవతెలంగాణ-కాశిబుగ్గ

పేదరిక నిర్మూలనే నాధ్యేయం

కెసిఆర్ ను కాపాడుకునే బాధ్యత ప్రజలదే

వరంగల్ తూర్పు ఎమ్మెల్యే నరేందర్

ఓసిటీలో అట్టహాసంగా ప్లీనరీ వేడుకలు

నియోజకవర్గం లోని ప్రతి కార్యకర్తను, నాయకున్ని కాపాడుకునే పూర్తి జిమ్మదారి నాదేనని వరంగల్ తూర్పు ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ అన్నారు. మంగళవారం ఓసిటి మైదానంలో జరిగిన ప్లీనరీ వేడుకల్లో భాగంగా ముందుగా ఎమ్మెల్యే నరేందర్ టీఆర్ఎస్ పార్టీ జెండాను ఆవిష్కరించారు. అనంతరం తెలంగాణ తల్లి, ప్రొఫెసర్ జయశంకర్ విగ్రహాలకు పూలమాలలు వేసి, అమరవీరుల స్తూపం వద్ద అమరులకు నివాళులు అర్పించి, ప్లీనరీ సమావేశాన్ని ప్రారంభించారు.. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ తూర్పు నియోజకవర్గంలో పేదలు ఎక్కువగా ఉన్నారని పేదరిక నిర్మూలనే ధ్యేయంగా పనిచేస్తున్నట్లు తెలిపారు. పార్టీలో పని చేస్తున్న ప్రతి ఒక్కరికి అవకాశాలు వచ్చిన రాకున్నా వారిపై తన ప్రేమను రాగాలు ఎల్లప్పుడూ ఉంటాయన్నారు. కెసిఆర్ ఇచ్చిన బాధ్యతతోనే ప్రజలకు సేవ చేస్తున్నట్లు తెలిపారు. కన్ను నుండి కాటివరకు ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రవేశపెట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాలు దేశానికే ఆదర్శంగా నిలిచాయని అన్నారు. కేసీఆర్ ఎదుగుదలను జీర్ణించుకోలేని ప్రతిపక్షాలు ఆయనపై నిరాధార ఆరోపణలు చేస్తున్నాయని మండిపడ్డారు. ఇకనుండి వరంగల్ తూర్పులో కెసిఆర్ ను ఒక్క మాట అన్న తరిమికొడతామని హెచ్చరించారు. ముఖ్యమంత్రి కేటీఆర్, మంత్రి కేటీఆర్ ల సహకారంతో తూర్పు నియోజకవర్గంలో మల్టీస్పెషల్టీ హాస్పిటల్, కలెక్టరేట్ నిర్మాణం, నూతన బస్టాండ్, ఫ్రూట్స్, వెజిటేబుల్ మార్కెట్ ల నిర్మాణం తో పాటు మరెన్నో అభివద్ధి కార్యక్రమాలు చేపడుతున్నట్లు తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు ఆవశ్యకతను రాష్ట్రంలోని పార్టీలతోపాటు, జాతీయస్థాయిలో అన్ని పార్టీలను ఒప్పించి గాంధీయ మార్గంలో రాష్ట్రాన్ని సాధించిన ఘనత ముఖ్యమంత్రి కేసీఆర్ కే దక్కుతుందన్నారు.

పేద ప్రజల కోసం నిరంతరం పనిచేస్తున్న కెసిఆర్ ను కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రజలదేనన్నారు. వరంగల్ తూర్పు లో విచిత్ర పరిస్థితి నెలకొందని భార్య అడిగిందని ఒకరు ఎమ్మెల్యేగా పోటీ చేస్తుండగా, మరొకరు వరంగల్ తూర్పు, పరకాల నియోజకవర్గాల చుట్టూ తిరుగుతున్న ప్రజలు వారిని పట్టించుకున్న పాపాన పోలేదన్నారు. ఏది ఏమైనా తన చివరి రక్తం బొట్టు వరకు కెసిఆర్ ఆశీస్సులతో ప్రజలకు సేవ చేస్తానని అన్నారు. కార్యక్రమంలో వరంగల్ ఎంపీ పసునూరి దయాకర్ మాజీ ఎమ్మెల్యే దొనేపూడి రమేష్ బాబు, నగర మేయర్ గుండు సుధారాణి, బొల్లం సంపత్ కుమార్, హరి రమాదేవి మూగ రామ్మోహన్ రావు, పోల నటరాజ్, సాంబారి సమ్మరావు, వివిధ కార్పొరేషన్ల చైర్మన్లు, కార్పొరేటర్లు, మాజీ కార్పొరేటర్లు, డివిజన్ అధ్యక్షులు, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

పార్లమెంట్ భవనానికి అంబేడ్కర్ పేరు పెట్టాలి : అరూరి





ఘనంగా బిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ ప్లీనరీ సమావేశం

గులాబీ మయమైన వర్ధన్నపేట నియోజకవర్గ కేంద్రం

ఉత్సాహంగా పాల్గొన్న నియోజకవర్గ బీఆర్ఎస్ ప్రతినిధులు

నవతెలంగాణ-వర్ధన్నపేట


కేంద్ర ప్రభుత్వం నిర్మిస్తున్న నూతన పార్లమెంట్ భవనానికి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ పేరు పెట్టాలని బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు వర్ధన్నపేట ఎమ్మెల్యే ఆరూరి రమేష్ అన్నారు. బిఆర్ఎస్ పార్టీ 23వ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని మంగళవారం వర్ధన్నపేట నియోజకవర్గ పార్టీ ప్లీనరీ సమావేశాన్ని వర్ధన్నపేట పట్టణ కేంద్రంలోని లక్ష్మీ గార్డెన్స్లో ఘనంగా నిర్వహించారు. వర్ధన్నపేట నియోజకవర్గ పార్టీ ప్లీనరీ సమావేశానికి నియోజకవర్గ పరిధిలోని పార్టీ ప్రజా ప్రతినిధులు, పార్టీ ప్రతినిధులు భారీగా తరలి వచ్చారు.ఈ సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ వరంగల్ జిల్లా అధ్యక్షులు, వర్ధన్నపేట ఎమ్మెల్యే అరూరి రమేష్ సభా వేదిక వద్ద బీఆర్ఎస్ పార్టీ జెండా ఆవిష్కరించారు. అనంతరం తెలంగాణ తల్లి విగ్రహానికి పూల మాలలు వేసిన ఎమ్మెల్యే అమవీరుల స్థూపానికి నివాళులు అర్పించారు. అనంతరం ఎమ్మెల్యే అరూరి రమేష్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే పలు రాజకీయ తీర్మానాలను ప్రవేశపెట్టారు. ఎమ్మెల్యే ప్రవేశపెట్టిన రాజకీయ తీర్మానాలను సభ ఏకగ్రీవంగా ఆమోదం తెలిపింది. అనంతరం నియోజకవర్గ పార్టీ ప్రతినిధులు పలు అంశాలపై ప్రతిపాదనలతో తీర్మానాలు ప్రవేశ పెట్టగా వాటిని మరికొందరు నేతలు బలపర్చారు. నేతలు ప్రవేశపెట్టిన ప్రతిపాదనలలో వ్యవసాయం, రైతు సంక్షేమం, మహిళా సంక్షేమం, సామాజిక భద్రత, బిసి సంక్షేమం, దళిత, గిరిజన, మైనారిటి సంక్షేమం, విద్యా ఉద్యోగం, పల్లె, పట్టణ ప్రగతి, ధరల పెరుగుదల, మోడీ వైఫల్యం, ప్రభుత్వ రంగ సంస్థల అమ్మకానికి పెట్టడం, తెలంగాణ ప్రభుత్వంపై కేంద్ర ప్రభుత్వ వివక్ష, దర్యాప్తు సంస్థల దుర్వినియోగం, బిఆర్ఎస్ పైన దాడులు వంటి అంశాల పై పలువురు నేతలు ప్రతిపాదనలు చేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ వర్ధన్నపేట నియోజకవర్గ పరిధిలో ఇప్పటి వరకు సంక్షేమ పథకాల ద్వారా రూ. 2369.77 కోట్ల నిధులను అందించడం జరిగిందని అలాగే నియోజకవర్గ పరిధిలో వివిధ అభివృద్ధి పనులకు రూ. 1784.60కోట్లతో అనేక అభివృద్ధి పనులను చేపట్టిన ట్లు మొత్తం రూ. 4124.67కోట్లతో వర్ధన్నపేట నియోజక వర్గం లో ఖర్చు చేసినట్లు తెలిపారు. ప్రతీ నిత్యం ప్రజలకు అందు బాటులో ఉంటూ నియోజకవర్గ అభివృద్దే ధ్యేయంగా నిరంతరం కృషి చేస్తున్నట్లు తెలిపారు. ఇంకా నియోజకవర్గంలో చేపట్టాల్సిన పనులలో పలు రోడ్ల నిర్మాణం, ఏయిర్ పోర్ట్ నిర్మాణం, జక్కాలోద్దిలో రూ.5కోట్లతో స్టేడియం నిర్మాణం చేపట్టడం. ఆలయాలు, మసీద్ లు, చర్చిల అభివృద్ధి, కమ్యూనిటీ భవనాల నిర్మాణం ఇంకా అనేక చేపట్టాల్సిన అవసరం ఉందని పేర్కొ న్నారు. తెలంగాణ రాష్ట్రంలో సంక్షేమ, అభివృద్ధి కార్యక్ర మాలు దేశానికి అందించేందుకు సీఎం కెసిఆర్ అడుగులు వేస్తున్నారని అందుకు బిఆర్ఎస్ పార్టీ కుటుంబ సభ్యులైన మనం ముఖ్యమంత్రి కేసీఆర్ కి అండగా నిలవాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. ఢిల్లీలో గులాబీ జెండా ఎగుర వేయడమే లక్ష్యంగా ముందుకు వెళ్లాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు ఎంపీపీలు ,జడ్పీటీసీలు, మున్సిపల్ చైర్పర్సన్, కౌన్సిలర్లు, సర్పంచులు ఎంపిటీసీలు, పార్టీ మండల అధ్యక్షులు పాల్గొన్నారు.














మానసికోల్లాసానికి క్రీడలు దోహదపడతాయి : సర్పంచ్



నవతెలంగాణ-నర్మెట్ట

ఐక్యమత్యానికి, మానసిక ఉల్లాసానికి క్రీడలు ఎంతగానో దోహదపడతాయని సర్పంచ్ రామిని శివరాజ్ అన్నారు. మంగళవారం నర్మెట్ట మండలంలోని మచ్చుపహాడ్ గ్రామంలో స్పోర్ట్స్ యూత్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఎంపీఎల్ (మచ్చు పహాడ్ ప్రీమియర్‌లీగ్) క్రికెట్‌లో విన్నర్‌గా నిలిచిన అభి రైడర్, రన్నర్‌గా నిలిచిన కేపికింగ్స్ జట్టులకు మనీ ప్రైజ్, బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గెలుపోటములు సహజమని ఒక క్రీడాకారుడుగా ఓటమిని అంగీకరించాలన్నారు. ఈ కార్యక్రమంలో స్పోర్ట్స్ యూత్ అధ్యక్షుడు, పర్షరాములు, మాజీ అధ్యక్షులు ప్రవీణ్, అంబేద్కర్, రాజు, సీనియర్ క్రీడాకారులు పాల్గొన్నారు.

కస్తూర్బా టీచింగ్ నాన్ టీచింగ్ సిబ్బందిని బదిలీ చేయండి



నవతెలంగాణ-గూడూరు

దీర్ఘ కాలికంగా పనిచేస్తున్న టీచింగ్ నాన్ టీచింగ్ సిబ్బందిని బదిలీ చేయాలని కస్తూర్బా జీసిడిఓ విజయ్ కుమారి, మండల విద్యాశాఖ అధికారి శ్రీదేవికి టీబీఎస్ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి భూకే సురేష్ నాయక్ వినతిపత్రం అందజేశారు. మంగళవారం గూడురు మండల కేంద్రంలోని బ్రాహ్మణపల్లి కస్తూరిబా గాంధీ బాలికల పాఠశాలలో అందజేయడం జరిగింది. కేజీబీవీ పాఠశాలలో గత కొన్ని సంవత్సరాల నుండి దీర్ఘ కాలికంగా విధులు నిర్వహిస్తున్న సిబ్బంది మూలంగా అనేక సమస్యలు ఎదురవుతున్నాయని, తక్షణమే లాంగ్ స్టాండింగ్ ఉన్న టీచింగ్ నాన్ టీచింగ్ సిబ్బందిని బదిలీ చేయాలని కోరారు.

మేడేను ఘనంగా నిర్వహించాలి

సీఐటీయూ జిల్లా అధ్యక్షులు ఆకుల రాజు పిలుపు



నవతెలంగాణ-మహబూబాబాద్

ప్రపంచ కార్మిక దినోత్సవం మే డేను గ్రామ గ్రామాన వాడవాడనా ఎర్రజెండాలు ఎగురవేసి కార్మిక కర్షక ఐక్యతను చాటాలని సీఐటీయూ జిల్లా అధ్యక్షులు ఆకుల రాజు, భవనిర్మాణ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి తడబోయిన శ్రీశైలం పిలుపు నిచ్చారు. సీఐటీయూ అనుబంధ భవనిర్మాణ కార్మిక సంఘం జిల్లా కమిటీ సమావేశం ఎండీ ఉస్మాన్ అధ్యక్షతన మంగళవారం జరిగింది. ఈ సమావేశం కార్యాలయంలో జరగగా ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఆకుల రాజు మాట్లాడుతూ కార్మిక రంగం వీరోచిత పోరాటాల ఫలితంగా సాధించుకున్న కార్మిక హక్కులను కాలరాస్తుందని, కార్పొరేట్ శక్తులకు దాసోహం అయిన కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కార్మిక శక్తిని దోపిడీ చేయడాన్ని కార్మికులంతా ఐక్యంగా ప్రతిఘటించాలని కోరారు. కార్మికుల పోరాడి సాధించుకున్న అనేక హక్కులను కాలరాయడం కోసం కేంద్ర ప్రభుత్వం ప్రయత్నం చేస్తుందని దానికి వ్యతిరేకంగా ఐక్య పోరాటాలకు సిద్ధం కావాలని కోరారు. ఈ సమావేశంలో సిఐటియు జిల్లా కార్యదర్శి కుంట ఉపేందర్, గుణగంటి మోహన్, గారే కోటేశ్వరరావు, ముల్కమురళి, కారపాటి వెంకన్న, మల్సూర్, పొనుగోటి యాదగిరి, నాగరాజు, సాయికుమార్, పాల్గొన్నారు.

కేసీఆర్‌తోనే అన్ని వర్గాల అభివృద్ధి

రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి



నవతెలంగాణ-పెద్దవంగర

సీఎం కేసీఆర్‌తోనే రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజలు అభివృద్ధి చెందుతున్నారని రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు అన్నారు. దేవరుప్పులలో నిర్వహించిన పాలకుర్తి నియోజకవర్గ పార్టీ ప్రతినిధుల సభకు మండలం నుండి మంగళవారం బీఆర్ఎస్ శ్రేణులు భారీ ఎత్తున తరలివెళ్లారు. మండల కేంద్రంలో కార్యకర్తల తరలింపు ఏర్పాట్లను పరిశీలించడానికి వచ్చిన మంత్రి ఎర్రబెల్లికి మహిళలు కోలాటాలతో ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా మంత్రి దయాకర్ రావు మాట్లాడుతూ సీఎం కేసీఆర్ సారథ్యంలో తెలంగాణ అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతోందన్నారు. రైతుల కరెంటు కష్టాలు తీరాయని, సాగునీటి ప్రాజెక్టులతో అన్ని గ్రామాలకూ నీరుఅందడంతో, పంటలు పుష్కలంగా పండుతున్నాయన్నారు. రైతుబంధు, రైతు బీమా, పంటకు గిట్టుబాటు ధర, కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి రైతులకు ఆసరా అవుతున్నామన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ఫించన్లు, కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాల ద్వారా పేదవాళ్లకు అండగా నిలుస్తున్నామన్నారు. రైతులకు బీజేపీ చేసిందేమీ లేదన్నారు. బీజేపీ పాలిత రాష్ట్రాలకు అధిక నిధులు కేటాయిస్తున్న కేంద్రం, తెలంగాణపై ఆది నుంచి కక్ష సాధింపునకు పాల్పడుతోందని విమర్శించారు. అంతకుముందు బీఆర్ఎస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా మండలంలోని అన్ని గ్రామాల్లో అధ్యక్షులు పార్టీ పతాకాన్ని ఆవిష్కరించి, దేవరుప్పులకు సభకు తరలివెళ్ళారు. సభకు తరలివెళ్లిన వారిలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు ఈదురు ఐలయ్య, మండల అభివృద్ధి కమిటీ చైర్మన్ వెనుకదాసుల రామచంద్రయ్య శర్మ, ఎంపీపీ ఈదురు రాజేశ్వరి, జెడ్పీటీసీ శ్రీరామ్ జ్యోతిర్మయి సుధీర్, మండల ప్రధాన కార్యదర్శి శ్రీరాం సంజయ్ కుమార్, ఎంపీటీసీల ఫోరం జిల్లా కన్వీనర్ బానోత్ రవీందర్ నాయక్, గ్రామ పార్టీ అధ్యక్షుడు బోనగిరి లింగమూర్తి, జలగం శేఖర్, ఇమ్మడి వెంకన్న, యాకయ్య, కుమారస్వామి, వెంకన్న, మహేష్ తదితరులు ఉన్నారు.

ఈ నెల 30న ప్రవేశ పరీక్ష

నవతెలంగాణ-తొర్రూరు

ఉన్నత చదువులకు పాఠశాల, ప్రాథమిక విద్యనే పునాది అని వందేమాతరం ఫౌండేషన్ ఫౌండర్ రవీంద్ర మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. మహబూబాబాద్, వరంగల్, హనుమకొండ, సూర్యాపేట, జనగామ, ములుగు, భూపాలపల్లి జిల్లాలకు చెందిన 6, 7, 8వ తరగతుల పేద బాలురకు ఉచిత విద్య అవకాశం కల్పిస్తున్నామన్నారు. ఇందుకుగాను ఈనెల 30న ఆదివారం స్థానిక నితిన్ భవన్లో ప్రవేశ పరీక్ష నిర్వహిస్తున్నామని తెలిపారు. ఇంగ్లీష్ మీడియం విద్యార్థులకు మాత్రమే అవకాశం ఉంటుందని, రాష్ట్ర విద్యాశాఖ పాఠ్య ప్రణాళికలోని కనీస విద్యా ప్రామాణాలతో ప్రవేశ పరీక్ష ద్వారా విద్యార్థులను ఎంపిక చేస్తామ న్నారు. ప్రతిభ కనబరిచిన విద్యార్థులను ఎంపిక చేసి ఉచిత భోజనం, వసతి సౌకర్యాలతో రెసిడెన్షియల్ కంప్యూటర్, గురుకుల విద్య కూడా అందించబడుతుందని, పూర్తి వివరాలకు 9110383887, 9492148158, 8074357700 నెంబర్లను సంప్రదించగలరని ఆయన తెలిపారు.

క్రికెట్ క్రీడలను ప్రారంభించిన హుస్సేన్ నాయక్



నవతెలంగాణ-గూడూరు

మండలం నాయకపల్లీ గ్రామంలో నిర్వహిస్తున్న ఎంపీఎల్ సీజన్ 2 క్రికెట్ క్రీడోత్సవానికి ముఖ్య అతిథిగా బిజెపి గిరిజన మోర్చా రాష్ట్ర అధ్యక్షులు జాటోతు హుస్సేన్ నాయక్ క్రికెట్ క్రీడలను మంగళవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షుడు సాయి కుమార్ గారు,నాయకులు శ్రీనివాస్ రెడ్డి, బూత్ అధ్యక్షులు సాయి బాబు, విక్రమ్ వీరయ్య గూడూరు మాజీ ఎంపీపీ చెల్పూరీ వెంకన్న, గిరిజన మోర్చా జిల్లా అధ్యక్షుడు రాంబాబు, మండల ప్రధాన కార్యదర్శి రాసమల్ల వెంకన్న,ప్రసన్న కుమార్ సీతారాం, యువకులు క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ నాయకుల పరామర్శ



నవతెలంగాణ-గూడూరు

మండలంలోని పోనుగోడు గ్రామానికి చెందిన కనుకుల లేనిన్ గత కొన్ని నెలలుగా బ్రెయిన్ ట్యూమర్ వ్యాధితో చికిత్స అనంతరం ఇంటికి వచ్చిన సందర్భంగా గూడూర్ కాంగ్రెస్ నాయకులు మంగళవారం పరామర్శించి ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో మైనార్టీ రాష్ట్ర నాయకులు యాకుబ్ పాషా, బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులును నావత్ రమేష్, మండల పార్టీ అధ్యక్షులు కత్తి స్వామి, యూత్ మాజీ అధ్యక్షులు బుడిపే సతీష్ గౌడ్, మండల నాయకులు శ్రీనివాసులు పాల్గొన్నారు.

రైతులను నిండా ముంచేస్తున్న వడగళ్ల వాన

నవతెలంగాణ-బచ్చన్నపేట

గత మూడు రోజులుగా వరుణ దేవుడు బచ్చన్నపేట రైతులను ఎటు కోలుకోకుండా చేస్తున్నాడు. మంగళవారం సాయంత్రం 6 గంటల నుండి 8 గంటల వరకు నిర్విరామంగా కురిసిన వర్షాలే సాక్షాలుగా చెప్పవచ్చు. వరుణ దేవుడు రైతులపై తనప్రతాపాన్ని చూపించాడు అనడానికి గత మూడు రోజులుగా మండలాన్ని అతలాకుతలం చేస్తున్న ప్రకృతే నిలయం అని చెప్పవచ్చు.



వివోఏల సమస్యలు పరిష్కరించాలి









నవతెలంగాణ-కొత్తగూడ

ఐకెపి వివోఏల సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఆదివాసి టీచర్స్ ఫెడరేషన్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు చాట్ల నాగేశ్వరరావు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మండల కేంద్రంలో వివోఏలు చేస్తున్న సమ్మె 9వ రోజుకు చేరుకున్న సందర్భంగా ఏటీఎఫ్ ఆధ్వర్యంలో వివోఏలకు సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తొమ్మిది రోజులుగా నిరవధిక సమ్మె చేస్తున్న వారిని పట్టించుకోకపోవడం, వారి సమస్యల పరిష్కారానికి మార్గం చూడకపోవడం ప్రభుత్వ నిర్లక్ష్యమేనన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం స్పందించి వివోఏల న్యాయపరమైన డిమాండ్లను పరిష్కరించాలని డిమాండ్ చేశారు.ఆయన వెంట ఏటీఎఫ్ జిల్లా కార్యదర్శి కల్తీ ఎల్లయ్య, వివోఏ సంఘం అధ్యక్షులు సమ్మలాల్, వివోఏలు వాసం సురేష్, గణపతి, మాలోతు దేవ్‌సింగ్, పద్మ, లక్ష్మి, సుజాత, కుమారస్వామి, శ్రీదేవి పాల్గొన్నారు.

బయ్యారం : రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న 18 వేల ఐకెపి వివోఏల ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలు, వారి న్యాయమైన డిమాండ్లను వెంటనే పరిష్కరించాలని సేవాలాల్ సేన మహబూబాబాద్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ భూక్యా రవి నాయక్ డిమాండ్ చేశారు. మండల కేంద్రంలో ఐకేపీ వివోఏ ఉద్యోగుల దీక్ష శిబిరాన్ని మంగళవారం సందర్శించి, 9వ రోజు చేరుకున్న వారి దీక్షకు సంపూర్ణ మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వెంటనే ఐకేపీ వివోఏ ఉద్యోగులకు కనీస వేతనం 26వేలకు పెంచి, పిఆర్సి అమలు చేయాలని, వేతనాలను నేరుగా వారి వ్యక్తిగత ఖాతాలో జమ చేయాలని అన్నారు. ఇప్పటికైనా స్థానిక ఎమ్మెల్యే, ప్రభుత్వ యంత్రాంగం స్పందించి, ఐకెపి వివోఏల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో భవిష్యత్తు కార్యాచరణ చూపిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సేవాలాల్ సేన జిల్లా కార్యదర్శి తేజావత్ రవీందర్ నాయక్, టిఎస్‌టిటిఎఫ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, తెలంగాణ బీసీ సంఘం నాయకులు, ఐకేపీ వివోఏ ఉద్యోగుల సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

దంతాలపల్లి : దంతాలపల్లి మండల కేంద్రంలో కళ్ళకు గంతలు కట్టి ఐకెపి వివోఏల డిమాండ్ల సాధనకై చేస్తున్న నిరవధిక సమ్మె మంగళవారం 9వ రోజుకు చేరుకున్నది. రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు కళ్లకు గంతలు కట్టి నిరసన తెలియజేయడం జరిగింది. దళిత శక్తి ప్రోగ్రాం జిల్లా ప్రధాన కార్యదర్శి ఐలపాక వెంకన్న వివోఏలకు సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కనీస వేతనం 26 వేలు చెల్లించాలి. సెర్ప్ ద్యోగులుగా గుర్తించాలి, ఉద్యోగ భద్రత కల్పించాలి, పదిలక్షల సాధారణ భీమా కల్పించాలనీ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో దేవేందర్, వివోఏ సంఘం అధ్యక్షుడు చిల్ల నిరంజన్, కార్యదర్శి రమ, కోశాధికారి మంజుల, కరుణ, రమణమ్మ, సోమశేఖర్, వెంకన్న, అనిత, పద్మ, ఉమేష్ తదితరులు పాల్గొన్నారు.

గూడూరు : వీవోఏల సమ్మె మంగళవారం 9వరోజుకు చేరింది. వివోఏలు కళ్ళకు గంతలు కట్టుకొని నిరసన వ్యక్తం చేశారు.ఈసమ్మెలో మండల వివోఏల యూనియన్ అధ్యక్షురాలు దారం శ్రీలత, కార్యదర్శి నానబాల పురుషోత్తం, కోశాధికారి మల్లెపోయిన శ్రీలత, క్లస్టర్‌బాధ్యులు కళ్యాణ్, లక్ష్మయ్య, సుగుణ, మల్లేష్,వెంకటలక్ష్మి, రాజు,రమేష్‌లు పాల్గొన్నారు.

నెల్లికుదురు : వివోఏల సమస్యలను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించకుండా వివోఏల అందరిని కలుపుకొని సిఐటియు ఆధ్వర్యంలో ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని సీఐటీయూ మండల కార్యదర్శి ఈసంపల్లి సైదులు, సీపీఎం మండల కార్యదర్శి పెరుమాళ్ళ తిలక్ బాబు ప్రభుత్వాన్ని హెచ్చరించారు. మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయం ముందు ఐకెపి సర్ప్ వివోఏల సమ్మె మంగళవారం నాటికి 9వ రోజు చేరుకోగా కండ్లకు గంతలు కట్టుకొని నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా దీనికి బిఎస్‌పి జిల్లా కన్వీనర్ దార్ల శివరాజ్ సంఘీభావం తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ వివోఏలు మేము సమ్మె నిర్వహిస్తామని గతంలో టోకెన్ నోటీసు ఇచ్చినప్పటికీ ఏం సమాధానం రాకపోవడంతో మేము ఈ సమ్మెను నిర్వహిస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో వివోఏలు బిర్రు యాకయ్య, హనుమంతు, విజయలక్ష్మి, ఆదిలక్ష్మి, శ్వేత, స్వప్న, రేణుక, నాసిహత్ బేగం, హైమా, బాలాజీ, శ్రీను, రమేష్, మంజుల, మౌనిక, ఉష, అశోక్, ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

గార్ల : వివోఏల సమస్యలను ప్రభుత్వం పరిష్కరించేంత వరకు ఉద్యమం కొనసాగుతుందని రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ వెలిశాల సుధాకర్ అన్నారు. తెలంగాణ ఐకేపీ వివోఏ ఉద్యోగుల సంఘం (సీఐటీయూ) మండల కమిటీ అధ్వర్యంలో చేపట్టిన సమ్మె మంగళవారం 9వ రోజుకు చేరుకున్న సందర్భంగా ఆయన మాట్లాడారు. తెలంగాణలో 18 వేల మందితో ప్రభుత్వం శ్రమ దోపిడికి పాల్పడుతుందని వందల్లో వేతనాలు ఇచ్చి లక్షలలో పనులు చేయించుకుంటుందని మండిపడ్డారు. ప్రతి ఒక్క వివోఏతో వెట్టి చాకిరీ చేయించుకోవడంలో తెలంగాణ రాష్ట్రాన్ని మించిన మరో రాష్ట్రం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా వివోఎల డిమాండ్ల పరిష్కరించని యెడల సమ్మెను ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ సమ్మెకు ఐద్వా మండల కమిటీ నుండి మల్లెల నాగమణి, ఆశ వర్కర్లు పందుల రమాదేవి, కౌసల్య, ఆశాకుమారి సంఘీభావం తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ మండల కార్యదర్శి కె.శ్రీనివాస్, గిరి ప్రసాద్, సంఘం రాష్ట్ర నాయకులు కె.శోభారాణి, నాయకులు ఉమా, వినోద, సైదులు తదితరులు ఉన్నారు.





ఘనంగా ప్రపంచ మలేరియా దినోత్సవ ర్యాలీలు









నవతెలంగాణ-మహబూబాబాద్

ప్రపంచ మలేరియా దినోత్సవంపురస్కరించుకొని జిల్లా వైద్యాధికారి డాక్టర్ హరీష్ రాజు గవర్నమెంట్ జనరల్ హాస్పిటల్‌లో ర్యాలీని మంగళవారం ప్రారంభించారు. వైద్యాధికారి మాట్లాడుతూ, దోమల ద్వారా మలేరియా,డెంగ్యు, ఫైలేరియా, చికెన్ గునియా, వ్యాధులు సంభవించునని, దోమలు పెరగకుండా, డ్రైడే డ్రైడే పాటించాలని కోరారు. పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని, నీళ్ల నిలువ ఉండకుండా చూడాలని సూచించారు. దోమల భారీ నుండి రక్షించుకోవాలంటే మస్కిటో నెట్స్ వాడాలని, మురికి కాలువలో వాడిన ఇంజన్ ఆయిల్ గనుక పోస్తే లార్వా చనిపోతుందని పేర్కొనడం జరిగింది. జ్వరం వస్తే దగ్గరలో ఉన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో సంప్రదించి మలేరియా రక్త పూతలు ఇవ్వాలని, ప్రజలలో అవగాహన కల్పించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా గవర్నమెంట్ జనరల్ హాస్పిటల్ నుండి నెహ్రూ సెంటర్ వరకు వైద్య సిబ్బంది, బిఎస్సి నర్సింగ్ స్టూడెంట్స్‌తో ర్యాలీ నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ సుధీర్ రెడ్డి, డిప్యూటీ డిఎం హెచ్ఓ డాక్టర్ అంబరీష్, డాక్టర్ బిందు శ్రీ, జనరల్ హాస్పిటల్, సూపరిడెంట్ డాక్టర్ వెంకన్న,డిప్యూటీ మాస్ మీడియా ఇన్చార్జి కెవి రాజు, పురుషోత్తం హెల్త్ ఎడ్యుకేటర్, హెచ్ ఈ ఓ గోపీచంద్,, సిహెచ్ఓ కష్టార్జున రావు, అర్బన్ వైద్యాధికారి, రౌఫ్, రామకృష్ణ, హెచ్ఈఓ, ఆశా కార్యకర్తలు మరియు వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

తొర్రూరు : జాతీయ కీటక జనిత వ్యాధుల నియంత్రణ కొరకు ప్రతీ ఒక్కరూ పాటుపడాలని డిప్యూటీ డిఎం అండ్ హెచ్ఓ డాక్టర్ గుండాల మురళీధర్ పిలుపునిచ్చారు. మంగళవారం ప్రపంచ మలేరియా దినోత్సవం సందర్భంగా స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఆరోగ్య సిబ్బందితో భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడారు. దోమకాటు వలన మలేరియా జ్వరం, బోదకాలు, మెదడు వాపు, డెంగ్యూ, చికెన్ గున్యా ప్రధానంగా వ్యాప్తి చెందుతాయన్నారు. వీటి నివారణ కొరకు దోమలు పుట్టకుండా, కుట్టకుండా చూసుకోవాలని సూచించారు. వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు పరిసరాలుగా ఉంచుకోవాలన్నారు. పరిసరాలు పరిశుభ్రంగా ఉంటే వ్యాధులు దరిచేరవన్నారు. వైద్యుల సూచనలను ప్రతి ఒక్కరూ పాటించాలన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ మీరాజ్, ప్రియాంక, డాక్టర్ మానస, డాక్టర్ నిరంజనీ, సబ్ యూనిట్ ఆఫీసర్ యాకయ్య, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ విజయ్ కుమార్, డిప్యూటీ పారామెడికల్ ఆఫీసర్ వనాకర్ రెడ్డి, స్టాఫ్ నర్సులు, అనంత లక్ష్మి, జయమని, సూపర్‌వైజర్లు,ఏయన్‌యంలు, హెల్త్ అసిస్టెంట్‌లుపాల్గొన్నారు.

కొత్తగూడ : మన ఇంటి, కార్యాలయాల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం మన అందరి బాధ్యత అని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ శివప్రసాద్ అన్నారు. ప్రపంచ మలేరియా దినోత్సవం సందర్భంగా మలేరియాను నివారిద్దమంటూ నినాదాలు చేస్తూ ర్యాలీ నిర్వహించి మానవహారం చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దోమతెరలు వాడడం ద్వారా మలేరియా రాకుండా నివారించవచ్చని అన్నారు. ప్రతి శుక్రవారం డ్రైడే పాటించి దోమల నివారణకు సహకరిస్తే మలేరియాను పూర్తిగా నివరించవచ్చని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఈఎంఆర్ఎస్ ప్రిన్సిపాల్ హేమంత్, హెల్త్ సూపర్ వైజర్ ఆంజనేయులు, హెల్త్ అసిస్టెంట్ శ్రవణ్, రాము, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

నెల్లికుదురు : ప్రతి ఒక్కరూ పరిసరాల పరిశుభ్రత ప్రతి ఒక్కరి బాధ్యతగా ప్రహరించాలని స్థానిక ప్రభుత్వ వైద్యాధికారి డాక్టర్ వంశీకృష్ణ అన్నారు. మండల కేంద్రంలోని ప్రపంచ మలేరియా దినోత్సవం సందర్భంగా ర్యాలీ నిర్వహించే కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జ్వరం బోధకాలు మెదడువాపు డెంగ్యూ చికెన్ గున్యా తదితర వ్యాధులు వచ్చే అవకాశాలు న్నాయని దోమలు కుట్టకుండా ప్రతి ఒక్కరు జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో హెచ్ఈఓ వెంకటేశ్వర్లు, సూపర్వైజర్లు మంగమ్మ, రవి, శ్రీనివాస్, నర్సు స్టాఫ్ ఫార్మసిస్టర్, ఏఎన్ఎంలు, ఆశ వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

గూడూరు : అయోధ్యపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో ప్రపంచ మలేరియా దినోత్సవ ర్యాలీని వైద్య అధికారి యమునా ఆధ్వర్యంలో నిర్వహించారు. పలు నినాదాలు చేశారు మలేరియా నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. ప్రతీ శుక్రవారం ఫ్రైడే, పరిసరాల పరిశుభ్రత, డ్రైనేజీ వ్యవస్థ శుభ్రత పాటించాలని సూచించారు. ర్యాలీలో హెచ్ఈవో లోక్యానాయక్, పిహెచ్ఎన్ కోమల, వైద్య సిబ్బంది హెల్త్ అసిస్టెంట్లు, ఏఎన్ ఎంలు పాల్గొన్నారు.



గార్ల : మలేరియా నివారణకు పరిసరాలను ప్రతి ఒక్కరు పరిశుభ్రంగా ఉంచుకోవాలని సర్పంచ్ అజ్మీర బన్సీలాల్, ఎంపీపీ శివాజీ చౌహన్‌లు అన్నారు.జాతీయ కీటక జనిత వ్యాధి నియంత్రణ కార్యక్రమంలో భాగంగా ముల్కనూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం అధ్వర్యంలో ప్రపంచ మలేరియా దినోత్సవం సందర్భంగా మండల కేంద్రంలోని సిహెచ్‌సి నుండి పట్టణ పురవీధులలో ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ అవినాష్ మాట్లాడుతూ దోమతెరలు వాడడం ద్వారా మలేరియా రాకుండా నివారించవచ్చునని, అలాగే పరిసరాల పరిశుభ్రత మన అందరి బాధ్యత అని ప్రజలకు తెలియజేశారు. అనంతరం కమ్యూనిటీ ఆరోగ్య కేంద్రంలో ఏఎన్ఎంలకు, ఆశావర్కర్లకు, అవగాహన సమావేశం నిర్వహించారు. ప్రతి శుక్రవారం డ్రైడేపాటించి దోమల నివారణకు సహకరిస్తే మలేరియాను పూర్తిగా నివారించ వచ్చని వివరించారు. ఈ ర్యాలీ అవగాహన సదస్సులో ఎంపీటీసీ శీలంశెట్టి రమేష్, డాక్టర్ రాజకుమార్, సూపర్ వైజర్‌లు శ్రీహరి, ఇస్మాయిల్ బేగ్, రాధాకృష్ణ, బుజ్జమ్మఏఎన్ఎంలు, ఆశ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ దేశానికే దిక్సూచి : మంత్రి ఎర్రబెల్లి

నవతెలంగాణ-దేవరుప్పుల

తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి సంక్షేమ పథకాలు దేశానికి దిక్సూచిగా నిలిచాయని రాష్ట్ర పంచాయతీ రాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు అన్నారు. టిఆర్ఎస్ 23వ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని పాలకుర్తి నియోజకవర్గం లోని దేవరుప్పులలో నిర్వహించిన ప్లీనరీ సందర్భంగా తెలంగాణ తల్లి విగ్రహానికి పూలమాల వేసిన మంత్రి ఎర్రబెల్లి ప్లీనరీ వద్ద ఏర్పాటుచేసిన అమరవీరుల స్తూపం వద్ద నివాళులు అర్పించారు. అనంతరం మంత్రి ఎర్రబెల్లి బిఆర్ఎస్ జండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మంత్రి ఎర్రబెల్లి మాట్లాడుతూ 60 సంవత్సరాలు జరగని అభివృద్ధిని సీఎం కేసీఆర్ 9 ఏళ్లలో చేసి చూపెట్టాడని, బంగారు తెలంగాణగా తీర్చి దిద్దుచున్నాడని తెలిపారు. తెలంగాణ ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాలను బిజెపి కాంగ్రెస్ పాలిత రాష్ట్రాల్లో ఎందుకు అమలు చేయడం లేదని ప్రశ్నించారు. తెలంగాణ పల్లెల్లో జరిగిన అభివృద్ధి సంక్షేమ పథకాలను చూసిన కేంద్ర ప్రభుత్వం తెలంగాణలోని గ్రామీణ అభివృద్ధి శాఖకు అనేక అవార్డులను అందజేసిందని తెలిపారు.ఎకరానికి రూ. 10వేలు పంట పెట్టుబడి పరిహారం అందిస్తూ రైతుకు పెద్దన్నగా కేసీఆర్ అండగా నిలిచాడన్నారు. తెలంగాణ అందిస్తున్న పదివేలకు తోడు కేంద్రం నుండి మరో 10,000 ఇప్పించాలని బిజెపి నాయకులకు మంత్రి ఎర్రబెల్లి సవాల్ విసిరారు. తెలంగాణ ప్రభుత్వం పై దాడి చేస్తున్న బీజేపీ, కాంగ్రెస్‌ల కుట్రలను కార్యకర్తలు తిప్పి కొట్టాలని పిలుపునిచ్చారు. ప్లీనరీలో పలు తీర్మానాలను ప్రవేశపెట్టి ఆమోదించారు. ప్లీనరీ సందర్భంగా దేవరుప్పుల మండలం గులాబీమయమయ్యింది. కార్యకర్తల సందడితో ప్లీనరీ అట్టహాసంగా జరిగింది. ప్లీనరీలో తెలంగాణ సాంస్కృతి, సంప్రదాయాల కళ ప్రదర్శన కార్యకర్తలను ఆకట్టుకున్నాయి.ఈ కార్యక్రమంలో ఎర్రబెల్లి ట్రస్ట్ చైర్ పర్సన్ ఎర్రబెల్లి ఉషా దయాకర్‌రావు, మాజీ ఎమ్మెల్యే డాక్టర్ నెమరుగొమ్ముల సుధాకర్ రావు, జిల్లా నాయకులు పల్ల సుందర్ రాంరెడ్డి,మండల అధ్యక్షుడు కార్యదర్శి తీగల దయాకర్, చింత రవి, ఎంపీపీలు నల్ల నాగిరెడ్డి, బస్వ సావిత్రి మల్లేష్, ధారావత్ జ్యోతి, ఈదూరి రమాదేవి ఐలయ్య, టిఆర్ఎస్ మండల అధ్యక్షులు పసునూరి నవీన్, మునావత్ నరసింహ నాయక్, జెడ్పిటిసిలు పల్ల భార్గవి, పుస్కూరి శ్రీనివాసరావు, సత్తెమ్మ, జీసిసి మాజీ చైర్మన్ ధరావత్ మోహన్ గాంధీ నాయక్, జాటోత్ నెహ్రూ నాయక్,నరసింహారెడ్డి నియోజకవర్గంలోని ముఖ్య నాయకులు, ప్రజా ప్రతినిధులు బిఆర్ఎస్ శ్రేణులు పాల్గొన్నారు.



బూత్ కమిటీలను పటిష్టం చేయాలి

బీజేపీ జిల్లా ఇన్‌చార్జి పాపారావు

నవతెలంగాణ-పాలకుర్తి

బిజెపి బూత్ కమిటీలను పటిష్టం చేసి గెలుపే లక్ష్యంగా కార్యకర్తలు కృషి చేయాలని బిజెపి జిల్లా ఇన్చార్జి పొనుగోటి పాపారావు పిలుపునిచ్చారు.మంగళవారం బిజెపి మండల అధ్యక్షుడు కమ్మగాని శ్రీకాంత్ అధ్యక్షతన జరిగిననియోజకవర్గస్థాయి సమావేశానికి పాపారావు ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ నియోజకవర్గంలో 90 శాతం బూత్ కమిటీలు పూర్తయ్యాయని అన్నారు. పార్టీ పటిష్టతతో పాటు పాలకుర్తి నియోజకవర్గం పై కాషాయ జెండాను ఎగురవేయాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. అధికార బిఆర్ఎస్ పార్టీ బిజెపి కార్యకర్తల పై నిర్బంధాలను విధిస్తూ అక్రమ కేసులు పెట్టి అనేక ఇబ్బందులకు గురి చేస్తుందని అన్నారు. నిర్బంధాలను ఎదిరించి ప్రతి బిజెపి కార్యకర్త ముందుకు సాగాలని ఆకాంక్షించారు.ఈ సమావేశంలో నియోజకవర్గ జాయింట్ కన్వీనర్‌లు పూసాల శ్రీమాన్, సుంకరనేని కోటేశ్వరరావు, జిల్లా ప్రధాన కార్యదర్శులు సొడ రమేష్, శివరాజ్, జిల్లా ఉపాధ్యక్షుడు దొంగరి మహేందర్, దుబ్బ రాజశేఖర్ గౌడ్, జిల్లా సోషల్ మీడియా ఇంచార్జి పెద్దగౌని రాజు, నియోజకవర్గం సోషల్ మీడియా కన్వీనర్ ఐర్నేని రామారావు, మండల ప్రధాన కార్యదర్శులు మారం రవి,కడుదుల నిరంజన్ రెడ్డి, పట్టణ అధ్యక్షుడు దుంపల సంపత్, గిరిజనమోర్చా రాష్ట్ర నాయకుడు దారావత్ శ్రీనివాస్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి: బీజేపీ

నవతెలంగాణ-బచ్చన్నపేట

నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని బిజేపీ జిల్లా అధ్యక్షుడు ఆరుట్ల దశమంత రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం బచ్చన్నపేట మండలంలోని ఇటుకలపల్లి, లింగంపల్లి గ్రామాలలో నిన్న కురిసినటువంటి వడగండ్ల వర్షం ద్వారా నష్టపోయిన పంటలను పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ వర్షాల ద్వారా రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని వర్షం ద్వారా రైతంగం నష్టపోతుంటే కూడా కెసిఆర్ పట్టిపట్టనట్లు వ్యవహరించడం జరుగుతుందన్నారు. ప్రతి రైతుకు ఎకరానికి 50వేల రూపాయల నష్టపరిహారం అందించాలని ఆయన డిమాండ్ చేశారు. లేదంటే రాస్తారోకో, ధర్నాలను చేపట్టి రైతులతో కలిసి ఉద్యమిస్తామని తెలిపారు.

రాష్ట్రంలో ఫసల్ బీమా అమలు లేకనే రైతంగంకు నష్టం : జిల్లా ఉపాధ్యక్షులు బేజాడి బీరప్ప

కేంద్ర ప్రభుత్వం రైతుల కోసం తీసుకువచ్చిన ఫసల్ బీమా పథకం అమలు చేయకుండా రైతులను కేసీఆర్ ముంచుతుండని ఆయన అన్నారు. వడగళ్ల పంటల నష్టంపై మండలంలోని గ్రామాల రైతుల పంట పొలాలను పరిశీలించారు. మండలంలో రైతులు వేసిన పంట భూమి పాలు అయ్యాయని అన్నారు. కెసిఆర్ కేంద్రంపై అభియోగాలు మోపడమే తప్ప పథకాలను సద్వినియోగం చేసుకోక పోవడం బాధాకరామన్నారు. భరోసా లేని ప్రభుత్వం రైతులకు నష్టపరిహారం అందించకపోవడంతో తాము నష్టపోయామని బాధిత రైతులు తెలిపారన్నారు.

ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు సోమిరెడ్డి, పార్లమెంట్ కో కన్వీనర్ పొంతం శ్రీనివాస్, అసెంబ్లీ కన్వీనర్ బల్ల శ్రీనివాస్, బీజేవైఎం మండల అధ్యక్షులు బంగారు మహేష్, గ్రామాల రైతులు పాల్గొన్నారు.

సాధారణ డేలిగెట్స్ వలే ఎమ్మెల్యే రాజయ్య

నవతెలంగాణ-స్టేషన్‌ఘనపూర్

నియోజక వర్గ కేంద్రంలో ఏర్పాటు చేసిన నియోజక వర్గ ప్రజా ప్రతినిధుల (మినీ ప్లీనరీ) సమావేశంలో సాధారణ డెలిగేట్స్ వలే ఎమ్మెల్యే రాజయ్య సాధారణంగా కార్యకర్తలతో కలిసి నిలిచి సహపంక్తి భోజనం చేశారు. రాష్ట్రవ్యాప్తంగా గులాబీ ఈ నెల 27న పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని రాష్ట్ర వ్యాప్తంగా బీఆర్ఎస్ మినీప్లినరీలు కొనసాగుతున్నాయని పేర్కొన్నారు. నియోజకవర్గ పరిధిలో ప్రతినిధుల సమక్షంలో భారీ బహిరంగ సభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో జరిగిన అభివృద్ధిని ఇంటింటికి వెళ్లి వివరించాలని కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు. నియోజక వర్గ వ్యాప్తంగా గులాబీజెండా ఎగుర వేయాలని పిలుపునిచ్చారు. ఈ నెల 27న పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని రాష్ట్ర వ్యాప్తంగా బీఆర్ఎస్ మినీప్లినరీలు కొనసాగుతున్నాయని పేర్కొన్నారు. నియోజకవర్గాల వారీగా ప్రతినిధుల సభలు నిర్వహిస్తున్నారని చెప్పారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో జరిగిన అభివృద్ధిని ఇంటింటికి వెళ్లి వివరించాలని కార్యకర్తలకు దిశానిర్దేశం చేస్తున్నారు.ఈ కార్యక్రమంలో నియోజక వర్గ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.



గ్రామీణ ప్రాంత ప్రజలకు కంటి వెలుగు వరం లాంటిది : ఎంపీపీ



నవతెలంగాణ-పాలకుర్తి

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కంటి వెలుగు కార్యక్రమం గ్రామీణ ప్రాంత ప్రజలకు వరం లాంటిదని ఎంపీపీ నల్ల నాగిరెడ్డి అన్నారు. రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఆదేశాల మేరకు కంటి వెలుగు కార్యక్రమంలో భాగంగా మంగళవారం మండలంలోని శాతాపురంలో ఆ గ్రామ సర్పంచ్ పసులాది సుశీల వెంకటేష్ జడ్పీ ఫ్లోర్ లీడర్ పుస్కూరి శ్రీనివాసరావు, వైద్యాధికారి అప్రోచ్, ఐలమ్మ మార్కెట్ కమిటీ చైర్మన్ ముస్కు రాంబాబు కొడకండ్ల మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ఎర్రబెల్లి రాఘవరావులతో కలిసి ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీపీ నాగిరెడ్డి మాట్లాడుతూ గ్రామీణ ప్రాంత ప్రజలకు కంటి వెలుగు కార్యక్రమంతో వెలుగు నింపాలనే కత నిశ్చయంతో రాష్ట్ర ప్రభుత్వం సహాసపేతమైన కంటి వెలుగు కార్యక్రమాన్ని చేపట్టిందని తెలిపారు. ప్రభుత్వం నిర్వహించిన కంటి వెలుగు కార్యక్రమంలో ప్రజలకు ఉచితంగా కంటి పరీక్షలు నిర్వహించి అద్దాల తో పాటు మందులను ఉచితంగా పంపిణీ చేస్తారని ఆయన అన్నారు. గ్రామీణప్రాంత ప్రజలు పట్టణ ప్రాంతాలకు వెళ్లి కంటి పరీక్షలు చేయించుకోలేని స్థితిలో ఉన్నారని వారిని ఆదుకునేందుకు ప్రభుత్వం కంటి వెలుగు కార్యక్రమాన్ని చేపట్టిందని అన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ఉషారాణి, ఉప సర్పంచ్‌ల ఫోరం జిల్లా అధ్యక్షుడు మారుజోడు సంతోష్, బిఆర్ఎస్ గ్రామ పార్టీ అధ్యక్షుడు తోడేటి ఎల్లయ్య, పంచాయతీ కార్యదర్శి వెంకటేష్,పి.హెచ్.ఎన్.లిల్లీదబోరా, ఏఎన్ఎంలు గుగులోతు సునిత, సునంద, మనీప్రసాద్, నాయకులు వేల్పుల దేవరాజు, పోశయ్య, వేల్పుల రేణుక, సోమనర్సయ్య, కృష్ణమూర్తి, రమేష్, అంగన్‌వాడి కార్యకర్తలు, ఆశకార్యకర్తలు పాల్గొన్నారు.

తెలంగాణలోనే గ్రామ దేవతలకు ప్రాధాన్యత

మంత్రి దయాకర్ రావు



నవతెలంగాణ-పాలకుర్తి

తెలంగాణలోనే గ్రామ దేవతలకు ప్రాధాన్యత ఉంటుందని రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు అన్నారు. మండలంలోని మల్లంపల్లిలో జరిగిన దుర్గామాత ఉత్సవాల సందర్భంగా సోమవారం రాత్రి మంత్రి ఎర్రబెల్లి బోనాల ఉత్సవ కార్యక్రమంలో పాల్గొని దుర్గామాత ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంస్కృతి, సాంప్రదాయాలకు గ్రామీణ పండుగలే ముఖ్యమన్నారు. గ్రామ దేవతలకు తెలంగాణ ప్రజలు అధిక ప్రాధాన్యత ఇస్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ నల్ల నాగిరెడ్డి, జిల్లా ఫ్లోర్ లీడర్ శ్రీనివాసరావు, మండల పార్టీ అధ్యక్షుడు పసునూరి నవీన్, ఐలమ్మ మార్కెట్ కమిటీ చైర్మన్ ముస్కు రాంబాబు, బీఆర్ఎస్ గ్రామ అధ్యక్షుడు పోశాల వెంకన్న, గర్వందుల మల్లేష్, వీరస్వామి, వెంకన్న, నర్సిరెడ్డి, మాజీ సర్పంచ్ సంపత్ ధనలక్ష్మి శ్రీ పాల్, పూర్మ రఘుపాల్, ఉరుముడ్ల రాజన్న, మాజీ ఎంపీటీసీ సైదులు తదితరులు పాల్గొన్నారు.

నష్టపోయిన రైతులను ఆదుకోవాలి

హుస్నాబాద్-జనగామ రహదారిపై రైతులు ఆందోళన

నవతెలంగాణ-జనగామ

వడగళ్ల వానతో నష్టపోయిన రైతులను ఆదుకోవాలని, భారీ రాళ్ల వర్షం కురవడంతో చేతికొచ్చిన ఆరుగాళ్లపంట నష్టపోయామని గానుగుపహాడ్ గ్రామానికి చెందిన రైతులు స్థానిక జనగామ-హుస్నాబాద్ హైవే రోడ్డు గానుపాడు స్టేజివద్ద బైఠాయించి సుమారు నాలుగు గంటల పాటు ఆందోళన నిర్వహించారు. అనంతరం టైర్లను గడ్డిమోపులు రోడ్డుపై వేసి కాల్చారు. దీంతో సుమారు నాలుగు గంటలకు ఎక్కడి వాహనాలు అక్కడ నిలిచిపోయాయి. వడగళ్ల వానతో నష్టపోయిన పంటలను పరిశీలించిన సిపిఎం నాయకులు రైతుల ఆందోళనకు మద్దతు తెలిపారు.ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు బోడ నరేందర్, పోతూకునూరి ఉపేందర్ పాల్గొని మాట్లాడుతూభూమిని నమ్ముకొని ఉన్న రైతులు వేరే మార్గం లేకుండా భూమిపై ఆధారపడి అదే జీవనాధారం అని భావించి ఆధారపడి ఉన్న రైతులకు అనుకోకుండా దాదాపు రెండు రోజుల నుంచి అకాల రాళ్ల వర్షం కురవడంతోటి రైతులు తీవ్రంగా నష్టపోయారని ప్రభుత్వం తక్షణమే స్పందించి నష్టపోయిన రైతులను ఆదుకొని 50 వేల ఎక్స్‌గ్రేషియా ప్రతి ఎకరానికి చొప్పున ప్రకటించాలని డిమాండ్ చేశారు రైతే రాజు రైతే రాజన్న మాట చెప్పుకోవడానికి తప్ప ఆచరించడంలో మాత్రం ఏమి లేదన్నారు. కాబట్టి జిల్లా వ్యాప్తంగా కురుస్తున్న అకాల వర్షాలకు నష్టపోయిన వ్యవసాయ భూములను తక్షణమే జిల్లా అధికారులు సర్వేలు చేపట్టి ప్రభుత్వానికి తెలియపరిచే విధంగా బాధ్యత తీసుకోవాలని ఈ రెండు మూడు రోజులలో ప్రభుత్వం హామీ ఇవ్వకపోతే జిల్లా వ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలు చేపట్టడమే కాకుండా కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహిస్తామని హెచ్చరించారు ఈ ధర్నా కార్యక్రమానికి స్థానిక ఏసిపి దేవేందర్ రెడ్డి, సిఐ శ్రీనివాస్ యాదవ్‌లు పాల్గొని ఆందోళన చేస్తున్న రైతులను శాంతింపజేసి స్థానికంగా ఉన్న జనగామ ఇంచార్జ్ ఆర్డీఓ ఎమ్మార్వో ఘటన స్థలానికి వచ్చి నష్టపోయిన రైతుల పక్షాన ప్రభుత్వం దృష్టికి తీసుకుపోతామని పోరాటం విరమింపజేయాలని కోరడంతో రైతులు ఆందోళన వివరింప చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు దడిగ సందీప్ జిఎంపిఎస్ జిల్లా సహాయ కార్యదర్శి కన్నబోయిన బాలరాజ్ నాయకులు దడిగ రాజు ఔశెట్టి గట్టయ్య తాటి అశోక్ తదితర రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



ఘనంగా బీఆర్ఎస్ జెండా పండుగ







నవతెలంగాణ-తొర్రూరు

బీఆర్ఎస్ పార్టీతోనే సబ్బండ వర్గాలకు న్యాయం జరుగుతుందని తొర్రూరు మున్సిపల్ పదవ వార్డు కౌన్సిలర్ దొంగరి రేవతి శంకర్ అన్నారు. మంగళవారం డివిజన్ కేంద్రంలోని 10వ వార్డులో బీఆర్ఎస్ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా జెండా ఆవిష్కరించారు.పార్టీ ఆధ్వర్యంలో చేసిన పోరాటాలు, సాధించిన విజయాలపై స్థానికులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ మాట్లాడారు.తెలంగాణ రాష్ట్ర సాధనే లక్ష్యంగా ఆనాటి ఉద్యమ నేత, నేటి సీఎం కేసీఆర్ బీఆర్ఎస్ ఆవిర్భావానికి నాంది పలికారన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు అధ్యక్షుడు జలగం స్వామి,పార్టీ కార్యదర్శి కుర్ర శ్రీనివాస్,నాయకులు మలిచేటి యాకన్న,తోట అశోక్,చాట రవితేజ, దొంగరి ఉపేందర్, ఎండి పాషా, జుకూరి ప్రసాద్,సాయి,దండు, మహిళా నాయకురాలు నిర్మల, జలగం సురంభ, తోట సునంద, మహిళా సంఘం అధ్యక్షురాలు మాలిశెట్టి రమ పాల్గొన్నారు.

లింగాలఘనపురం : స్టేషన్ఘన్పూర్ నియోజకవర్గంలో ఏర్పాటు చేసిన మినీ ప్లీనరీ ఆత్మీయ సమావేశాలకు మంగళవారం మండల కేంద్రంతో పాటు అన్ని గ్రామాలలోని బీఆర్ఎస్ శ్రేణులు పార్టీ జెండాలను ఆవిష్కరించి అమరవీరులకు రెండు నిమిషాలు మౌనం పాటించారు.మండల కేంద్రంలో గ్రామ శాఖ అధ్యక్షుని ఆధ్వర్యంలో జెండా పండుగను ఘనంగా నిర్వహించుకోవడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఎంపీపీ చిట్ల జయశ్రీ ఉపేందర్ రెడ్డి, జడ్పీటీసీ గుడి వంశీధర్‌రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు శ్రీనివాస్, జిల్లా దిశ కమిటీ సభ్యురాలు భాగ్యలక్ష్మి, శ్రీవారి, విష్ణు, ఆంజనేయులు, గంగధర్, బిఆర్ఎస్ ముఖ్య నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

నెల్లికుదురు : మండల కేంద్రంతో పాటు వివిధ గ్రామాలలో బిఆర్ఎస్ జెండా పండుగను వివిధ గ్రామాల శాఖ అధ్యక్షులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల శాఖ అధ్యక్షుడు పరుపాటి వెంకటరెడ్డి జెడ్పిటిసి మేకపోతుల శ్రీనివాస్ రెడ్డి ఎంపీపీ ఎర్రబెల్లి మాధవి నవీన్ రావు మాట్లాడుతూ కేటీఆర్ పిలుపు మేరకు మహబూబాద్ ఎమ్మెల్యే శంకర్ నాయక్ ఆదేశానుసారం బిఆర్ఎస్ ఆవిర్భావ వేడుకలను వివిధ గ్రామాలలో ఆయా గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, గ్రామశాఖ అధ్యక్షులు జెండా పండుగ సందర్భంగా జెండాను ఆవిష్కరించడంతో గ్రామాలలో పండగ వాతావరణం నెలకొన్నదన్నారు. అనంతరం జిల్లా కేంద్రంలో ఎమ్మెల్యే శంకర్ నాయక్ నిర్వహించిన ప్లీనరీ సమావేశానికి ప్రతి గ్రామం నుంచి కార్యకర్తలు తరలి వెళ్లినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, గ్రామ శాఖ అధ్యక్షులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

మరిపెడ : స్వరాష్ట్ర సాధన లక్ష్యంగా 2001న ఉద్యమాల గడ్డ కరీంనగర్ వేదికగా ఏర్పడిన టీఆర్ఎస్ 23వ ఆవిర్భావ సమయానికి జాతీయ స్థాయి పార్టీగా ఎదిగిందని జిల్లా గ్రంథాలయం చైర్మన్ నవీన్ రావు అన్నారు. మహబూబాబాద్ జిల్లా మరిపెడ మున్సిపల్ కేంద్రంలో పట్టణ పార్టీ అధ్యక్షుడు వుప్పల నాగేశ్వర రావు బీఆర్ఎస్ జెండా ఆవిష్కరణ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన నవీన్‌రావు మాట్లాడారు. మూడున్నర కోట్ల తెలంగాణ ప్రజల ఆకాంక్షను పార్టీ అధినేత,సీఎం కేసీఆర్ నెరవేర్చినట్లు తెలిపారు. రాష్ట్ర సాధన కోసం చావు అంచు వరకు వెళ్లి మహోద్యమం సాగించిన కేసీఆర్ దేశానికీ దిశ నిర్దేశం కలిగించే సుస్థిర మైన పాలన అందిస్తున్నారని తెలిపారు. కేసీఆర్ నాయకత్వంలో పనిచేయటం ఎంతో గర్వకారణం అన్నారు. బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షురాలు, ఎంపీ మలోతు కవిత, డోర్నకల్ ఎమ్మెల్యే డీఎస్ రెడ్యా నాయక్ ఆదేశాల మేరకు జెండా పండుగను ఘణంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

మహబూబాబాద్ : బీఆర్ఎస్ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా జిల్లా పార్టీ కార్యాలయంలో మంగళవారం పార్టీ జెండాను బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షురాలు మాలోత్ కవిత జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జడ్పీ చైర్ పెర్సన్ బిందు, మార్నేని వెంకన్న, బీరవెల్లి భరత్ కుమార్ రెడ్డి, పర్కాల శ్రీనివాస్ రెడ్డి, ముత్యం వెంకన్న గౌడ్, జడ్పీ కో ఆప్షన్ మహబూబ్ పాషా, మూల మధుకర్ రెడ్డి, కార్తిక్ నాయక్, మంగళంపల్లి కన్నా, జెర్రిపోతుల వెంకన్న గౌడ్, కౌన్సిలర్లు వేణు మాధవ్, హరి, అర్షిక రమేష్, మబూర్ల ప్రభాకర్ గౌడ్, బుజ్జి వెంకన్న, ఎడ్లరమేష్ పాల్గొన్నారు.









గూడూరు : 23వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా టిఆర్ఎస్ పార్టీ జెండాలు గ్రామ గ్రామాన పార్టీ మండల అధ్యక్షులు ఎగురవేశారు. మహబూబాబాద్ నియోజకవర్గంలో నియోజకవర్గస్థాయి భారీ బహిరంగ సభకు గ్రామ గ్రామాల నుండి భారీగా కార్యకర్తలు నాయకులు తరలి వెళ్లారు. వేరువేరుగా జరిగిన జెండా ఆవిష్కరణ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు వేం వెంకటకృష్ణారెడ్డి, గూడూరులో జరిగిన జెండా ఆవిష్కరణ బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు బీరవెల్లి భరత్ కుమార్ రెడ్డి, జెడ్పిక్ ఆప్షన్ నెంబర్ ఎండి కాసిం, ఆయాగ్రామాలలో గ్రామ పార్టీ అధ్యక్షులు సర్పంచులు ఎంపీటీసీలు కార్యకర్తలు భారీగా పాల్గొన్నారు.

బయ్యారం : బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, ఐటి శాఖ మంత్రి కేటీఆర్ సూచనల మేరకు పార్టీ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా ఎమ్మెల్యే బానోత్ హరిప్రియ హరిసింగ్ నాయక్ ఆదేశాల అనుసారం మంగళవారం మండల కేంద్రంలో జగ్గాతండా గ్రామ పంచాయితీ పరిధిలో గ్రామ శాఖ అధ్యక్షుడు తునికిపాటి నాగేందర్ ఆధ్వర్యంలో బిఆర్ఎస్ పార్టీ జెండాను మండల పార్టీ ప్రధాన కార్యదర్శి బతిని రామూర్తి ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ కోశాధికారి సూరం సుధాకర్ రెడ్డి, రైతు బంధు మండల కోఆర్డినటర్ రేఖ ఉప్పలయ్య, ఆత్మకమిటీ మెంబర్ ఏనుగుల ఐలయ్య, మండల నాయకులు యల్లవుల మల్లయ్య, మూడ్ వీరన్న, పులి మల్లయ్య, ఆడిదేల వీరభద్రం, సూరం రవీందర్ రెడ్డి, గ్రామశాఖ అధ్యక్షుడు చేపల వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

పాత కార్యాలయ భవనాలను కేటాయించడం జరుగుతుంది

జిల్లా కలెక్టర్ కె.శశాంక

నవతెలంగాణ-మహబూబాబాద్

మహబూబాబాద్‌లో పాత కలెక్టరేట్ భవనాలను ఇతర కార్యాలయాల పాత భవనాలను కలెక్టర్ శశాంక మంగళవారం పరిశీలించారు. కలెక్టర్ కె. శశాంక పట్టణంలోని పాత కలెక్టరేట్ కార్యాలయాల భవన సముదాయాల చుట్టూ ఉన్నటువంటి వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయం,ట్రెజరీ కార్యాలయం, డిడబ్ల్యుఓ పంచాయతీ, ఈడిఎస్‌సి కార్యాలయాలను అదేవిధంగా డిఆర్డిఓ కార్యాలయాలను పరిశీలించి అవసరమైన మేరకు వాటిని వివిధ కార్యాలయ పనులకు కేటాయించేందుకుగాను అధికారులకు పలు సూచనలు సలహాలు చేశారు. ముందుగా పాత కలెక్టరేట్ భవనాన్ని పరిశీలించి అందులో ప్రారంభమయ్యే యూత్ ట్రైనింగ్ సెంటర్ గదులను పరిశీలించి యూత్ ట్రైనింగ్ సెంటర్ నిర్వాహణకుఅవసరమైన అన్ని సదుపాయాలు ఉన్నందున త్వరగా ప్రారంభించాలని, ఇదివరకే ఈ భవనంలో ప్రభుత్వ కార్యకలాపాలు నిర్వహించినందున ఎటువంటి ఇబ్బందులు ఉండవని, అన్ని ఏర్పాట్లతో మొదలుపెట్టాలని అధికారులను ఆదేశించారు. యూత్ ట్రైనింగ్ సెంటర్ నిర్వహణకు తీసుకువచ్చినటువంటి ఫర్నిచర్‌ను పరిశీలించారు. ఇతర శాఖల సిబ్బంది ట్రైనింగ్ కొరకు భవనంలోని ఒకటి రెండు గదులను ఖాళీగా పెట్టి మిగతా గదులను అవసరానికి తగ్గట్టుగా వాడుకోవాలని అన్నారు. వైద్య ఆరోగ్యశాఖ ట్రెజరీ కార్యాలయాల, పంచాయతీ కార్యాలయ భవనాలలోని గదులను పరిశీలించి స్థలానికి తగ్గట్టు కార్యాలయాలకు, హాస్టళ్లకు వాటి అవసరానికి అనుగుణంగా కేటాయించేందుకు చర్యలు చేపడతామన్నారు.అనంతరం డిఆర్‌డిఓ కార్యాలయంలో శిశుగృహ,చిల్డ్రన్ హోం, మహిళా ప్రాంగణం నిర్వహణ ఏర్పాటు కై భవనాన్ని, చుట్టూ పరిసరాలను పర్యవేక్షించి అధికారులకు తగు సలహాలు, సూచనలు చేశారు.ఈ పర్యవేక్షణలో డిడబ్ల్యుఓ వరలక్ష్మి, ఏటిఓ సత్యవతి, ఆర్‌సిఓ రాజ్యలక్ష్మి, ట్రైబల్ వెల్ఫేర్ ఏవో సాగర్, కలెక్టరేట్ ఏవో వెంకటరమణ, ట్రెజరీ కార్యాలయ సిబ్బంది, వైద్యశాఖ కార్యాలయ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

చర్యలు తీసుకోవాలి : కాంగ్రెస్

నవతెలంగాణ- కాటారం



ఏఐసీసీ కార్యదర్శి మాజీ మంత్రి మంథని ఎమ్మెల్యే దుద్దిల్ల శ్రీధర్ పై సోషల్ మీడియాలో కొంతమంది వ్యక్తులు తప్పుడు ప్రచారం చేస్తూ అసభ్య పదజాలంతో మనోభావాలు దెబ్బతీసే విధంగా పోస్టింగులు పెట్టిన వారిని పై క్రిమినల్ కేసులు నమోదు నమోదు చేసి వారిపై చర్యలు తీసుకోవాలని కాటారం మండలం కాంగ్రెస్ పార్టీ, యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ గత కొద్ది కాలంగా సోషల్ మీడియాకు సంబంధించిన కొంతమంది మంథని శ్రీధర్ బాబుపై వ్యక్తిగతంగా సోషల్ మీడియాలో పోస్టు చేస్తూ మనోభావాలు దెబ్బతీసే విధంగా వ్యవహరిస్తున్నారని వారి పై క్రిమినల్ చర్యలు తీసుకోవాలని కోరారు. మండల అధ్యక్షుడు వేమునూరి ప్రభాకర్ రెడ్డి, యూత్ అధ్యక్షుడు చీమల సందీప్, సర్పంచ్ రఘురాం నాయక్, అంగజాల అశోక్, కోడి రవి కుమార్, ఎన్ఎస్‌యుఐ జిల్లా ఉపాధ్యక్షులు జి శివ సాయి కష్ణ, నరేష్, రాజ్ కుమార్, దేవేందర్ పాల్గొన్నారు.

నిధుల మంజూరు పై హర్షం

నవతెలంగాణ- కాటారం

ఏఐసీసీ కార్యదర్శి, మంథని ఎమ్మెల్యే దుద్దిల్ల శ్రీధర్ బాబు కషితో మండలంలో పలు అభివద్ధి పనులకు నిధులు మంజూరయ్యాయని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు వేమునురి ప్రభాకర్ రెడ్డి పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ గోపాల్ పూర్ నుండి పరికి పల్లి మీదుగా ధన్వాడకు బీటీ రోడ్డు మూడు కోట్లు మంజూరు అయ్యాయాన్ని అన్నారు. ధన్వాడ గ్రామంలో గ్రామ ప్రవేశ అర్చ్ కు పది లక్షలు, చింతకాని గ్రామపంచాయతీలో 2 ఐమాస్ లైట్లకు రూ.2.50 లక్షలు, విలాసాగర్ గ్రామంలో మల్లన్న దేవాలయం దగ్గర కమ్యూనిటీ హాలుకు మూడు లక్షలు, కాటారం గ్రామపంచాయతీలో గల షలిమ్ ప్రార్థన మందిరం కమిటీ హాలుకు రూ.10 లక్షలు, పద్మశాలి సంఘం కమ్యూనిటీ హాలు కు రూ.10 లక్షలు, రెడ్డి గాండ్ల సంఘం కమ్యూనిటీ హాలుకు రూ.10 లక్షలు, అంబేద్కర్ సంఘం కమ్యూనిటీ హాల్ కు రూ.10 లక్షలు, యాదవ సంఘం కమ్యూనిటీ హాలుకు రూ.5 లక్షలు, మున్నూరు కాపు సంఘం కమ్యూనిటీ హాల్ కు రూ.10 లక్షలు, గారేపల్లి భక్తాంజనేయ స్వామి దేవాలయం కమ్యూనిటీ హాల్‌కు రూ.3లక్షలు, కొత్త మోడల్ కూరగాయల మార్కెట్ కు రూ.10 లక్షలు, మసీదు లోని వాజు కాన రూ.5 లక్షలు, ఆర్వో వాటర్ ప్లాంట్‌కు రూ.10 లక్షలు, ధన్వాడ గ్రామంలో గౌడ సంఘం కమ్యూనిటీ హాల్ కు రూ.3 లక్షలు, ఇబ్రహీం పల్లె కబ్రిస్తాన్ , కాంపౌండ్ వాల్ కు రూ.5 లక్షలు, అంకుల్ షాపూర్ కబరిస్తాన్, కాంపౌండ్ వాల్ కు ఐదు లక్షలు,మండలంలోని చింతకాని, దామరకుంట, బయ్యారం, గంగారం, జాదురావుపేట, కాటారం, నస్తూరుపల్లి, మద్దులపల్లి, ఒడిపిలవంచ, ప్రతాపగిరి, కొత్తపల్లి, రేగుల గూడెం, మేడిపల్లి, వీరాపూర్, గుమ్మాలపల్లి, ఇబ్రహీంపల్లి గ్రామపంచాయతీలలో సిసి రోడ్ల నిర్మాణానికి రూ. కోటి 25 లక్షలు మంజూరైనట్లు ప్రభాకర్ రెడ్డి తెలిపారు.

బియ్యం, ఆర్థిక సహాయం అందజేత

నవతెలంగాణ - తాడ్వాయి

మండలంలోని మేడారం కాలనీలో నారబోయిన ఎల్లయ్య ఇటీవల అకాల మృతచెందాడు. మంగళవారం బాధిత కుటుంబాన్ని బీజేపి,బీజేవైఎం నాయకులు పరామర్శించి 50 కేజీల బియ్యం, ఆర్థిక సహాయం, నిత్యవసర సరుకులు అందజేశారు. బిజెపి, బీజేవైఎం నాయకులు హనుమంత రెడ్డి, తాళ్లపల్లి లక్ష్మణ్, మండల ఉపాధ్యక్షులు సిద్ధబోయిన పాపారావు, బీజేవైఎం ములుగు జిల్లా ఉపాధ్యక్షులు మాదరి శ్రీకాంత్, నాయకులు ఆలకుంట చిన్న ఇప్ప ప్రకాష్ కోరిక వెంకట్రాం నేరేడు సంతోష్ సదానందం, కడారి పోశయ్య, కడారి అనిల్, క్రాంతి, లక్ష్మణరావు, యాదగిరి, వెంకన్న, తదితరులు పాల్గొన్నారు.



అంగన్‌వాడీ విద్యార్థుల వార్షికోత్సవం

నవతెలంగాణ- మహదేవపూర్

మహాదేవపూర్ మండలంలోని సూరారం గ్రామంలో అంగన్‌వాడీ కేంద్రాల్లో మంగళవారం వార్షికోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పిల్లలకు ఆట పాటలతో పాటు విద్య, శారీరక, మానసిక ఒత్తిడి తదితర అంశాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్లు శోభ సంతోషి, చంద్రిక, అంజమ్మ, శాంత, ఆయాలు పాల్గొన్నారు.

మలేరియా అవగాహన ర్యాలీ



నవతెలంగాణ-మంగపేట

మండలంలోని బ్రాహ్మణపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధి రాజుపేట సెంటర్‌లో ప్రపంచ మలేరియా దినోత్సవం సందర్భంగా అవగాహనా ర్యాలీ నిర్వహించారు. వైద్యుడు కారం నిఖిల్ పాల్గొని దోమలు పుట్టకుండా కుట్ట కుండా జాగ్రత్తలు తీసుకోవాలని, ఇంటి పరిసరాల్లో నీటి నిలువలు ఉండకుండా చూసుకోవాలన్నారు. దోమ తెరలు వాడాలని జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. హెల్త్ ఎడ్యుకేటర్ జయశ్రీ, ఏఎన్ఎంలు అరుణ, సీతారావమ్మ పాల్గొన్నారు.

ప్రపంచ మలేరియా దినోత్సవ ర్యాలీ

నవతెలంగాణ-తాడ్వాయి



మండలంలోని జలగలంచ, కొండపర్తి గొత్తికోయ గూడెంలలో మంగళవారం తాడ్వాయి పీహెచ్‌సీ వైద్యాధికారులు చిరంజీవి, రణధీర్, డిపిఎంఓ సంజీవరావు వైద్య సిబ్బంది తో కలిసి మలేరియా దినోత్సవం సందర్భంగా ర్యాలీ నిర్వహించారు. ప్రతి శుక్రవారం డ్రైడే పాటించి దోమల నివారణకు సహకరిస్తే మలేరియా నివారించొచ్చని అన్నారు. హెచ్ఈఓ సమ్మయ్య, హెల్త్ అసిస్టెంట్లు చేల తిరుపతయ్య, జయరాం, ఏఎన్ఎం మంగ, ఆశా వర్కర్ల పాల్గొన్నారు.

న్యాయం మా వైపే ఉంది కాబట్టే షర్మిలకి బెయిల్ మంజూరు

- **వైయస్సార్ తెలంగాణ పార్టీ జిల్లా అధ్యక్షుడు అప్పం కిషన్**

నవతెలంగాణ-భూపాలపల్లి

అక్రమ అరెస్టులకు భయపడేది లేదని అరెస్టులతో ప్రజా ఉద్యమాలను ఆపలేరని వైఎస్ఆర్ తెలంగాణ పార్టీ భూపాలపల్లి జిల్లా అధ్యక్షుడు అప్పం కిషన్ అన్నారు. వైఎస్ఆర్ తెలంగాణ పార్టీ అధినేత్రి వైయస్ షర్మిలను పోలీసులు అక్రమంగా అరెస్టు నిరసిస్తూ మంగళవారం జిల్లా కేంద్రంలో అంబేద్కర్ సెంటర్ లో రాస్తారోకో నిర్వహించడం జరిగింది. నిరసన చేస్తుండగానే పోలీసులు వచ్చి వైఎస్ఆర్ తెలంగాణ పార్టీ నాయకులను అరెస్టు చేసి పోలీస్ స్టేషన్‌కి తరలించడం జరిగింది. అనంతరం కిషన్ విలేకరులతో మాట్లాడుతూ ప్రజల పక్షాన ఉద్యమం చేస్తున్న వైఎస్ షర్మిల ని అరెస్ట్ చేయడం దుర్మార్గమన్నారు. నిరుద్యోగుల పక్షాన పోరాటం చేస్తున్న షర్మిల ను ఎందుకు అరెస్ట్ చేశారో చెప్పాలి అన్నారు. ప్రజాస్వామ్యంలో నిరసన చేసే స్వేచ్ఛను కూడా కేసీఆర్ ప్రభుత్వంలో లేదన్నారు. అంబేద్కర్ రాసిన రాజ్యాంగాన్ని కెసిఆర్ తుంగలో తొక్కి కల్వకుంట్ల రాజ్యాంగాన్ని పోలీసుల ద్వారా అమలు చేస్తున్నారని మండిపడ్డారు. రాజకీయాలలో విమర్శలు ప్రతివిమర్శలు సహజమని, విమర్శలు చేసినంత మాత్రాన



అరెస్టు చేస్తారా అని ప్రశ్నించారు. బీఆర్ఎస్ 9 ఏండ్ల పాలనలో ప్రజలు విసిగిపోయి ఉన్నారని బిఆర్ఎస్ కి ప్రత్యామ్నాయంగా వైఎస్ఆర్ తెలంగాణ పార్టీని ప్రజలు గుర్తించి తెలంగాణలో వైఎస్ షర్మిల చేస్తున్న కార్యక్రమాలకు ప్రజలు భారీ సంఖ్యలో హాజరవుతున్నారన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వానికి ఓటమి భయం పట్టుకుందని అందుకే ఆత్మీయ సమ్మేళనాలు నిర్వహిస్తున్నారని అన్నారు. రాష్ట్రంలో ప్రజల పక్షాన ప్రశ్నించే కాంగ్రెస్ బిజెపి పార్టీలు మాట్లాడక పోవడంతో వైఎస్ షర్మిల ప్రజల పక్షాన పోరాటం చేసేందుకు రాష్ట్రంలో వైఎస్ఆర్ తెలంగాణ పార్టీ స్థాపించడం జరిగిందని అన్నారు. బీఆర్ఎస్ నేతలు చేస్తున్న అవినీతి అక్రమాలు ప్రశ్నించేందుకు వైఎస్ షర్మిల ను అనేకసార్లు అక్రమంగా అరెస్టు చేశారని అన్నారు. వైఎస్ షర్మిల ఎవరి పట్ల అమర్యాదంగా ప్రవర్తించలేదన్నారు. పోలీసులు రెచ్చగొట్టి డ్రైవర్ పై చేయి చేసుకున్నారని దాన్ని అడ్డుకునే ప్రయత్నంతో చేసిందని తను ఎవరి పై దాడి చేయలేదని కావలసికొని కేసీఆర్ అక్రమ కేసులు బనాయించాడని పోలీసులు అడ్డుకున్నారని దీంతో ఆమె ప్రతిఘటించింది తప్ప దాడి చేయలేదన్నారు. వైయస్ షర్మిల బయటికి పోనివ్వకుండా పోలీసులు ఎందుకు అడ్డుకున్నారని ప్రశ్నించారు. మహిళా రక్షణ కోసం సెల్ఫ్ డిఫెన్స్ చేయకూడదా ఒక మహిళను పురుష పోలీసులు ఎలా అడ్డుకుంటారని న్యాయం చేయాల్సిన పోలీసులు కేసీఆర్ కు కొమ్ముకాస్తుంటే సామాన్యుల న్యాయం అందరిని ద్రాక్షగా మిగిలిందన్నారు. తెలంగాణ రాష్ట్రంలో మహిళల పట్ల ప్రభుత్వం , పోలీసులు ప్రవర్తిస్తున్న తీరును ప్రజలు ఎప్పటికప్పుడు గమనిస్తున్నారని అనేక మంది మహిళలపై అత్యాచారాలు జైల్లో పెట్టిన కేసులు కో కొల్లాలుగా ఉన్నాయని వీటిపై తెలంగాణ ప్రభుత్వం స్పందించడం లేదన్నారు. మహిళ కమిషన్ వెంటనే స్పందించాలని కోరారు. రానున్న రోజుల్లో రాష్ట్ర ప్రభుత్వానికి తగిన గుణపాఠం తప్పదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వైయస్సార్ తెలంగాణ పార్టీ నాయకులు మధుకర్ రెడ్డి, కుమారస్వామి, ఎడ్ల రమేష్, మోహన్ ,క్రాంతి, నరేందర్, అర్జున్, సుధాకర్, తిరుపతి ,నవీన్, రమేష్ ,దాసు, ప్రణయ్, కుమార్ తదితరులు పాల్గొన్నారు.

కొత్త ఓటు నమోదుకు ఫాం 6 సమర్పించాలి

- **నియోజకవర్గ నమోదు అధికారి, ఆర్డిఓ కె రమాదేవి**

నవతెలంగాణ - ములుగు

కొత్త ఓటు నమోదుకు ఫాం 6 పెట్టుకోవాలని ములుగు నియోజకవర్గ నమోదు అధికారి, ఆర్డిఓ కె రమాదేవి తెలిపారు.తెలంగాణ రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి ఆదేశాల మేరకు 109-ములుగు నియోజకవర్గ ఓటర్ నమోదు అధికారి,ఆర్డిఓ కె రమాదేవి మంగళవారం అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధులతో జరిగిన సమీక్షా సమావేశం (ప్రతీవారం) నిర్వహించారు. దీనిలో భాగంగా 4 అర్హత తేదీ (01 జనవరి,01 ఏప్రిల్,01 జులై, 01 అక్టోబరు) ఆధారంగా ఓటర్ల జాబితా సప్లిమెంట్ ముద్రణ గురించి, ములుగు నియోజకవర్గంలోని ఫోటో సిమిలర్ ఎంట్రీస్ గురించి సమీక్షించి,ములుగు నియోజకవర్గ ప్రాంత ఓటర్లందరూ వారి ఓటును తమ తమ బూత్ లెవల్ అధికారి,సహాయ ఓటరు నమోదు అధికారి(తహసిల్దారు),ఓటరు నమోదు అధికారి(రెవెన్యూ డివిజనల్ అధికారి)ములుగు నియోజకవర్గం



కార్యాలయంనందు గల ఓటరు జాబితాలో సరి చూసుకోవాలని తెలిపారు.కొత్తగా ఓటరుగా నమోదుకై ఫారం 6 పెట్టుకోవాలని ,ఓటరు జాబితాలో గల ఓటర్ల వివరాల సవరణలు ఫారం 8 పెట్టుకోవాలని, 109 ములుగు నియోజకవర్గం బూత్ లెవల్ అధికారులంతా కొత్త బిఎల్ఓ అప్లికేషన్ 3.2 వెర్షన్ ప్లే స్టోర్ నుండి డౌన్లోడ్ చేసుకొనుట గురించి 109 ములుగు నియోజకవర్గం రమాదేవి తెలిపారు.ఈ కార్యక్రమంలో ములుగు తహసిల్దార్ యం సత్యనారాయణ స్వామి,డిటి ఎలక్షన్ కె విజయకుమార్ ఇతర ఎన్నికల సిబ్బంది,అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధులు పాల్గొన్నారు.

కొనసాగుతున్న వీఓఏల నిరవధిక సమ్మె

నవతెలంగాణ-మహదేవపూర్

జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద వీఓఏల నిరవధిక సమ్మె 9వ రోజు మంగళవారం కొనసాగింది. మహాదేవపూర్ మండల యూనియన్ నాయకులు పాల్గొని సమస్యలు పరిష్కరించేంత వరకు సమ్మె కొనసాగిస్తామని హెచ్చరించారు. యూనియన్ నాయకులు అవినాష్, సజన్, అనిల్, గౌరీ, రాజమణి, ప్రమీల, స్వరూప, జిల్లా వీఓఏలు పాల్గొన్నారు.

అకాల వర్షం...అపార నష్టం

నవతెలంగాణ-మల్హర్‌రావు

మండలంలోని తాడిచెర్ల, మల్లారం,కొయ్యూర్, రుద్రారం, ఎడ్లపల్లి,నాచారం, ఆన్ సాన్ పల్లి గ్రామాల్లో మంగళవారం సాయంత్రం ఉరుములు మెరుపులతో కూడిన ఈదురు గాలుల వర్షం రావడంతో రైతాంగానికి నష్టం వాటిల్లింది. కోతకు వచ్చిన వరి పొలాలు నెలకొరిగాయి. మామిడి కాయలు రాలాయి.కల్లాల్లో అరబోసిన,తోటల్లో ఉన్న మిర్చి తడిసిముద్దయింది. ప్రభుత్వం పంటల నష్టంపై అధికారులతో సర్వేలు నిర్వహించి నష్టపరిహారం అందించాలని వేడుకొంటున్నారు.